సూర్య 18వ వసంతంలోకి...
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...
APPSC,TSPSC పోటీపరీక్షల గైడెన్స్
నిపుణులైన అధ్యాపకులతో నాణ్యమైన మెటీరియల్
కరెంట్ అఫైర్స్
నమూనా ప్రశ్నాపత్రాలు
విద్యా ఉద్యోగ సమాచారం
'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్ www.suryaepaper.com చూడండి.
visit us @ http://epaper.suryaa.com
సంపుటి 18 | సంచిక 339
మంగళవారం | 30 సెప్టెంబర్ 2025 | హైదరాబాద్
| పేజీలు 10+8 | వెల: రూ. 6.50
Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

అనుగ్రహం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం : దక్షిణాయణం - వర్ష ఋతువు, శుక్ల పక్షం అశ్వయుజ మాసం దుర్గాష్టమి మ.1.25 వరకు, పూర్వాషాఢ తె.4.53 వరకు, వర్జ్యం మ.1.29 నుంచి 3.11 వరకు
రాహుకాలం మ.3.00 నుంచి 4.30 వరకు దుర్ముహూర్తం ఉ.8.17 నుంచి 9.07 వరకు తిరిగి రా.10.50 నుంచి 11.37 వరకు

## మెలోని ఆత్మకథకు మోడీ
# ముందుమాట

- ఐ యామ్ జార్జియా - మై రూట్స్, మై ప్రిన్సిపల్స్‌కు మన్‌కి బాత్ స్ఫూర్తి
- త్వరలో దేశంలో అందుబాటులోకి రానున్న భారతీయ ఎడిషన్
- ఇటాలియన్ ప్రధాన మంత్రి జార్జియా నాకు మంచి స్నేహితురాలని ప్రధాని మోడీ వ్యాఖ్యలు

భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీకి ప్రపంచ దేశాధినేతలతో మంచి సంబంధాలు ఉన్నాయి. ఇటాలియన్ ప్రధాన మంత్రి జార్జియా మెలోని, ఇండియా ప్రధాని నరేంద్ర మోడీ మంచి స్నేహితులనే విషయం తెలిసిన విషయమే. తాజాగా ఇటాలియన్ ప్రధాన మంత్రి మెలోని జీవిత్ర చరిత్ర "ఐ యామ్ జార్జియా మై రూట్స్, మై ప్రిన్సిపల్స్" కు మోడీ ముందుమాట రాశారు. ఈసందర్భంగా ప్రధాని మోడీ మాట్లాడుతూ.. తన రేడియో కార్యక్రమం "మన్ కీ బాత్" శీర్షిక నుంచి ప్రేరణ పొందిన పుస్తకం ఇది అని ఆయన తెలిపారు.



6వ లో

## స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్
# విజయం ఖాయం

- కాంగ్రెస్‌ని కనిపించకుండా చేయాలని బీఆర్ఎస్ కుట్ర
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క హాట్ కామెంట్స్

బీఆర్ఎస్ పార్టీ తమపై బురద చల్లే ప్రయత్నం చేస్తోందని, కానీ రానున్న స్థానిక ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలు కాంగ్రెస్‌ను ఆదరిస్తారని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మేము చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ప్రజల హృదయాలకు తెలుసునని ఆయన అన్నారు. బీఆర్ఎస్ పెద్దలు 10 సంవత్సరాల్లో రాష్ట్రంలో ఆర్థిక, పాలన వ్యవస్థలను విధ్వంసం చేస్తే ప్రణాళికా ప్రకారం వాటిని సరి చేసుకుంటూ ప్రజా ప్రభుత్వం ముందుకు పోతుందని అన్నారు. రాష్ట్రంలోని రైతులు, మహిళలు, యువత కోసం కాంగ్రెస్ పార్టీ చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు వారి హృదయాలకు, మనసులకు బాగా తెలుసు అని ఆయన అన్నారు.


2వ లో

## నష్టాల్లో స్టాక్
# మార్కెట్‌లు


5వ లో

- పరపతి విధాన సమీక్షా సమావేశం తో మదుపర్ల అప్రమత్తత
- సెన్సెక్స్ 61.52 పాయింట్లు,నిఫ్టీ 19.80 పాయింట్ల నష్టం

## శ్వేత సౌధం
# స్వర్ణ మయం


6వ లో

- 24 క్యారెట్ల బంగారు తాపడాలతో అలంకరించడానికి చర్యలు
- ట్రంప్ విడుదల చేసిన వీడియో నెట్టింట వైరల్
- ఓవల్ ఆఫీస్, క్యాబినెట్ రూమ్‌లో భారీగా స్వర్ణ అలంకరణలు

# మోగిన స్థానిక ఎన్నికల నగారా



2వ లో

- ఎంపీటీసీ, జడ్పీటీసీ, పంచాయతీ ఎన్నికలకు షెడ్యూల్
- తొలి రెండు దశల్లో ఎంపీటీసీ, జడ్పీటీసీ
- మూడు దశల్లో గ్రామ పంచాయతీ ఎన్నికలు
- రాష్ట్ర ఎన్నికల కమిషనర్ (ఎస్ఈసీ) రాణికుముదిని వెల్లడి

# గిన్నిస్ రికార్డులో బతుకమ్మ


3వ లో

- 2 గిన్నిస్ వరల్డ్ బుక్ రికార్డులు కైవసం
- 63 అడుగుల భారీ బతుకమ్మగా గిన్నిస్ రికార్డు నమోదు
- భారీ బతుకమ్మ చుట్టూ ఆడిపాడిన 1354 మంది మహిళలు







సూర్య
హైదరాబాద్
మంగళవారం
30 సెప్టెంబర్ 2025





"నువ్వు ఒక్కసారే జీవిస్తావు, కానీ నువ్వు సరిగ్గా చేస్తే, ఒక్కసారే చాలు."
- మే వెస్ట్



"నిన్ను నువ్వు తెలుసుకోవడమే అన్ని జ్ఞానాలకు నాంది."
- అరిస్టాటిల్



"వెయ్యి మైళ్ల ప్రయాణం ఒక్క అడుగుతో ప్రారంభమవుతుంది."
- లావోట్జు

## రాజ్‌భవన్‌లో ఘనంగా బతుకమ్మ వేడుక

**పాల్గొన్న గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ, ఆయన సతీమణి సుధా దేవ్ వర్మ**



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : తెలంగాణ గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ, ఆయన సతీమణి సుధా దేవ్ వర్మతో కలిసి సోమవారం నాడు రాజ్ భవన్ ప్రాంగణంలో రాజ్ భవన్ పరివార్ సభ్యులతో కలిసి బతుకమ్మ ఉత్సవాల్లో పాల్గొన్నారు. సుధా దేవ్ వర్మ సాంప్రదాయ ఊరేగింపుకు నాయకత్వం వహించారు, బతుకమ్మను ప్రధాన ఇంటి ముందు ఉన్న పచ్చిక బయళ్లకు అందంగా మోసుకెళ్లి, తెలంగాణ ఐకానిక్ పూల పండుగ యొక్క జీవన స్ఫూర్తిని ప్రతిబింబించే వేడుకల్లో పాల్గొన్నారు. రాజ్ భవన్ పరివార్‌తో కలిసి ఆమె ఉత్సాహంగా పాల్గొనడం రాష్ట్ర ప్రత్యేక వారసత్వం యొక్క సాంస్కృతిక గొప్పతనాన్ని మరియు శాశ్వత వారసత్వాన్ని స్పష్టంగా హైలైట్ చేసింది. ఈ ఆనందకరమైన సందర్భంగా, గవర్నర్ మరియు శ్రీమతి సుధా దేవ్ వర్మ రాష్ట్రంలోని మరియు ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలంగాణ మహిళలకు తమ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. సాంప్రదాయ బతుకమ్మ పాటలు సాయంత్రం అంతా ప్రతిధ్వనించగా, శ్రీమతి సుధా దేవ్ వర్మ. అందంగా అలంకరించబడిన బతుకమ్మలను సుధా దేవ్ వర్మ ఇతర మహిళలతో కలిసి చుట్టి, పండుగ యొక్క ఆహ్లాదకరమైన కీర్తికి తన స్వరాన్ని అందించారు. సుధా దేవ్ వర్మ రాజ్ భవన్‌లోని నియమించబడిన చెరువులో బతుకమ్మను భక్తితో నిమజ్జనం చేయడంతో వేడుకలు హృదయ విదారకంగా ముగిశాయి, పండుగ ఆచారంలో అంతర్భాగంగా ఉన్న ఆచారాలను నిలబెట్టాయి. ఈ కార్యక్రమంలో ఐఏఎస్, ఐపీఎస్ , ఐఎఫ్ఎస్ అధికారుల జీవిత భాగస్వాములు, సీనియర్ అధికారులు సిబ్బందితో సహా ప్రముఖులు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం ఖాయం

**● కాంగ్రెస్‌ని కనిపించకుండా చేయాలని బీఆర్ఎస్ కుట్ర ● డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క హాట్ కామెంట్స్..**



తెలంగాణ బ్యూరోప్రతినిధి: బీఆర్ఎస్ పార్టీ తమపై బురద చల్లే ప్రయత్నం చేస్తోందని, కానీ రానున్న స్థానిక ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలు కాంగ్రెస్‌ను ఆదరిస్తారని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మేము చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ప్రజల హృదయాలకు తెలుసునని ఆయన అన్నారు. బీఆర్ఎస్ పెద్దలు 10 సంవత్సరాల్లో రాష్ట్రంలో ఆర్థిక, పాలన వ్యవస్థలను విధ్వంసం చేస్తే ప్రణాళికా ప్రకారం వాటిని సరి చేసుకుంటూ ప్రజా ప్రభుత్వం ముందుకు పోతుందని అన్నారు. రాష్ట్రంలోని రైతులు, మహిళలు, యువత కోసం కాంగ్రెస్ పార్టీ చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు వారి హృదయాలకు, మనసులకు బాగా తెలుసు అని ఆయన అన్నారు. సామాజిక న్యాయం కోసం రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి, ఇందిరమ్మ ప్రభుత్వం బీసీల దశాబ్దాల కోరికను నెరవేర్చిందని ఆయన అన్నారు. ప్రణాళికా శాఖ ఆధ్వర్యంలో సామాజిక, ఆర్థిక, రాజకీయ, విద్య, ఉపాధి సర్వే నిర్వహించి బీసీలకు 42% రిజర్వేషన్ కల్పించామన్నారు. ప్రజల కోసం నిలబడిన కాంగ్రెస్ పార్టీని కనిపించకుండా చేయాలని బీఆర్ఎస్ నాయకులు మాపై బురద చల్లే ప్రయత్నం చేస్తున్నారని, కుట్రపూరితంగా కోర్టులకు పంపిస్తున్నారని అన్నారు. అలాగే ఇంటికో ఉద్యోగం, దళితులకు మూడు ఎకరాల భూమి హామీలు ఇచ్చి బీఆర్ఎస్ పెద్దలు అమలు చేయలేదు అన్నారు. లక్ష రూపాయల రైతు రుణమాఫీని 10 సంవత్సరాల్లో కూడా పూర్తిగా చేయలేకపోయారని డిప్యూటీ సీఎం విమర్శించారు. లక్ష కోట్లు పెట్టి కట్టిన కాళేశ్వరం కుంగిపోయిందన్నారు. అయితే కాంగ్రెస్ ఇచ్చిన హామీల్లో 99 శాతం నెరవేర్చిందన్నారు. యువతకు గ్రూప్ 1, గ్రూప్ 2 తో పాటు ఇప్పటికే 60,000 ఉద్యోగాలు, 21 వేల కోట్ల రైతు రుణమాఫీ, తొమ్మిది రోజుల్లో తొమ్మిది వేల కోట్ల రైతు భరోసా, 29 లక్షల వ్యవసాయ పంపుసెట్లకు ఉచిత విద్యుత్తు, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు, సన్న ధాన్యం సాగు చేసే రైతులకు క్వింటాకు 500 చొప్పున బోనస్, 5 లక్షలతో ఇందిరమ్మ ఇల్లు రాష్ట్రవ్యాప్తంగా మొదటి దశలో 4.50 లక్షల ఇళ్ల నిర్మాణం ఇందుకుగాను 22,500 కోట్లు ఖర్చు చేస్తున్నట్టు డిప్యూటీ సీఎం తెలిపారు. రాష్ట్రంలో 1.05 కోట్ల కుటుంబాలు ఉండగా 96 లక్షల కుటుంబాలకు మనిషికి 6 కిలోల చొప్పున సన్న బియ్యం, బహిరంగ మార్కెట్లో 56 రూపాయలు కిలో ధర పలుకుతున్న సన్నబియ్యాన్ని ఇందిరమ్మ ప్రభుత్వం ఉచితంగా పంపిణీ చేస్తుంది అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీ బస్సుల్లో మహిళల ఉచిత ప్రయాణం, స్వయం సహాయక సంఘాల మహిళలకు ప్రతి ఏటా 20 వేల కోట్ల వడ్డీలేని రుణాలు పంపిణీ చేసి ఐదు సంవత్సరాల్లో కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తున్నాం అన్నారు.

## ప్రజా కేంద్రీకృత పోలీసులకు ప్రాధాన్యత ఇవ్వాలి : డిజిపి డాక్టర్ జితేందర్



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : పోలీసు అధికారులు ప్రజా కేంద్రీకృత పోలీసింగ్ (సిటిజన్ సెంట్రిక్ పోలీసింగ్)కు ప్రాధాన్యతను ఇవ్వాలని రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ డాక్టర్ జితేందర్ అభిప్రాయపడ్డారు. ఉద్యోగ విరమణ సందర్భంగా డిజిపి కార్యాలయ మినిస్టీరియల్ స్టాఫ్ అసోసియేషన్ డిజిపి డాక్టర్ జితేందర్ కు వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డిజిపి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర డిజిపిగా 14 నెలల పాటు పనిచేసినందుకు గర్వపడుతున్నానని విధి నిర్వహణలో తాను ప్రజా కేంద్రీకృత పోలిసింగకు ప్రాధాన్యత ఇచ్చానన్నారు. పోలీస్ సిబ్బంది సైతం సామాన్య ప్రజలలో భాగస్వాములు కాబట్టి వారిని కేంద్రీకృతంగా చేసుకొని పలు రకాల చర్యలు చేపట్టినట్లు డిజిపి తెలిపారు. పోలీసు సిబ్బంది, అధికారుల కృషి వల్ల తాను డిజిపి గా ఉన్నప్పుడు ఇండియా జస్టిస్ రిపోర్ట్ ప్రకారం తెలంగాణ రాష్ట్రం భారతదేశంలోనే నెంబర్ వన్ గా పేరు తెచ్చుకోవడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. భవిష్యత్తులోనూ చిత్తశుద్ధితో పనిచేసి తెలంగాణ పోలీస్ శాఖ స్థాయిని కొనసాగించాల్సి ఉందని అన్నారు.

# సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు

**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**



తెలంగాణ బ్యూరోప్రతినిధిః ప్రకృతిని.. పూలను పూజించే గొప్ప సంస్కృతికి నెలవు తెలంగాణ అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణలోని అక్కాచెల్లెళ్లందరికీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపారు. తీరొక్క పూలతో తయారు చేసిన ఘనమైన బతుకమ్మలతో ఆడ బిడ్డలందరూ ఆట పాటలతో సద్దుల బతుకమ్మ సంబురాలు జరుపుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆకాంక్షించారు. తెలంగాణ సాముహిక జీవన విధానానికి, కష్టసుఖాలను కలిసి పంచుకునే ప్రజల ఐక్యతకు ఈ పండుగ నిదర్శనమని అన్నారు. ఈ పండుగ ప్రజల సాంస్కృతిక వైభవం, మహిళల ఐక్యతను చాటి చెప్పడంతో పాటు, అనేక సామాజిక అంశాలతో నిండి ఉందన్నారు. ప్రజల ఆత్మ గౌరవానికి ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను తొమ్మిది రోజుల పాటు రాష్ట్రమంతటా అత్యంత వైభవంగా నిర్వహించుకోవడం జరిగిందన్నారు. బతుకమ్మ విశిష్టతను ప్రపంచానికి చాటి చెప్పడానికి, సరూర్ నగర్ స్టేడియంలో 10 వేల మంది మహిళలతో ప్రభుత్వం ఘనంగా బతుకమ్మ వేడుకలు నిర్వహిస్తుందని సిఎం అన్నారు. ప్రకృతి పరిరక్షణకు ప్రజా ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తున్నదని .. చెరువులు, కుంటలను పదిలంగా కాపాడి భవిష్యత్ తరాలకు వారసత్వంగా అందిస్తుందని.. అందుకే బతుకమ్మ చెరువును పునరుద్ధరించిందని గుర్తు చేశారు.

## మొదటి విడతలోనే పాలేరులో ఎన్నికలు

**● కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన 42శాతం బీసీ రిజర్వేషన్లతోనే ఎన్నికలు ● అభ్యర్థుల ఎంపికలో పారదర్శకతకు మండలాల వారీగా కమిటీలు ● గ్రామాలన్నింటికి చేరిన సంక్షేమ పథకాలు... అభ్యర్థులకు బలమవుతాయి**



తెలంగాణ బ్యూరోప్రతినిధిః మొదటి విడతలోనే పాలేరు నియోజకవర్గంలో ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం ఆయా గ్రామాల్లోని ప్రతీ కాంగ్రెస్ పార్టీ నాయకుడు, కార్యకర్త కృషి చేయాలని తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పిలుపునిచ్చారు. కూసుమంచిలోని పాలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మండలాల వారీగా సోమవారం ఆయన పార్టీ పరిస్థితులను సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ....ఏ ప్రభుత్వం చేయని విధంగా కాంగ్రెస్ పార్టీ బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల జీఓ జారీ చేసి ఎన్నికలకు సిద్ధమైంది. ఆ జాబితా ప్రకారమే ఎన్నికలు జరుగుతాయి. ఇప్పటికే ఏ గ్రామంలో ఏ రిజర్వేషన్ అనే జాబితా వెలువడింది. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన జీఓను కొందరు హైకోర్టులో సవాలు చేశారు. అక్టోబర్ 8న హైకోర్టు తీర్పు వెలువడనుంది. ఆ తీర్పును స్వాగతిస్తూ... కోర్టు తీర్పుకు అనుగుణంగా ఎన్నికలు నిర్వహిస్తామని స్పష్టం చేశారు.

గడిచిన 21 నెలల కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు అందించిందని మంత్రి గుర్తు చేశారు. ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ.500కే గ్యాస్, బీటీ రోడ్లు, సీసీ రోడ్లు, మౌలిక వసతులు ఇలా గ్రామాలన్నింటికీ చేరాయని వివరించారు. "ఈ పథకాలు అభ్యర్థుల విజయానికి ప్రధాన బలం అవుతాయి" అని అన్నారు.

గ్రామాల్లో విభేదాలు ఉన్నా వాటిని చర్చల ద్వారా పరిష్కరించి ఐక్యతతో ముందుకు సాగాలని ఆయన సూచించారు. అభ్యర్థుల ఎంపికలో పారదర్శకత కోసం ప్రతి మండలానికి తొమ్మిది మంది సభ్యులతో కమిటీలు ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. ఒకే గ్రామం నుండి అనేక మంది ఆశావహులు ఉన్నప్పుడు గెలుపు అవకాశాలు, పార్టీపై విధేయతను పరిగణనలోకి తీసుకొని అభ్యర్థులను ఖరారు చేస్తామని తెలిపారు. రిజర్వేషన్ల కారణంగా పోటీకి దూరమైన వారికి వేరే అవకాశాలు కల్పిస్తాం అని హామీ ఇచ్చారు. పార్టీకి వ్యతిరేకంగా వ్యవహరించే వారిపై క్రమశిక్షణ చర్యలు తప్పవు" అని మంత్రి పొంగులేటి హెచ్చరించారు.

# జర్నలిస్టు కుటుంబాలకు అండగా ఉంటాం

**● తెలంగాణ ఉద్యమ వ్యాప్తికి జర్నలిస్టుల కృషి ● కొన్ని యాజమాన్యాలు వ్యతిరేకించినా జర్నలిస్టులు వెనక్కి తగ్గలేదు ● ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా జర్నలిస్టులు పనిచేస్తారు ● ప్రభుత్వ దృష్టికి సమస్యలు తీసుకొచ్చి వాటిని పరిష్కరింప చేయడంలో జర్నలిస్ట్‌ల పాత్ర గొప్పది ● మరణించిన జర్నలిస్టుల కుటుంబాలకు ప్రజా ప్రభుత్వం అండగా ఉంటుంది ● ఇల్లు లేని జర్నలిస్టుల ఇండ్ల సమస్యను సీఎం దృష్టికి తీసుకెళ్తా ● మంత్రి డా.ధనసరి అనసూయ సీతక్క**

తెలంగాణ బ్యూరోప్రతినిధిః తెలంగాణ ఉద్యమ వ్యాప్తికి జర్నలిస్టులు విశేషంగా కృషి చేశారని, కొన్ని యాజమాన్యాలు వ్యతిరేకించినా జర్నలిస్టు లు వెనక్కి తగ్గలేదు అని పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డా.ధనసరి అనసూయ సీతక్క స్పష్టం చేశారు. నాంపల్లిలోని మీడియా అకాడమీ భవనంలో జర్నలిజం వృత్తిలో అమరులైన జర్నలిస్టుల కుటుంబాలకు చెక్కులను పంపిణీ చేసిన మంత్రి సీతక్క, ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, సమాచార పౌర సంబంధాల శాఖ స్పెషల్ కమిషనర్ సిహెచ్ ప్రియాంక. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడారు. ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా జర్నలిస్టులు పనిచేస్తారు. ప్రభుత్వ దృష్టికి సమస్యలు తీసుకొచ్చి వాటిని పరిష్కరింప చేయడంలో జర్నలిస్ట్ ల పాత్ర గొప్పది. మరణించిన జర్నలిస్టుల కుటుంబాలకు ప్రజా ప్రభుత్వం అండగా ఉంటుంది. డ్యూటీలో భాగంగా మరణించిన జర్నలిస్టుల సంక్షేమాన్ని ప్రభుత్వం బాధ్యతగా స్వీకరిస్తుంది. జర్నలిస్టులకు శిక్షణ తో పాటు చికిత్స, దురదృష్టవశాత్తు మరణిస్తే ఆర్థిక చేయుత అందిస్తున్నాం. జర్నలిస్టు కుటుంబం ఒంటరి కాదు అని చెప్పడానికి ఆ కుటుంబానికి అన్ని రకాలుగా అండగా ఉంటున్నాం. ఇటీవల మరణించిన 18 మంది జర్నలిస్టు కుటుంబ సభ్యులకు లక్ష రూపాయల చొప్పున చెక్కుల పంపిణీ చేస్తున్నాం. ఒకరి కోసం అందరూ.. అందరి కోసం ఒకరు అన్నట్లుగా జర్నలిస్టులంతా ఒకరికొకరు తోడుగా ఉండాలి. జర్నలిస్టులంతా వాస్తవాలకు అద్దం పడుతూ వార్తలు అందించాలి. విశ్వసనీయత పెరిగేలా సమాచారం అందించాలి. నిజమైన వార్త వ్యక్తిగత ప్రయోజనాలను కాకుండా ఎల్లప్పుడు సామాజిక ప్రయోజనాన్ని కోరుకుంటుంది. ఆ విధానాన్ని అంతా నిలబెట్టుకోవాలని కోరుకుంటున్నాను. ఇల్లు లేని జర్నలిస్టులకు ఇంటి సదుపాయం కల్పించాలని జర్నలిస్టులు కోరుతున్నారు. సీఎం దృష్టికి తీసుకెళ్లి జర్నలిస్టులకు ఇండ్లను కేటాయిస్తాం. మరణించిన జర్నలిస్టుల కుటుంబాలకు హెల్త్ కార్డులు మంజూరు చేస్తాం. మరణించిన జర్నలిస్టు కుటుంబంతో ఇది అనుబంధాన్ని కొనసాగిస్తాం. తోడుగా, తోబుట్టువుగా అండగా ఉంటామని మంత్రి సీతక్క హామీ ఇచ్చారు.

**పంచాయతీ కార్యదర్శులకు గుడ్ న్యూస్ ..**
**రూ. 104 కోట్లు బిల్లులు విడుదల చేసిన ప్రభుత్వం**
**సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లుకు మంత్రి సీతక్క కృతజ్ఞతలు...**



తెలంగాణ ప్రభుత్వం పంచాయతీ కార్యదర్శుల కోసం ఒకేసారి భారీ మొత్తంలో నిధులను విడుదల చేసింది. పంచాయతీ కార్యదర్శుల బిల్లుల క్లియరెన్స్ కోసం ప్రభుత్వం రూ. 104 కోట్లు విడుదల చేసింది. దీంతో పంచాయతీ కార్యదర్శుల పెండింగ్ బిల్లులన్నీ క్లియర్ అయ్యాయి. పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి సీతక్క చొరవతో ఈ ఎప్పుడూ లేని విధంగా ఒకే విడతలో ఇంత పెద్ద మొత్తాన్ని విడుదల చేసింది. ఈ చర్యతో పంచాయతీ కార్యదర్శులపై ఉన్న ఒత్తిడి తగ్గి ఊరట లభించింది. ఈ సందర్భంగా పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క మాట్లాడుతూ పంచాయతీ కార్యదర్శుల సమస్యలు అర్థం చేసుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క వెంటనే స్పందించి రూ. 104 కోట్లు విడుదల చేశారు. ఇంతకు ముందు ఎప్పుడూ లేని విధంగా ఒకేసారి ఇంత పెద్ద మొత్తాన్ని విడుదల చేయడం పంచాయతీ వ్యవస్థ పటిష్టతకు దోహదం చేస్తుంది" అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కలకు కృతజ్ఞతలు తెలిపారు.

# సామాజిక న్యాయంతో ముందుకెళ్తాం




**● ఇచ్చిన మాటకు కట్టబడి ఉన్నాం ● ప్రజాభిప్రాయానికి అనుగుణంగా కుల సర్వే చేశాం ● డెడికేటెడ్ కమిషన్, సబ్ కమిటీ వేసి కేబినెట్‌లో చర్చించాం ● శాసన సభలో అన్ని రాజకీయ పార్టీల మద్దతుతో ఆమోదం పొందింది ● గవర్నర్ ఆమోదం తర్వాతే రాష్ట్రపతికి పంపించాం ● 8వ తేది కోర్టు వాదనలు వింటామని తెలిపింది ● ప్రతి వ్యక్తి ప్రభుత్వం తీసుకున్ననిర్ణయంపై న్యాయ స్థానాల వద్ద మద్దతు ఇవ్వాలి ● మంత్రి వాకిటి శ్రీహరితో కలిసి మీడియా సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్**

తెలంగాణ బ్యూరోప్రతినిధిః తెలంగాణ ప్రజా పాలన ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం ప్రజల అభిప్రాయానికి అనుగుణంగా తెలంగాణ లో కుల సర్వే నిర్వహించామని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. డెడికేటెడ్ కమిషన్ , సబ్ కమిటీ వేసి కేబినెట్ లో చర్చించి శాసన సభలో అన్ని రాజకీయ పార్టీల మద్దతు తో ఆమోదం పొంది గవర్నర్ ఆమోదం తర్వాత రాష్ట్రపతి కి పంపడం జరిగిందన్నారు. సోమవారం గాంధీభవన్‌లో మంత్రి వాకటి శ్రీహరితో కలిసి మీడియా సమావేశంలో మంత్రి పొన్నం మాట్లాడారు. రాష్ట్రపతి ఆమోదం తెలపాలని దేశం మొత్తం ఎంపీలతో కలిసి ఢిల్లీలో కార్యక్రమాలు తీసుకున్నాం. గతంలో ఇందిరా సహాని , కృష్ణమూర్తి కేసు రిజర్వేషన్లకు సంబంధించి రాష్ట్రాలకు స్థానిక సంస్థల రిజర్వేషన్లు రాష్ట్రాల చేతిలోనే ఉంటాయి అన్నారు. ఇటీవల తమిళనాడు లో పెండింగ్ లో బిల్లు మూడు నెలలు మించి ఆమోదించకపోతే సుప్రీం కోర్టు ఆమోదించుకున్నట్టే అని తెలిపింది.. దానిని ఆ రాష్ట్రాలు అమలు చేస్తున్నాయి.. అందుకు అనుగుణంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ లకు 42 శాతం రిజర్వేషన్లు పెంచుతూ జీవో నెంబర్ 9 విడుదల చేశాం. న్యాయ స్థానాలపై గౌరవం ఉంది.. ఎవరు మా నోటి కాడి ముద్ద లాగద్దు అని విజ్ఞప్తి చేశాం. బీసీ లకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తే ఎవరికి అన్యాయం జరగదు. ప్రామాణిక లెక్కల ప్రకారం ప్రజల అభిప్రాయం ప్రకారం ఇది అమలు చేయడం జరిగింది. 8 వ తేది కోర్టు వాదనలు వింటామనీ తెలిపింది. ఈ కార్యాచరణలో అనేక అడ్డంకులు అవాంతరాలు ఎదుర్కొని ఇక్కడి వరకు వచ్చింది. సామాజిక కోణం లో సామాజిక న్యాయం కాంక్షించే ప్రతి వ్యక్తి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం పై న్యాయ స్థానాల వద్ద సుమోటో గా ఉండేలా మద్దతు ఇవ్వాలి. రాజకీయ వేదికల్లో బలహీన వర్గాల కు 100 శాతం రాజకీయ పార్టీలు మద్దతు తెలిపాయి.. శాసన సభలో ఏకగ్రీవంగా మద్దతు తెలిపారు. 8 వ తేది నుండి వాద ప్రతివాదనలు ఉంటాయి. ఏకాభ్రియంగా జరిగిన శాసన సభలో ఆమోదం పొందిన బిల్లుకు అన్ని పార్టీలు మద్దతు ఇస్తున్నామని హైకోర్టుకు అఫిడవిట్లు ఇవ్వాలి. కాంగ్రెస్ బీజేపీ బీఆర్ఎస్, సీపీఎం, సీపీఐ,జనసమితి అన్ని పార్టీలు ,కుల సంఘాలు సామాజిక న్యాయానికి మా పార్టీ కట్టుబడి ఉంది 42 శాతం రిజర్వేషన్లు కొనసాగించాలని చీఫ్ జస్టిస్ బెంచ్ కి ఇవ్వాలని విజ్ఞప్తి చేస్తున్న. నేను మంత్రులు కొండా సురేఖ,వాకిటి శ్రీహరి అన్ని పార్టీల అధ్యక్షులను కలుస్తాం..రాజకీయ భేషజాలకు పోము. 10 ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లకు ఇచ్చినప్పుడు 50 క్యాప్ ఎత్తివేయడం జరిగింది.. అప్పుడే 50 శాతం పరిమితులు దారిపోయాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దీనికి నాయకత్వం వహిస్తున్నారు..మా నాయకుడు రాహుల్ గాంధీ సామాజిక న్యాయం పై తీసుకున్న దానికి ముందుకు పోతున్నాం. మా నోటి కాడి ముద్ద లాగద్దని మరోసారి విజ్ఞప్తి చేస్తున్నాం. 9వ తేదీ నుండి నోటిఫికేషన్ రాగానే నామినేషన్ లు స్టార్ట్ అవుతాయి. రాజకీయ పార్టీలుగా సామాజిక న్యాయం కలవాలని అడుగుతున్న దానిపై మీ న్యాయవాదుల బృందాన్ని పంపి అఫిడవిట్ లు పంపండి.

తెలంగాణ లో సామాజిక న్యాయం ఆలోచించే వారంతా బలహీన వర్గాల గొంతుకు మద్దతు ఇవ్వాలి. పక్కన ఉన్న తమిళనాడు లో షెడ్యూల్ 9 లో పొందుపరిచి 69 శాతం రిజర్వేషన్లు అమలు అవుతున్నాయి. సామాజిక న్యాయానికి ఛాంపియన్ కాంగ్రెస్. బీజేపీ అధికారంలో ఉన్న కేంద్రం కూడా కుల సర్వే కి అంగీకరించింది. రాబోయే కాలంలో దేశ వ్యాప్తంగా చర్చ జరుగుతుంది. 50 క్యాప్ మాట్లాడుతున్న వారు దేశంలో వివిధ రాష్ట్రాల్లో అమలవుతున్న రిజర్వేషన్లు గమనించాలి.. 50 శాతం క్యాప్ దాటి రిజర్వేషన్లు ఆయా స్థానిక పరిస్థితులను బట్టి జనాభా ను బట్టి మారుతుంది. దేశంలోనే తొలి సామాజిక మార్పు కి శ్రీకారం చుడుతున్న తెలంగాణ రాష్ట్రానికి మద్దతు ఇవ్వాలని విజ్ఞప్తి చేస్తున్న ఎంపీటీసీ, జడ్పీటీసీ ,ఎంపీపీ జడ్పిపి, సర్పంచ్ స్థానాలకు రిజర్వేషన్లు ఇప్పటికే ప్రకటింపబడ్డాయి. మా సంఘాల తరుపున పిటిషనర్లకు విజ్ఞప్తి చేస్తున్నాం మీరు పిటిషన్ ఉపసంహరించుకోవాలి. మేము ఎవరికి వ్యతిరేకం కాదు.. సామాజిక మార్పు కు మేము తీసుకున్న నిర్ణయం కు మద్దతు తెలపండి. రాబోయే కాలంలో సామాజిక న్యాయానికి తొలి ప్రజా ప్రతినిధులు మార్పుకు శ్రీకారం చుట్టబోతున్నారు.

తెలంగాణ ప్రభుత్వ పక్షాన ,పార్టీ పక్షాన బలహీన వర్గాల పక్షాన సామాజిక న్యాయానికి మద్దతు తెలపాలని విజ్ఞప్తి చేస్తున్న. బీజేపీ జాతీయ బీసీ సెల్ అధ్యక్షులు లక్ష్మణ్ ను బహిరంగంగా అడుగుతున్న బీసీ లకు రిజర్వేషన్లు అమలౌకవడానికి ఇంతకన్నా బెస్ట్ ఏముందో చెప్పు. మీ అధిష్టానంతో మాట్లాడి రాష్ట్రపతి దగ్గర పెండింగ్ లో ఉన్న బిల్లు ఆమోదింపజేయాలి. మీరు బలహీన వర్గాల గొంతు అయితే మద్దతు తెల్పండి.సామాజిక న్యాయం పై రామచంద్ర రావు లాంటి వారు వ్యతిరేకిస్తున్న వారందరూ తెలంగాణ గొంతు ఒకటి కావాలి. రిజర్వేషన్లకు వ్యతిరేక భావజాలం పెరగలేదు అంటే రామచంద్రరావు బీసీ రిజర్వేషన్ లకు మద్దతు తెలపాలి.. పాయల్ శంకర్ లాంటి వారు వారి పార్టీ అధిష్టానాన్ని ఒప్పించి రిజర్వేషన్లు ఆమోదం తెలిజేయాలి అని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.

## టిమ్స్ హాస్పిటల్స్, మెడికల్ కాలేజీలు, ఐడీఓసీల పనులు వేగం పెంచండి

**● ఆర్ అండ్ బి శాఖపై మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి సమీక్ష ● ఫ్లడ్ డ్యామేజ్ రోడ్ల వివరాలపై ఆరా తీసిన మంత్రి**



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : ఆర్ అండ్ బి శాఖ పరిధిలోని పలు పనుల పురోగతిపై సోమవారం నాడు రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. ఇటీవల కురిసిన అధిక వర్షాల వల్ల డ్యామేజ్ అయిన రోడ్ల వివరాలపై మంత్రి ఆరా తీశారు. 1062 ప్రాంతాల్లో,1370 కి.మీ స్టేట్ రోడ్స్ దెబ్బతిన్నాయని,68 రోడ్లు కోతకు గురికాగా,38 తాత్కాలిక పునరుద్ధరణ చేసినట్టు ఆర్ అండ్ బీ ఈ ఎన్ సీ మోహన్ నాయక్ వివరించారు. ఓవర్ ఫ్లో ఉన్న 520 గాను 478 చోట్ల తగ్గుముఖం పట్టాయని, 445 చోట్ల ట్రాఫిక్ అంతరాయం ఏర్పడితే,375 చోట్ల పునరుద్ధరణ చేసినట్టు తెలిపారు. సుమారు 306 కోట్ల సిడి వర్క్స్ దెబ్బతిన్నాయని పేర్కొన్నారు. తాత్కాలిక, శాశ్వత పునరుద్ధరణ కోసం ఎస్టిమేట్స్ రూపొందించాలని మంత్రి అధికారులను ఆదేశించారు. ప్రాథమిక అంచనా ప్రకారం తాత్కాలిక పునరుద్ధరణ కోసం 72.49 కోట్లు, శాశ్వత పునరుద్ధరణకు 1263.33 కోట్లు అవుతాయని అధికారులు వివరించారు. వర్షాలు తగ్గుముఖం పట్టగానే పూర్తి స్థాయి తాత్కాలిక మరమ్మతులు చేపట్టాలని,శాశ్వత పునరుద్ధరణ కోసం మళ్ళీ క్షేత్ర స్థాయిలో పరిశీలన చేయాలని ఆర్ అండ్ బి ఈఎన్సి మోహన్ నాయక్ ను మంత్రి ఆదేశించారు. టిమ్స్ హాస్పిటల్స్,మెడికల్ కాలేజీలు, ఇంటిగ్రేటెడ్ జిల్లా కలెక్టరేట్ల పనుల పురోగతిని మంత్రి అడిగి తెలుసుకున్నారు. టిమ్స్ హాస్పిటల్స్,మెడికల్ కాలేజీల పనులు వేగం పెంచి నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని స్పష్టం చేశారు. తుది దశకు చేరుకున్న ములుగు,వరంగల్,కరీంనగర్ జిల్లాల కలెక్టరేట్లు నిర్మాణాలు త్వరగా పూర్తి చేసి అందుబాటులోకి వచ్చేందుకు అధికారులు రేయింబవళ్ళు కష్టపడాలన్నారు. నారాయణపేట,ఆదిలాబాద్ జిల్లా కలెక్టరేట్ల పనుల్లో వేగం పెంచాలని, ఆర్ అండ్ బి పరిధిలో నిర్మితం అవుతున్న ప్రతి భవన నిర్మాణాలు ప్రభుత్వం విధించిన నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని పునరుద్ఘాటించారు. నేషనల్ హైవేలు,పురోగతిలో ఉన్న ఫ్లై ఓవర్లు పై ఆరా తీసిన మంత్రి నిర్మాణ పనుల్లో వేగం పెంచాలని చెప్పారు. ఎన్నికల కోడ్ తర్వాత పూర్తి స్థాయిలో సమీక్ష నిర్వహిస్తానని,ముఖ్యమంత్రి తో మాట్లాడి హ్యామ్ రోడ్ల పై ఒక స్పష్టమైన విధానాన్ని తీసుకువస్తామని మంత్రి అధికారులతో అన్నారు.

ఈ సమీక్ష సమావేశంలో ఈఎన్సి మోహన్ నాయక్,సి.ఈలు రాజేశ్వర్ రెడ్డి,బి.వి రావు,లక్ష్మణ్, ఎం.శ్రీనివాస్ రెడ్డి,కిషన్ రావులు పాల్గొన్నారు.

# తెలంగాణలో మోగిన స్థానిక ఎన్నికల నగారా

**● ఎంపీటీసీ, జడ్పీటీసీ, పంచాయతీ ఎన్నికలకు షెడ్యూల్ ప్రకటన ● తొలి రెండు దశల్లో ఎంపీటీసీ, జడ్పీటీసీ ● మూడు దశల్లో గ్రామ పంచాయతీ ఎన్నికలు ● రాష్ట్ర ఎన్నికల కమిషనర్ (ఎస్ఈసీ) రాణికుముదిని వెల్లడి**




**ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు- తొలివిడత**
నామినేషన్ల స్వీకరణ: అక్టోబర్ 9
స్వీకరణకు చివరి తేదీ: అక్టోబర్ 11
పరిశీలన: అక్టోబర్ 12
నామినేషన్ల ఉపసంహరణ- అక్టోబర్ 15
ఎన్నికల తేదీ- అక్టోబర్ 23
ఓట్ల లెక్కింపు- నవంబర్ 11

**ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు- రెండో విడత**
నామినేషన్ల స్వీకరణ: అక్టోబర్ 13
స్వీకరణకు చివరి తేదీ: అక్టోబర్ 15
పరిశీలన: అక్టోబర్ 16
నామినేషన్ల ఉపసంహరణ- అక్టోబర్ 19
ఎన్నికల తేదీ- అక్టోబర్ 27
ఓట్ల లెక్కింపు- నవంబర్ 11

**గ్రామ పంచాయతీ ఎన్నికలు- తొలి విడత**
నామినేషన్ల స్వీకరణ: అక్టోబర్ 17
స్వీకరణకు చివరి తేదీ: అక్టోబర్ 19
పరిశీలన: అక్టోబర్ 20
నామినేషన్ల ఉపసంహరణ- అక్టోబర్ 23
ఎన్నికల తేదీ, ఫలితాలు- అక్టోబర్ 31

**గ్రామ పంచాయతీ ఎన్నికలు-రెండో విడత**
నామినేషన్ల స్వీకరణ- అక్టోబర్ 21
చివరి తేదీ: అక్టోబర్ 23
పరిశీలన: అక్టోబర్ 24
నామినేషన్ల ఉపసంహరణ- అక్టోబర్ 27
ఎన్నికల తేదీ, ఫలితాలు- నవంబర్ 4

**గ్రామ పంచాయతీ ఎన్నికలు-మూడో విడత**
నామినేషన్ల స్వీకరణ- అక్టోబర్ 25
చివరి తేదీ: అక్టోబర్ 27
పరిశీలన: అక్టోబర్ 28
నామినేషన్ల ఉపసంహరణ- అక్టోబర్ 31
ఎన్నికల తేదీ, ఫలితాలు- నవంబర్ 8

తెలంగాణ బ్యూరోప్రతినిధి: తెలంగాణలో స్థానిక ఎన్నికల కు నగారా మోగింది. ఎంపీటీసీ, జడ్పీటీసీ, గ్రామ పంచాయతీ ఎన్నికలకు షెడ్యూల్‌ను రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రకటించింది. ఈ మేరకు రాష్ట్ర ఎన్నికల కమిషనర్ (ఎస్ఈసీ) రాణికుముదిని వెల్లడించారు. మొత్తం ఐదు దశల్లో ఎన్నికలు నిర్వహించనున్నట్లు ఆమె తెలిపారు. తొలి రెండు దశల్లో ఎంపీటీసీ, జడ్పీటీసీ.. మిగతా మూడు దశల్లో గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహిస్తామని వివరించారు. ఎంపీటీసీ, జడ్పీటీసీ లకు అక్టోబర్ 23న తొలివిడత, 27న రెండో విడత ఎన్నికల పోలింగ్ నిర్వహిస్తామన్నారు. గ్రామ పంచాయతీలకు తొలి విడత అక్టోబర్ 31న, రెండో విడత నవంబర్ 4న, మూడో విడత నవంబర్ 8న నిర్వహిస్తామని వివరించారు. పోలింగ్ పూర్తయిన తర్వాత అదేరోజు గ్రామ పంచాయతీల ఓట్ల లెక్కింపు చేపడతామన్నారు. నవంబర్ 11న ఎంపీటీసీ, జడ్పీటీసీ ఓట్ల లెక్కింపు జరుగుతుందని ఎస్ఈసీ తెలిపారు. రాష్ట్రంలో 31 జిల్లాల్లోని 565 మండలాల్లో ఎన్నికలు నిర్వహిస్తామని చెప్పారు. 5,749 ఎంపీటీసీ, 565 జడ్పీటీసీ స్థానాలకు ఎన్నికలు జరుగుతాయన్నారు. 12,733 గ్రామపంచాయతీలు, 1,12,288 వార్డుల్లో ఎన్నికలు నిర్వహించనున్నట్లు రాణికుముదిని వివరించారు.



"నువ్వు నిజం చెబితే, నువ్వు ఏదీ గుర్తుంచుకోవాల్సిన అవసరం లేదు."
- మార్క్ ట్వైన్



"ప్రపంచాన్ని మార్చడానికి నువ్వు ఉపయోగించగల అత్యంత శక్తివంతమైన ఆయుధం విద్య."
- నెల్సన్ మండేలా



"నువ్వు ఎలా ఉన్నావో అలా మారడానికి ఎప్పుడూ ఆలస్యం కాదు."
- జార్జ్ ఎలియట్



# స్థానిక సమరానికి బీజేపీ సై

● ఢిల్లీలోనే కాదు....ఈసారి గల్లీ గల్లీలోనూ కాషాయ జెండా ఎగరేయబోతున్నాం ● కరీంనగర్, సిరిసిల్ల జెడ్పీ పీఠాలను కైవసం చేసుకుని కొత్త చరిత్రను లిఖిస్తాం ● ఐపీఎల్, ఆసియా కప్ భారత్ దే.... ● రేపు జరగబోయే కేపీఎల్, ఎస్పీఎల్ కప్ కాషాయానిదే
● పల్లెపల్లెనా కాంగ్రెస్ చేసిన మోసాలను ఎండగడతాం ● బీఆర్ఎస్ పాపాలనూ ప్రజల ముందుంచుతాం
● పల్లెలకు పైసలిస్తోంది కేంద్రమే ● పొరపాటున కాంగ్రెస్, బీఆర్ఎస్‌లను గెలిపిస్తే ఊరు వల్లకాడే...
● స్థానిక నగారా నేపథ్యంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ వ్యాఖ్యలు

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : స్థానిక సంస్థల ఎన్నికల సమరానికి బీజేపీ సిద్ధంగా ఉందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ప్రకటించారు. "నాకు రాజకీయ జన్మనిచ్చిన కరీంనగర్ పార్లమెంట్ ప్రజల కోసం, కాషాయ జెండాను నమ్ముకున్న నా కార్యకర్తలను గెలిపించడం కోసం ఢిల్లీ ఎన్నికల్లోనే కాదు... గల్లీ ఎన్నికల్లోనూ కొట్లాడేందుకు నేను సిద్ధం. స్థానిక సమరంలో ఈసారి బీజేపీ కొత్త చరిత్రను లిఖించబోతోంది. కరీంనగర్, సిరిసిల్ల జిల్లా పరిషత్ పీఠాలపై కాషాయ జెండా ఎగరేసి తీరుతాం" అని స్పష్టం చేశారు. ఆసియా కప్, ఐపీఎల్ క్రికెట్ మ్యాచ్‌లలో ఇండియా ఘన విజయం సాధించినట్లుగానే రేపు జరగబోయే కరీంనగర్ పల్లె లీగ్ (కేపీఎల్ లీగ్), సిరిసిల్ల పల్లె లీగ్ (ఎస్పీఎల్) స్థానిక పోటీల్లోనూ బీజేపీ అభ్యర్థుల గెలుపు తథ్యమన్నారు. పార్టీని నమ్ముకుని ఏళ్ల తరబడి పనిచేస్తున్న నిఖార్సైన బీజేపీ కార్యకర్తలకే ఈసారి ఎంపీటీసీ, జడ్పీటీసీ, సర్పంచ్ ఎన్నికల్లో టిక్కెట్లు ఇస్తామని ప్రకటించారు. టిక్కెట్లు ఇవ్వడంతోపాటు గెలిపించుకుని కాషాయ కార్యకర్తల నుదుటిన విజయ తిలకం దిద్దుతామని తెలిపారు. ఈరోజు స్థానిక ఎన్నికల షెడ్యూల్ విడుదలైన నేపథ్యంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ మీడియాకు ఒక ప్రకటన విడుదల చేశారు. ఏమన్నారంటే...

స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ విడుదల చేయడాన్ని భారతీయ జనతా పార్టీ పక్షాన స్వాగతిస్తున్నాం. నాటి బీఆర్ఎస్, నేటి కాంగ్రెస్ ప్రభుత్వాల పాలనా వైఫల్యాలవల్ల స్థానిక సంస్థలు పూర్తిగా నిర్వీర్యమైనయ్. గత బీఆర్ఎస్ పాలనలో పంచాయతీలకు నిధులివ్వకపోవడమే కాక అభివృద్ధి పేరుతో నాటి సర్పంచులు చేసిన పనులకు కూడా బిల్లులివ్వకుండా వేధించింది. కేంద్రం నుండి వచ్చిన నిధులను సైతం దారి మళ్లించింది. కాంగ్రెస్ పార్టీకి అధికారం అప్పగిస్తే రాష్ట్ర ప్రభుత్వం వద్ద పైసల్లేవంటూ స్థానిక సంస్థలకు నిధులివ్వకుండా ఈ పార్టీ చేతులెత్తేసింది. దేశ చరిత్రలో 22 నెలలుగా పంచాయతీలకు నయాపైసా విడుదల చేయని రాష్ట్ర ప్రభుత్వం ఏదైనా ఉందంటే అది తెలంగాణ మాత్రమే. పంచాయతీ సిబ్బంది జీతాలివ్వడం లేదు. ట్రాక్టర్లకు డీజిల్ పైసలు కూడా ఇయ్యడం లేదు. పంచాయతీల్లో అంతో ఇంతో అభివృద్ధి చెందుతోందంటే ప్రియతమ ప్రధాని నరేంద్రమోదీ ఆధ్వర్యంలోని కేంద్ర ప్రభుత్వమే కారణం. ఏటా క్రమం తప్పకుండా పంచాయతీలకు ఠంచన్ గా నిధులను ఇస్తోంది కేంద్ర ప్రభుత్వమే. జాతీయ ఉపాధి హామీ పథకం మొదలు సెంట్రల్ రోడ్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్(సీఆర్ఐఎఫ్), ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన దాకా ఈరోజు గ్రామాల్లో జరిగే అభివృద్ధి పనులన్నీ కేంద్ర నిధులతో చేస్తున్నవే. స్థానిక సంస్థల పాలక మండళ్ల గడువు ముగిసి రెండేళ్లు కావొస్తున్నా కాంగ్రెస్ పాలకులు ఎన్నికలను నిర్వహించకపోవడంవల్ల రాజ్యాంగం ప్రకారం కేంద్రం నుండి వచ్చే నిధులు కూడా ఆగిపోయాయి. దీనికి ప్రస్తుత కాంగ్రెస్ పాలకులే కారణం. కేంద్రం నుండి నిధులు ఆగిపోవడంతో మళ్లీ ఎన్నికలు నిర్వహించి ఆ నిధులు తెచ్చుకోవాలనుకుంటున్నారే తప్ప స్థానిక ఎన్నికలు నిర్వహించి గ్రామాలను, మండలాలను అభివృద్ధి చేసుకుందామనే ఆసక్తి కాంగ్రెస్ పాలకులకు లేనే లేదు. ఈ నేపథ్యంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలకు కాంగ్రెస్ చేసిన మోసాలను ఇంటింటికీ తీసుకెళ్లి ఎండగడతాం. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన 6 గ్యారంటీలు, 420 హామీలను అమలు చేయకుండా ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న ద్రోహాన్ని పల్లెపల్లెకూ వివరిస్తాం. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో కేసీఆర్ చేసిన పాపాలను సైతం వివరించి ప్రజల ముందు దోషులుగా నిలబెడతాం. పొరపాటున కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతల మాయ మాటలు నమ్మి గెలిపిస్తే ఈసారి ఊరు వల్లకాడు అవుతుందనే వాస్తవాన్ని ప్రజల ముందుంచుతాం. అదే సమయంలో గ్రామ పంచాయతీలకు మోదీ ఆధ్వర్యంలోని కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నిధులతోపాటు ఆ నిధులవల్ల జరిగిన అభివృద్ధిని సైతం ఇంటింటికీ వివరిస్తాం. ఢిల్లీలోనే కాదు....ఈసారి జరగబోయే ఎన్నికల్లో కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని గల్లీ గల్లీలోనూ కాషాయ జెండా ఎగరేస్తాం. అత్యధిక మండల పరిషత్ పీఠాలతోపాటు కరీంనగర్, సిరిసిల్ల జిల్లా పరిషత్ పీఠాలను సైతం కైవసం చేసి ఈ కొత్త చరిత్రను లిఖించబోతున్నాం. బీజేపీ పక్షాన నిలబడే అభ్యర్థులను ఆశీర్వదించి అక్కున చేర్చుకోవాలని కరీంనగర్ పార్లమెంట్ ప్రజలకు విజప్తి చేస్తున్నా...

ఈ సందర్భంగా బీజేపీ కార్యకర్తలకు నేను చెప్పేదొక్కటే. ఈ ఎన్నికల్లో గెలిచే అవకాశమున్న నాయకులకు మాత్రమే టిక్కెట్లు ఇస్తాం. అభ్యర్థుల ఎంపిక కోసం ఇప్పటికే సర్వే టీంలు ఒక దఫా సర్వే పూర్తి చేశాయి. రిజర్వేషన్లు ఖరారైన నేపథ్యంలో నిన్నటి నుండి సర్వే టీంలు రంగంలోకి దిగాయి. అభ్యర్థుల ఎంపిక విషయంలో పైరవీలకు తావు లేకుండా నిష్పక్షపాతంగా వ్యవహరిస్తాం. గెలుపే గీటురాయిగా భావించి టిక్కెట్లు ఇస్తాం. పార్టీని నమ్ముకుని కష్టపడి పనిచేస్తున్న నాయకులు కొన్ని చోట్ల గెలిచే అవకాశం లేకపోయినా, రిజర్వేషన్ల మూలంగా టిక్కెట్లు రాకపోయినా నిరాశ చెందవద్దు. వారికి పార్టీలో, ఇతరత్రా పదవుల్లో సముచిత స్థానం కల్పించి గౌరవిస్తాం. అంతిమంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో కలిసికట్టుగా పనిచేసి అత్యధిక స్థానాలు సాధించి కాషాయ జెండా సత్తాను చాటాలని కోరుతున్నానన్నారు.

## ఇక ఏ ఎన్నికలు జరిగినా
# బీఆర్ఎస్ పార్టీదే గెలుపు

**బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : తెలంగాణ రాష్ట్రంలో ఇక ఏ ఎన్నికలు జరిగినా బీఆర్ఎస్ పార్టీదే గెలుపని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ధీమా వ్యక్తం చేశారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలను ఎదుర్కొనేందుకు తమ పార్టీ పూర్తి సన్నద్ధతతో ఉందని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలకు బాకీ పడిందని, వారి మోసాన్ని ప్రజల ముందు ఉంచేందుకే 'బాకీ కార్డులు' తీసుకొచ్చామని తెలిపారు. ఈరోజు తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడిన కేటీఆర్, కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. ఎన్నికలకు ముందు 'గ్యారెంటీ కార్డుల' పేరుతో కాంగ్రెస్ పార్టీ ప్రజలను గారడీ చేసిందని ఆయన ఆరోపించారు. అధికారంలోకి వచ్చాక ఇచ్చిన హామీలను విస్మరించిందని, కాంగ్రెస్ చెప్పిన 'అభయహస్తం' కాస్తా 'భస్మాసుర హస్తం'గా మారిందని ఆయన వ్యాఖ్యానించారు. ఈ మోసాన్ని ప్రజలకు గుర్తు చేసేందుకే తమ పార్టీ 'బాకీ కార్డుల'ను తెరపైకి తెచ్చిందని వివరించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై కేటీఆర్ తనదైన శైలిలో విమర్శలు చేశారు. ఉన్న హైదరాబాద్ నగరాన్ని పట్టించుకోవడం మానేసి, కొత్త నగరాన్ని నిర్మిస్తానంటూ ఆయన ఫోజులు కొడుతున్నారని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పాలనపై గ్రామాల్లోని రైతులు తీవ్ర ఆగ్రహంతో ఉన్నారని పేర్కొన్నారు. రాష్ట్రంలో తాజా రాజకీయ పరిస్థితులు తమకు అనుకూలంగా ఉన్నాయని, ప్రజలు తిరిగి కేసీఆర్ పాలనను కోరుకుంటున్నారని అన్నారు. గల్లీ నుంచి ఢిల్లీ వరకు ఏ ఎన్నికలు ఎదురైనా బీఆర్ఎస్ విజయం ఖాయమని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.

# 1 నుండి సీసీఐ పత్తి కొనుగోలు చేసేలా చొరవ చూపాలి

**కేంద్ర మంత్రి గిరిరాజ్ సింగ్‌కి లేఖ రాసిన మంత్రి తుమ్మల**



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : రాష్ట్రంలో అక్టోబర్ 1 వ తేది నుండి సీసీఐ పత్తి కొనుగోలు చేసేలా చర్యలు తీసుకోవాలని కేంద్ర జౌళిశాఖ మంత్రి గిరిరాజ్ సింగ్ కి రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సోమవారం లేఖ ద్వారా కోరారు. తెలంగాణ రాష్ట్రంలో ఈ సీజన్‌లో 43.29 లక్షల ఎకరాల్లో పత్తి సాగయిందని, సుమారు 24.70 లక్షల మెట్రిక్ టన్నుల పత్తి ఉత్పత్తి అయ్యే అవకాశం ఉందని తెలిపారు. పత్తి సాగు చేసేవారిలో ఎక్కువశాతం చిన్న, సన్నకారు రైతులే ఉన్నారని, వీరి జీవనోపాధి ఎంఎస్‌పీ కొనుగోళ్లపైనే ఆధారపడి ఉందని వివరించారు. గత వారం సీసీఐ ప్రతినిధులు, జిన్నింగ్ మిల్లు అసోషియేషన్ ప్రతినిధులు, మార్కెటింగ్ అధికారులతో సమావేశం నిర్వహించి, పత్తి ఉత్పత్తి, మార్కెట్ ధరల పరిస్థితి, ఎంఎస్‌పీ అమలు, రైతులకు చెల్లింపులు, జిన్నింగ్ %డ% ప్రాసెసింగ్ మిల్లుల ఏర్పాట్లు, రవాణా సమస్యలు, డిజిటలైజేషన్, రైతుల రిజిస్ట్రేషన్, స్థానిక కమిటీలు, ఫిర్యాదు పరిష్కారం వంటి అనేక అంశాలపై సమగ్రంగా చర్చించడం జరిగిందని మంత్రిగారు అన్నారు. అయితే ప్రస్తుత సీజన్‌లో సీసీఐ రెండు సార్లు టెండర్లు పిలిచినా, కొత్త మార్గదర్శకాలలో ఉన్న కొత్త నిబంధనలు కారణంగా జిన్నింగ్ మిల్లర్లు పాల్గొనడం లేదు. దాంతో పత్తి కొనుగోలు నిలిచిపోయి, రైతులు నష్టపోతున్నారని కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. గత సంవత్సరం (2024-25) విజయవంతంగా అమలైన విధానాన్నే కొనసాగించాలని తెలంగాణ కాటన్ మిల్లర్స్ %డ% ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కోరుతోందని, ముఖ్యంగా ఎల్ 1, ఎల్ 2 అలాట్మెంట్లు, లింట్ రికవరీ శాతం, ఫోర్ట్‌నైట్ వారీగా జోన్లవారీ లింట్ శాతం నిర్ణయం, రైతుల స్లాట్ బుకింగ్, ఏరియా మ్యాపింగ్ అంశాలపై అభ్యంతరాలు వ్యక్తం చేశారని వివరించారు. అదేవిధంగా రైతుల పత్తి కొనుగోళ్లు సక్రమంగా జరిగేందుకు ప్రతి కొనుగోలు కేంద్రంలో స్థానిక మానిటరింగ్ కమిటీలు ఏర్పాటు చేయాలని రాష్ట్ర మార్కెటింగ్ శాఖ అధికారులను మంత్రి గారు ఆదేశించారు. ఈ కమిటీలు తేమ శాతం, నాణ్యత, తూకం, ధరల విషయంలో రైతులకు ఎలాంటి అన్యాయం జరగకుండా పర్యవేక్షించాలన్నారు. రైతుల సమస్యల పరిష్కారం కోసం టోల్ ఫ్రీ నంబర్ 1800 599 5779, వాట్సాప్ హెల్ప్‌లైన్ 88972 81111 కొనసాగుతాయని తెలిపారు. ప్రతి కొనుగోలు కేంద్రం మరియు జిన్నింగ్ ప్రాసెసింగ్ మిల్లులలో సీసీ కెమెరాలు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని, రోజువారి క్రయ విక్రయాలను పరిశీలించేందుకు డైరెక్టరేట్ లో కమాండ్ కంట్రోల్ రూం సెంటర్ ఏర్పాటు చేయాలన్నారు. గోదాముల నుండి మిల్లులకు పత్తి రవాణాలో ఎలాంటి ఆటంకాలు రాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. రైతులకు ఎంఎస్‌పీ హామీగా అందించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అని , పత్తి రైతులు ఎటువంటి ఇబ్బందులు పడకుండా, పారదర్శకంగా మరియు వేగంగా కొనుగోళ్లు జరిగేలా అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని ఆయన సూచించారు. సీసీఐ, మార్కెటింగ్ శాఖ, జిల్లా కలెక్టర్లు, రైతు సంఘాలు సమన్వయంతో పనిచేస్తే ఈ సీజన్ విజయవంతమవుతుందని మంత్రి గారు విశ్వాసం వ్యక్తం చేశారు. ప్రస్తుతం రాష్ట్రంలో పత్తి ధర క్వింటాల్‌కు మార్కెట్ లో రూ. 6,700 మాత్రమే ఉందని, ఇది ఎంఎస్‌పీ అయిన రూ.8,110 కంటే రూ.1,410 తక్కువగా ఉందని, ఇలాంటి పరిస్థితుల్లో రైతులు డిస్ట్రెస్ సేల్స్‌కి గురయ్యే ప్రమాదం ఉందని మంత్రి ఆ లేఖలో ఆందోళన వ్యక్తం చేశారు.

## తెలంగాణ తల్లి చేతిలోకి మళ్లీ
# బతుకమ్మ వచ్చే వరకు పోరాడుదాం

● లండన్ బతుకమ్మ వేడుకల్లో జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ● నేడు హైదరాబాద్‌కు తిరిగి రాక



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : తెలంగాణ అంటే బతుకమ్మ.. బతుకమ్మ అంటే తెలంగాణ.. అందరూ పూలతో దేవుడిని పూజిస్తే మనం పూలనే దేవుడిగా పూజిస్తాం అని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. లండన్ బతుకమ్మ వేడుకల్లో కల్వకుంట్ల కవిత పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ తల్లి చేతిలోకి మళ్లీ బతుకమ్మ వచ్చే వరకు పోరాడుదాం అన్నారు. చిన్న పిల్లలను ఎత్తుకొని బతుకమ్మ ఆడేందుకు వచ్చిన ఆడబిడ్డలందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు.. నేను కూడా విదేశాల్లో ఉన్నా ఉద్యోగాలు, పనులు చేసుకుంటూ ఇలాంటి వేడుకల్లో పాలు పంచుకోవడం ఎంత కష్టమో నాకూ తెలుసు..దసరా రోజు విదేశాల్లో ఉన్న మన బిడ్డలను మిస్ అవుతాం.. లండన్ లో 2012లో తెలంగాణ జాగృతి ఏర్పాటు చేసుకున్నాం.. అప్పటి నుంచి ఏటా బతుకమ్మ సంబురాలు చేసుకుంటున్నాం..లండన్ జాగృతి అధ్యక్షుడు సుమన్ ఆధ్వర్యంలో ఇది తొమ్మిదో సంవత్సరం బతుకమ్మ చేసుకుంటున్నాం.. అందుకే తొమ్మిదో ఏడు వేడుకకు నేను హాజరయ్యాను అని తెలిపారు. జై తెలంగాణ అనని వ్యక్తి మనకు ముఖ్యమంత్రిగా ఉండటం మన ఖర్మ. ఆయన వచ్చుడు వచ్చుడే తెలంగాణ తల్లి చేతిలో నుంచి బతుకమ్మను తీసేసిండు.. తెలంగాణ తల్లి విగ్రహాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం మార్చిన రోజు ముందుగా రియాక్ట్ అయ్యిందే లండన్ జాగృతి వాళ్లు.. ఆ రోజు మనందరం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించుకొని ప్రభుత్వ చర్యను ఖండించాం.మళ్లీ తెలంగాణ చేతిలో బతుకమ్మను పెట్టేవరకు మనందరం పట్టుదలతో పని చేయాలే.. రాష్ట్రం సాధించుకున్నా మన అస్తిత్వాన్ని కాపాడుకునేందుకు ఐక్యంగా పోరాడుదాం.. ఉమ్మడి రాష్ట్రంలో ఉన్నప్పుడు మన తెలంగాణ ఒక ప్రాంతం మాత్రమే.. ఇప్పుడు మనది ప్రత్యేక రాష్ట్రం.. తెలంగాణ పండుగ అంటే ఇప్పుడు దేశం పండుగ.. ఆ సంస్కృతిని మనం కాపాడుకోవాలి. కాగా నేడు విదేశాల నుంచి హైదరాబాద్ కు కల్వకుంట్ల కవిత రానున్నారు. తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో విదేశాల్లో నిర్వహించిన బతుకమ్మ సంబురాల్లో పాల్గొన్న కల్వకుంట్ల కవిత గారు మంగళవారం హైదరాబాద్ కు చేరుకోనున్నారు. ఉదయం శంషాబాద్ ఎయిర్ పోర్టుకు చేరుకుంటారు. ఈనెల 25న హర్యానాలోని రోహ్తక్ లో మాజీ ఉప ప్రధాని దేవిలాల్ గారి 112వ జయంత్యుత్సవంలో పాల్గొన్న కవిత గారు అదే రోజు ఢిల్లీ నుంచి ఖతార్ కు వెళ్లారు. ఖతార్ రాజధాని దోహా, మల్టా, లండన్‌లో నిర్వహించిన బతుకమ్మ సంబురాల్లో పాల్గొన్నారు.



# గిన్నిస్ రికార్డులో బతుకమ్మ

● 2 గిన్నిస్ వరల్డ్ బుక్ రికార్డులు కైవసం ● 63 అడుగుల భారీ బతుకమ్మగా గిన్నిస్ రికార్డు నమోదు
● భారీ బతుకమ్మ చుట్టూ ఆడిపాడిన 1354 మంది మహిళలు

హైదరాబాద్: తెలంగాణ రాష్ట్రానికే ప్రత్యేకమైన బతుకమ్మ కీర్తి విశ్వవ్యాప్తమైంది. ప్రపంచంలో ప్రసిద్ధి గాంచిన గిన్నిస్ రికార్డ్‌ను సాధించింది. హైదరాబాద్లోని సరూర్‌నగర్ మైదానంలో నిర్వహించిన బతుకమ్మ కార్యక్రమం 2 గిన్నిస్ వరల్డ్ రికార్డులు సాధించింది. అతి పెద్ద జానపద నృత్యంగా, అతిపెద్ద బతుకమ్మగా ఈ రికార్డు సృష్టించింది. గిన్నిస్ రికార్డు సాధనే లక్ష్యంగా సరూర్‌నగర్ స్టేడియంలో బతుకమ్మ కార్యక్రమం నిర్వహించారు. 63 అడుగుల ఎత్తయిన భారీ బతుకమ్మ ఏర్పాటు చేశారు. ఒకేసారి 1354 మంది మహిళలతో బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. భారీ బతుకమ్మ చుట్టూ మహిళలు లయబద్ధంగా ఆడారు. తీరొక్క పూలతో పూలతో పేర్చిన భారీ బతుకమ్మ చుట్టూ మహిళలందరు ఆడిపాడారు. మంత్రి సీతక్క బతుకమ్మపాట పాడి అలరించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు సీతక్క, జూపల్లి కృష్ణారావు, హైదరాబాద్ మేయర్ గద్వాల విజయలక్ష్మితదితరులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఆడబిడ్డలు అందరి జీవితాల్లో వెలుగులు నిండాలి : మంత్రి జూపల్లి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ బతుకమ్మ ఖ్యాతిని ప్రపంచానికి చాటామని అన్నారు. బతుకమ్మ అంటే విమలక్క, విమలక్క అంటే బతుకమ్మ అని కొనియాడారు. గిన్నీస్ బుక్ రికార్డ్ కోసం కృషి చేసిన ప్రతి ఒక్కరికి ఆయన అభినందనలు తెలిపారు. ఆడబిడ్డలు అందరి జీవితాల్లో వెలుగులు నిండాలని కోరారు. "బతుకమ్మ ఖ్యాతిని ప్రపంచానికి చాటాం. బతుకమ్మ అంటే విమలక్క. విమలక్క అంటే బతుకమ్మ. గిన్నీస్ బుక్ రికార్డ్ కోసం కృషి చేసిన ప్రతి ఒక్కరికి అభినందనలు. ఆడబిడ్డలు అందరి జీవితాల్లో వెలుగులు నిండాలి." అని మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. రెండు నెలల కృషితో కార్యక్రమం విజయవంతం : మంత్రి సీతక్క మాట్లాడుతూ గల్లి నుంచి గ్లోబల్ వరకు ఏదైనా సాధిస్తామని మహిళలు చాటారని అన్నారు. మహిళలు ఏ రంగంలోనైనా ముందడుగు వేస్తారని, రెండు నెలల కృషితో కార్యక్రమం విజయవంతమని వెల్లడించారు."గల్లి నుంచి గ్లోబల్ వరకు ఏదైనా సాధిస్తామని మహిళలు చాటారు. మహిళలు ఏ రంగంలోనైనా ముందడుగు వేస్తారు. రెండు నెలల కృషితో కార్యక్రమం విజయవంతం." అని , మంత్రిసీతక్క అన్నారు. 'బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో' అంటూ ఆడిపాడుతున్న మహిళలు : తెలంగాణ రాష్ట్ర సంస్కృతికి అద్దంపట్టే బతుకమ్మ వేడుకలు రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా జరుగుతున్నాయి. చివరి రోజు సద్దుల బతుకమ్మ సందర్భంగా మహిళలంతా ఒక్కచోట చేరి ఆడిపాడుతూ సంబరాలు చేసుకుంటున్నారు. తీరొక్క పూలతో భక్తిశ్రద్ధలతో బతుకమ్మను పేర్చారు. బతుకమ్మ వేడుకలతో హైదరాబాద్‌లోని ట్యాంక్‌బండ్, సరూర్‌నగర్ పరిసరాలు వెలుగులీనుతున్నాయి. వందలాది మంది మహిళలు 'బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో' అంటూ ఆడిపాడుతున్నారు. హనుమకొండ, ఖమ్మం, నిజామాబాద్, వరంగల్, కరీంనగర్, తదితర ప్రాంతాల్లో మహిళలంతా సంప్రదాయ దుస్తుల్లో బతుకమ్మ ఆడుతున్నారు.

## మావోయిస్టులతో చర్చలు జరపాలని డిమాండ్.. అమిత్ షా వ్యాఖ్యలు తప్పుబట్టిన సీపీఐ మాజీ ఎంఎల్ఏ చాడ



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : మావోయిస్టులతో చర్చలు లేవు వారి అంతం చూస్తామని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలు దుర్మార్గంగా, నియంతృత్వంగా ఉన్నాయని సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు, మాజీ శాసన సభ్యులు చాడ వెంకట్ రెడ్డి అన్నారు. మావోయిస్టులతో చర్చలు జరిపి ఆపరేషన్ కగారును వెంటనే నిలిపివేయాలని ఆయన డిమాండ్ చేశారు. అమిత్ షా వ్యాఖ్యల పట్ల అభ్యంతర వ్యక్తం చేస్తూ దేశంలో ప్రజాస్వామ్యం ఉన్నదా అని ఆయన ప్రశ్నించారు. మావోయిస్టులు కానీ, కమ్యూనిస్టులు కానీ అంతరాలు లేని సమాజం, సంపద అందరికీ చెందాలని కోరుకుంటాయని, దేశ స్వాతంత్ర ఉద్యమం కూడా భూమికోసం భుక్తి కోసం స్వేచ్ఛ కోసం పోరాటం జరిగిందన్నారు. స్వాతంత్రం సిద్ధించి 78 సంవత్సరాలలో లక్షల కోట్లకు అంబానీ అదాని లాంటివారు పరిగెడుతున్నా తిండి లేక భిక్షాటన చేస్తున్న ప్రజలు చాలామంది ఉన్నారని ఉన్నారు. బిజెపి ఎన్ డి ఏ ప్రభుత్వం అధికారులకు వచ్చిన తర్వాత దేశంలో అంతరాలు మరింత పెరిగాయని, నిరుద్యోగం పెరిగిందని అన్నారు. అమిత్ షా ఆపరేషన్ కగారు పేరుతో నక్సలైట్లను చంపడం పట్ల ప్రజలు, ప్రజాస్వామ్య వాదులు, ప్రగతిశీల శక్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.



# బీసీ రిజర్వేషన్ల చట్టాన్ని ఆమోదించడానికి గవర్నర్‌ను ఒప్పించండి

● అసెంబ్లీలో బిల్లు, చట్టం, చేసినప్పుడు మద్దతు ఇచ్చిన బిజెపి పార్టీ, బీసీ రిజర్వేషన్లకు రాజ్యాంగ భద్రత కల్పించే బాధ్యత తీసుకోవాలి ● తక్షణమే బిజెపి ప్రతినిధుల బృందం రాష్ట్ర గవర్నర్‌తో భేటీ కావాలి
● బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావును కోరిన జాజుల శ్రీనివాస్ గౌడ్ బృందం

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో బీసీ రిజర్వేషన్లు 42 శాతం పెంచుతు రాష్ట్ర ప్రభుత్వం చేసిన చట్టాన్ని రాష్ట్ర గవర్నర్ కు పంపి నెల రోజులు గడుస్తున్నప్పటికీ నేటి వరకు ఆమోదించడం లేదని దీని వలన బీసీ రిజర్వేషన్లలకు రిజర్వేషన్ వ్యతిరేకుల మూలంగా నష్టం జరిగే ప్రమాదం ఉందని నష్టం జరగకుండా ఉండాలంటే రాష్ట్ర గవర్నర్ బీసీ రిజర్వేషన్ల బిల్లును ఆమోదించడానికి బిజెపి పార్టీ తరపున జోక్యం చేసుకొని తక్షణమే రాష్ట్ర గవర్నర్ తో బిజెపి ప్రతినిధుల బృందం భేటీ కావాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రామచంద్రరావుకు విజ్ఞప్తి చేశారు. నేడు హైదరాబాదులోని బిజెపి రాష్ట్ర కార్యాలయంలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలోని బిసి ప్రతి బృందం రాష్ట్ర అధ్యక్షుడు ఎన్ రామచంద్ర రావు గారితో భేటీ అయ్యారు ఈ సందర్భంగా బీసీ రిజర్వేషన్లు ఆమోదించేలా రాష్ట్ర గవర్నర్తో కలిసి ఒత్తిడి తీసుకురావాలని జాజుల శ్రీనివాస్ గౌడ్ ప్రతినిధి బృందం వినతి పత్రాన్ని ఆయనకు అందజేశారు.

మొదటగా జాజుల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్లు పెంచడానికి రాష్ట్ర అసెంబ్లీలో చేసిన బిల్లుకు అదేవిధంగా ఇదే అసెంబ్లీలో చేసిన చట్టానికి బిజెపి పార్టీ భేషరతుగా మద్దతు ఇచ్చినందుకు పార్టీకి ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు ఇదే సమయంలో రాష్ట్ర అసెంబ్లీలో చేసిన చట్టం గత నెల రోజులుగా రాష్ట్ర గవర్నర్ కార్యాలయంలో ఆమోదం పొందకుండా ఉన్నదని అసెంబ్లీలో చేసిన చట్టానికి గవర్నర్ ఆమోదం తెలిపితే బీసీ రిజర్వేషన్ల చట్టానికి రాజ్యాంగ బద్ధత దొరుకుతుందని, బీసీ రిజర్వేషన్లకు రాజ్యాంగ పద్ధతి కోసం బిజెపి పార్టీ తరపున ప్రతినిధుల బృందంతో గవర్నర్ గారిని తక్షణమే కలిసి గవర్నర్ పై ఒత్తిడి పెంచి బీసీ రిజర్వేషన్లకు వారు ఆమోదం తెలిపేలా బిజెపి పార్టీ బీసీల పక్షాన కృషి చేయాలని ఆయన కోరారు. ఇటీవల బీసీ రిజర్వేషన్లు పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ 9 ని విడుదల చేసిందని, ఈ జీవోను సవాల్ చేస్తూ రెడ్డి జాగృతికి చెందిన కొంతమంది వ్యక్తులు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారని హైకోర్టులో బీసీ రిజర్వేషన్ల కేసు విచారణ సందర్భంగా గవర్నర్ ఆమోదం లేకుండా జీవో నెంబర్ 9 ఎలా విడుదల చేశారని కోర్టు ప్రభుత్వాన్ని ప్రశ్నించింది అని, శాసనసభ మరియు శాసనమండలి ఏకగ్రీవంగా ఆమోదించి చట్టం చేసిన దానిని తాము గౌరవిస్తామని కానీ అదే సమయంలో ఈ చట్టానికి సంపూర్ణత ఉండాలంటే గవర్నర్ ఆమోదం తప్పనిసరిగా ఉండాలి కదా అంటూ సుప్రీంకోర్టు వాక్యానిచ్చిందని, దీనిని బట్టి గవర్నర్ ఆమోదం తప్పనిసరిగా ఉండాల్సిన అవశ్యకత ఏర్పడిందన్నారు.ఇంకొక వైపు బీసీ రిజర్వేషన్లను తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చి రాజ్యాంగ రక్షణ కల్పించాలని కేంద్ర ప్రభుత్వాన్ని బీసీ సమాజం డిమాండ్ చేసిన సందర్భంగా బిజెపి పార్టీ తరపున గతంలో మాట్లాడుతూ తొమ్మిదవ షెడ్యూలు అవసరం లేదని గత ప్రభుత్వం చేసిన 285 పంచాయతీరాజ్ చట్టాన్ని సవరించి బీసీ రిజర్వేషన్లు పెంచుకునే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి ఉన్నదని ఈ విధంగా చేస్తే బిజెపి పార్టీ నుండి తమ బాధ్యత తీసుకొని రిజర్వేషన్లు అమలు జరిగేలా కృషి చేస్తామని హామీ ఇచ్చిన సంగతి ఈ సందర్భంగా జాజుల శ్రీనివాస్ గౌడ్ రామచంద్రరావుకు గుర్తు చేశారు. బిజెపి బీసీల పక్షాన నిలబడి బీసీ రిజర్వేషన్ల బిల్లు త్వరగా రాజభవన్ ఆమోదించేలా చర్యలు తీసుకోవాలని శ్రీనివాస్ గౌడ్ కోరారు.

బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రామచంద్రరావు మాట్లాడుతూ.. బీసీ రిజర్వేషన్లకు తాము వ్యతిరేకం కాదని జాతీయ స్థాయిలో పరిస్థితుల దృశ్య 9వ షెడ్యూల్లో ఆమోదించేది లేదని గతంలో చెప్పామని కానీ పంచాయతీరాజ్ చట్టాన్ని సవరించి రాష్ట్ర ప్రభుత్వమే బీసీ రిజర్వేషన్లు పెంచుతున్నందున తమ పార్టీ నుండి రెండు మార్లు బీసీ బిల్లుకు సంపూర్ణ మద్దతు తెలియజేశామని ఆయన తెలివి తెలిపారు బీసీ సంఘాలు ఇచ్చిన వినతిని రాష్ట్ర పార్టీ కోర్ కమిటీలో చర్చించి సానుకూల నిర్ణయం తీసుకొని గవర్నర్ ను కలిసే ప్రయత్నం చేస్తామని బీసీ రిజర్వేషన్ల చట్టం అమలు జరగడానికి తమ పార్టీ తరపున కృషి చేస్తామని బీసీ ప్రెసిడెంట్ బృందానికి ఆయన హామీ ఇచ్చారు. రామచంద్రరావును కలిసిన ప్రతినిధి బృందంలో బీసీ కుల సంఘాల జేఏసీ చైర్మన్ కుందారం గణేష్ చారి, బీసీ విద్యావంతుల వేదిక రాష్ట్ర కన్వీనర్ ప్రొఫెసర్ సంఘని మల్లేశ్వర్, బీసీ సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర కార్యనిర్వాక అధ్యక్షులు కుల్కచర్ల శ్రీనివాస్ ముదిరాజ్, బీసీ విద్యార్థి సంఘం జాతీయ అధ్యక్షులు తాటికొండ విక్రమ్ గౌడ్, బీసీ యువజన సంఘం జాతీయ అధ్యక్షులు కనకాల శ్యాం కుర్మా, సగర ఉప్పర సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సగర, విశ్వబ్రాహ్మణ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కవుల జగన్నాథం, బీసీ నేతలు భూదాని సదానందం,వెంకటేష్ గౌడ్, గూడూరు భాస్కర్ ఇంద్రమ్ రజక, గుంటి మహేష్, బండి రాజు, తదితరులు ఉన్నారు.

# టీ టీడీపీ మహిళల బతుకమ్మ వేడుకలు

**ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్‌లో ఆట పాటలతో నిర్వహణ**



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : తెలంగాణ తెలుగుదేశం పార్టీ తెలుగు మహిళల ఆధ్వర్యంలో "బతుకమ్మ" వేడుకలను ఘనంగా నిర్వహించారు. సోమవారం ఎన్టీఆర్ భవన్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని బతుకమ్మ పాటలను పాడి, ఆడారు. బతుకమ్మ వేడుకలు తెలంగాణ ప్రజల ఆధ్యాత్మిక సమిష్టి చైతన్యానికి ప్రతీక. నవ చైతన్యంతో జీవనాన్ని అనుగ్రహించే ప్రాణ శక్తి బతుకమ్మ. పుష్పాలతో దైవాన్ని ఆరాధించడం పరిపాటి. అయితే, ఆ పూల అమరికనే దైవస్వరూపంగా భావించి పూజించడమే బతుకమ్మ విశిష్టత. సమస్త ప్రకృతికి సూచికగా పూల దొంతరలను పేర్చి నవరాత్రుల్లో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బతుకమ్మను ఆట, పాటలతో ఆరాధిస్తారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న తెలుగుదేశం పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యులు, జాతీయ ప్రధాన కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు మాట్లాడుతూ... బతుకమ్మ పండుగ సందర్భంగా మహిళలందరూ ఐక్యంగా ఉండి పండగను జరుపుతారని అన్నారు. బతుకమ్మ అంటే మనము బ్రతకాలి.. ఇతరులను బ్రతికేవిధంగా చూడాలి. ఎన్‌టిఆర్, చంద్రబాబు మహిళలకు ఆర్థికంగా, రాజకీయంగా ప్రాధాన్యత కల్పించారని అన్నారు. దీని వల్లనే శాసనసభలలో, లోక్‌సభలలో మహిళలకు ప్రాధాన్యత పెరిగిందని అన్నారు. ఎన్‌టిఆర్ పేరుమీద నారా భువనేశ్వరి గారు ట్రస్ట్‌ను సమర్థవంతంగా నడుపుతున్నారని అన్నారు. ల్యాండ్ పర్చేజింగ్ స్కీం కింద చంద్రబాబు గారు భూములు లేని పేదలకు భూములను పంచి ఇచ్చారని గ్రామాలలోని ప్రజలు చెబుతున్నారని అన్నారు. బతుకమ్మ సందర్భంగా ప్రజలందరికీ ముఖ్యంగా మహిళా సోదరీమణులందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తున్నామని అన్నారు. రాష్ట్ర పార్టీ మాజీ ఉపాధ్యక్షురాలు, మాజీ ఎమ్మెల్యే, కాట్రగడ్డ ప్రసూన మాట్లాడుతూ... రోజుకొక అవతార రూపంలో అమ్మవారిని పూలతో పూజించడమే బతుకమ్మ పండగ ప్రత్యేకత అని అన్నారు. ఆర్థిక తారతమ్యాలు లేకపోవడం ఈ బతుకమ్మ పండగ ప్రత్యేకతలలో ఒకటి అని అన్నారు. ప్రజలందరూ సకల సంపదలతో ఉండాలని కోరుకుంటున్నామని అన్నారు. రాష్ట్ర పార్టీ మాజీ ఉపాధ్యక్షురాలు, నందమూరి సుహాసిని మాట్లాడుతూ... బతుకమ్మ పండగ సందర్భంగా ప్రజలందరికీ ముఖ్యంగా మహిళలకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ జాతీయ పార్టీ క్రమశిక్షణ కమిటీ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు, జాతీయ పార్టీ అధికార ప్రతినిధి తిరునగరి జ్యోత్స్న, రాష్ట్ర పార్టీ మాజీ ప్రధాన కార్యదర్శి అజ్మీరా రాజునాయక్, రాష్ట్ర నాయకులు శ్రీనివాసా నాయుడు, సంధ్యపోగు రాజశేఖర్, జలమోని రవీందర్, జనగామ నర్సింగ్‌రావు, పోలంపల్లి అశోక్, శ్రీపతి సతీష్, కె. గోపి, రత్నాకర్‌రావు, ఎబిఆర్ మోహన్‌రావు, రాఘవులు, మండవ వెంకటేష్‌గౌడ్, పి.చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

సూర్య
హైదరాబాద్
మంగళవారం
30 సెప్టెంబర్ 2025





## భారత్ కు క్రికెట్ కిరీటం!

ఆసియా కప్ 2025 ఫైనల్ లో చిరకాల ప్రత్యర్థి పాకిస్తాన్పై భారత క్రికెట్ జట్టు సాధించిన ఘన విజయం యావత్ దేశానికే ద్విగుణీకృత ఆనందాన్నిచ్చింది. దుబాయ్ ఇంటర్నేషనల్ స్టేడియం వేదికగా జరిగిన ఈ ఫైనల్ పోరులో భారత్ 5 వికెట్ల తేడాతో తిరుగులేని విజయాన్ని నమోదు చేసి, ఆసియా కప్ టైటిల్ ను సగర్వంగా ముద్దాడింది. ఈ టోర్నీలో భారత యువ ఆటగాళ్ల సమష్టి కృషి, వ్యూహాత్మక ప్రదర్శన, అద్భుతమైన క్రీడాస్ఫూర్తి టీమ్ ఇండియాను ఛాంపియన్గా నిలబెట్టింది. టాస్ గెలిచిన కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ ముందుగా బౌలింగ్ ఎంచుకోగా, భారత బౌలర్లు అతడి నిర్ణయాన్ని నూటికి నూరు శాతం సమర్థించారు. ముఖ్యంగా, స్పిన్ మాంత్రికుడు కుల్దీప్ యాదవ్ తన మాయాజాలంతో కీలక వికెట్లు తీసి పాక్ బ్యాటింగ్ను కుప్పకూల్చగా, పేసర్లు జస్ప్రీత్ బుమ్రా మరియు అర్షదీప్ సింగ్ పదునైన బంతులతో నిరంతరం ఒత్తిడి పెంచారు. ఈ ధాటికి పాకిస్తాన్ జట్టు స్వల్ప స్కోరు 146 పరుగులకే ఆలౌట్ అయ్యింది.

స్వల్ప లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో, ఓపెనర్ల వికెట్లు త్వరగా కోల్పోయిన కష్ట సమయంలో, హైదరాబాద్కు చెందిన యువ సంచలనం నెంబోరి తిలక్ వర్మ (నెంబోరి ఠాకూర్ తిలక్ వర్మ) రంగంలోకి దిగాడు. కేవలం 23 ఏళ్ల వయసులోనే, అతను ఈ అత్యంత కీలకమైన మ్యాచ్లో అద్భుతమైన సంయమనంతో మరియు ప్రశాంతమైన ఆటతీరుతో ఆడాడు. ఒకవైపు వికెట్లు పడుతున్నా, ఒత్తిడికి లొంగకుండా, తెలివిగా స్ట్రైక్ రొటేట్ చేస్తూ, సరైన సమయంలో బౌండరీలు సాధిస్తూ, జట్టును విజయపథంలో నడిపించాడు. తన బ్యాటింగ్తో జట్టుకు వెన్నుదన్నుగా నిలిచాడు. ఇన్నింగ్స్ చివర్లో, భారత్కు విజయం కోసం పరుగులు అవసరమైన సమయంలో, పాక్ పేసర్ హారీస్ రవూఫ్ బౌలింగ్లో తిలక్ వర్మ కొట్టిన భారీ సిక్స్, భారత్ విజయాన్ని సుస్థిరం చేసింది. అజేయంగా 69 పరుగులు చేసిన తిలక్ వర్మ ప్రదర్శన, అతనిని భారత క్రికెట్ చరిత్రలో నిలిచేలా చేసింది. అతను చూపిన స్థిరత్వం, దూకుడు కలయిక అతనిని అత్యంత ప్రమాదకరమైన యువ బ్యాటర్లలో ఒకరిగా నిలబెట్టింది. ఈ టోర్నీలో నిలకడగా రాణించిన అభిషేక్ శర్మ 'ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్'గా నిలవడం భారత యువ ప్రతిభకు నిదర్శనం.

తిలక్ వర్మ క్రీడా ప్రస్థానం ఎంతో స్ఫూర్తిదాయకం. చిన్నతనంలో అతని తండ్రి నెంబోరి నాగరాజు ఒక ఎలక్ట్రీషియన్గా పనిచేసేవారు, ఆర్థికంగా ఎన్నో ఇబ్బందులు ఉన్నా, క్రికెట్ పై తిలక్ వర్మకున్న మక్కువను గమనించిన అతని తొలి కోచ్ సలీమ్ బయాష్, అతడి శిక్షణ ఖర్చులు, క్రీడా పరికరాల భారాన్ని తానే భుజాన వేసుకున్నారు. ఈ త్యాగాలే తిలక్ వర్మను ఈ రోజు ఈ స్థాయికి తీసుకొచ్చాయి. ఐపీఎల్ లో ముంబై ఇండియన్స్ తరఫున నిలకడగా రాణించడం ద్వారా అతను జాతీయ జట్టులోకి వచ్చాడు. అంతర్జాతీయ క్రికెట్ లో కూడా అరంగేట్రం చేసిన వెంటనే అద్భుత ప్రదర్శన చేసి, టీ20 ఫార్మాట్లో అత్యంత వేగంగా ఎదిగిన ఆటగాళ్లలో ఒకడిగా నిలిచాడు. ఆసియా కప్ 2025 ఫైనల్లో అతని మ్యాచ్ విన్నింగ్ ఇన్నింగ్స్, అతన్ని ప్రపంచ స్థాయిలో నిరూపించింది.

ఈ విజయం భారత క్రికెట్కు నూతన ఉత్సాహాన్ని ఇచ్చింది. దేశంలో క్రీడలను మరింత ప్రోత్సహించడానికి ప్రభుత్వాలు, క్రీడా సంస్థలు కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఆర్థిక స్థోమత లేక క్రీడల వైపు రాలేకపోతున్న ప్రతిభావంతులైన యువ క్రీడాకారులను గుర్తించి, వారికి శిక్షణ, పోషకాహారం మరియు అంతర్జాతీయ ప్రమాణాల క్రీడా పరికరాలు అందించడానికి ప్రత్యేక నిధి ఏర్పాటు చేయాలి. తల్లిదండ్రులకు ఆర్థిక భరోసా కల్పిస్తే, పిల్లలు ధైర్యంగా క్రీడలను కెరీర్గా ఎంచుకోగలుగుతారు. అంతకాక, చిన్నతనం నుంచే పాఠశాలలు, కళాశాలల్లో క్రీడలకు పాఠ్యప్రణాళికలో ప్రాధాన్యత ఇచ్చి, గ్రామీణ ప్రాంతాలలో క్రీడా సౌకర్యాలు అందుబాటులోకి తీసుకురావడం ద్వారా క్రీడా స్ఫూర్తి ని పెంపొందించాలి. క్రీడా స్ఫూర్తి దేశ సమైక్యతకు, ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి దోహదపడుతుంది. రాష్ట్రానికి గర్వకారణంగా నిలిచిన తిలక్ వర్మను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సముచితంగా గౌరవించి, ఘనంగా సన్మానం చేయాలి. జాతీయ స్థాయిలో రాణించినందుకు గాను అతడికి మెరుగైన శిక్షణ మరియు అత్యాధునిక క్రీడా సౌకర్యాల కోసం తగినంత ఆర్థిక మద్దతు ప్రకటించడం ద్వారా, రాష్ట్ర యువతకు తిలక్ వర్మ ఒక గొప్ప స్ఫూర్తిగా నిలుస్తాడు. భారత జట్టు సాధించిన ఈ ఆసియా కప్ విజయం.. దేశ క్రీడా ప్రస్థానంలో ఒక మైలురాయి. ఈ విజయోత్సాహంతోనే రాబోయే అంతర్జాతీయ టోర్నీల్లోనూ భారత్ సత్తా చాటాలని ఆశిద్దాం.

ఈ విజయం భారత క్రికెట్కు నూతన ఉత్సాహాన్నిచ్చినా, క్రీడలకు మద్దతు విషయంలో ఇతర దేశాలతో పోలిస్తే భారత్ చాలా వెనుకబడి ఉంది అనేది చేదు నిజం. అమెరికా, చైనా, ఆస్ట్రేలియా, యూకే వంటి దేశాలు క్రీడాకారులకు మరియు క్రీడా మౌలిక సదుపాయాలకు భారీగా నిధులు కేటాయిస్తున్నాయి. ఉదాహరణకు, యూకే (యునైటెడ్ కింగ్డమ్) భారత్ కంటే తక్కువ జనాభా కలిగి ఉన్నప్పటికీ, రియో ఒలింపిక్స్కు ముందు క్రీడలపై భారత్ ఖర్చు చేసిన దానికంటే మూడు రెట్లు ఎక్కువ ఖర్చు చేసింది, దాని ఫలితంగా ఎక్కువ పతకాలను సాధించింది. ఈ అభివృద్ధి చెందిన దేశాలు క్రీడాకారులను చిన్నతనం నుంచే ప్రభుత్వ మరియు ప్రైవేట్ భాగస్వామ్యంతో దీర్ఘకాలిక శిక్షణ మరియు ఆర్థిక భద్రతను అందిస్తున్నాయి. చాలా దేశాల్లో, ఒలింపిక్స్కు అర్హత సాధించిన క్రీడాకారులకు కూడా నెలవారీ భత్యం, ప్రభుత్వ ఉద్యోగాలు, అత్యుత్తమ కోచింగ్, అంతర్జాతీయ పోటీల అనుభవం, అత్యాధునిక క్రీడా విజ్ఞాన మద్దతు నిరంతరంగా లభిస్తుంది. కానీ భారత్లో, క్రీడా బడ్జెట్ తక్కువగా ఉండటం మరియు ఆ నిధులు కూడా సమర్థవంతంగా వినియోగం కాకపోవడం ఒక పెద్ద సమస్య. క్రికెట్కు దక్కుతున్న ప్రాధాన్యత మిగిలిన క్రీడలకు దక్కక, ప్రతిభ ఉన్నా ఆర్థిక స్థోమత లేక ఎంతోమంది యువత క్రీడారంగాన్ని వీడుతున్నారు.

భారత్ కూడా అంతర్జాతీయ స్థాయిలో మెరుగైన ప్రదర్శన చేయాలంటే, కొత్త విధానాలను తప్పనిసరిగా అనుసరించాలి. మొదటగా, క్రీడాకారుల ఆర్థిక భద్రత పట్ల ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహించాలి. ఆర్థిక స్థోమత లేక క్రీడల వైపు రాలేకపోతున్న ప్రతిభావంతులైన యువ క్రీడాకారులను గుర్తించి, వారికి శిక్షణ, పోషకాహారం మరియు అంతర్జాతీయ ప్రమాణాల క్రీడా పరికరాలు అందించడానికి ప్రత్యేక నిధి ఏర్పాటు చేసి, ప్రైవేట్ సంస్థల సహకారం తీసుకోవాలి. వారికి చిన్నవయసు నుంచే నెలవారీ భత్యం అందించాలి. అలాగే, వారికి ప్రభుత్వ ఉద్యోగాల్లో ప్రత్యేక కోటా కల్పించాలి. రెండోది, మౌలిక సదుపాయాల అభివృద్ధి చేయాలి. మెరుగైన శిక్షణ మరియు అత్యాధునిక క్రీడా సదుపాయాలు గ్రామీణ ప్రాంతాలలో కూడా అందుబాటులో ఉండేలా చూడాలి. అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన క్రీడా విజ్ఞాన కేంద్రాలను ఏర్పాటు చేయాలి. మూడోది, పాఠశాలలు, కళాశాలల్లో క్రీడలకు పాఠ్యప్రణాళికలో ప్రాధాన్యత ఇచ్చి, అన్ని క్రీడల్లోనూ యువత పాల్గొనేలా క్రీడా సంస్కృతిని పెంపొందించాలి. క్రీడా స్ఫూర్తి దేశ సమైక్యతకు, ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి దోహదపడుతుంది. రాష్ట్రానికి గర్వకారణంగా నిలిచిన తిలక్ వర్మను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సముచితంగా గౌరవించి, ఘనంగా సన్మానం చేసి, మెరుగైన శిక్షణ మరియు అత్యాధునిక క్రీడా సౌకర్యాల కోసం తగినంత ఆర్థిక మద్దతు ప్రకటించడం ద్వారా రాష్ట్ర యువతకు తిలక్ వర్మ ఒక గొప్ప స్ఫూర్తిగా నిలుస్తాడు. ఈ విజయోత్సాహంతోనే రాబోయే అంతర్జాతీయ టోర్నీల్లోనూ భారత్ సత్తా చాటి, మరిన్ని విజయాలను సాధించాలని ఆశిద్దాం.

# రాజకీయ సంస్కరణలు రావాలి!

● కరూర్ లో తొక్కిసలాట పార్టీలకు గుణపాఠం కావాలి ● సమయపాలన లోపంతోనే ఘటన జరిగిందంటున్న పార్టీలు ● ఇతర రాజకీయ పార్టీల నేతలు ఇప్పటికైనా అప్రమత్తం గా ఉండాలి ● సభలకు ప్రచారం ఎంత ముఖ్యమో... నిర్దిష్ట జాగ్రత్తలూ తీసుకోవాలి ● సభల నిర్వహణలో తక్షణ సంస్కరణల అవసరాన్ని గుర్తించాల్సిందే ● ఇప్పటికే విదేశాల్లో ఎంతో సమర్థవంతంగా రాజకీయ సమావేశాలు ● ఆ బాటలో మన పార్టీలు పయనించాల్సిన అవసరం ఎంతైనా ఉంది



తేజస్విని
హైదరాబాద్

తమిళనాడులోని కరూర్లో ఇటీవల జరిగిన రాజకీయ బహిరంగ సభలో చోటు చేసుకున్న తొక్కిసలాట ఘటన దేశాన్ని తీవ్ర విషాదంలో ముంచెత్తింది. సినీ నటుడు-రాజకీయ నాయకుడు విజయ్ సభకు భారీగా జనం తరలిరావడం, సమయపాలన లోపం, నిర్వాహకుల వైఫల్యం, సరైన జన నియంత్రణ (క్రౌడ్ కంట్రోల్) లేకపోవడం వంటి కారణాల వల్ల దాదాపు 40 మంది అమాయక ప్రజలు ప్రాణాలు కోల్పోయారు. మృతుల్లో మహిళలు, చిన్న పిల్లలు కూడా ఉండటం ఈ ఘటన విషాదాన్ని మరింత పెంచింది. ఈ దుర్ఘటన మన రాజకీయ సభల నిర్వహణలో తక్షణ సంస్కరణల అవసరాన్ని నొక్కి చెబుతోంది. కరూర్ లో జరిగిన తొక్కిసలాట ఒక్కటే కాదుబీ దక్షిణాది రాష్ట్రాల్లో రాజకీయ నాయకులు లేదా ప్రజాకర్షక కార్యక్రమాలు నిర్వహించిన సందర్భాల్లో గతంలో కూడా ఇలాంటి ప్రాణ నష్టాలు జరిగాయి. ఈ సంఘటనలు జన నియంత్రణ మరియు భద్రతా నిర్వహణ విషయంలో మనం ఎంత వెనుకబడి ఉన్నామో స్పష్టం చేస్తున్నాయి. మనం ఏ త్రేతాయుగంలోనో,ద్వాపర యుగంలోనో లేము. ఎంతో వేగంగా క్వాంటం కంప్యూటింగ్, డిజిటల్ ప్రపంచం వేగంగా పరిగెడుతున్న కాలంలో ఉన్నాం. ఇప్పటికే విదేశాల్లో రాజకీయ సమావేశాలు ఎంతో సమర్థవంతంగా జరుగుతాయి. ఇప్పటికైనా ఆ దేశాల నమూనాలను అనుసరించి రాజకీయ సంస్కరణలు తీసుకురావాల్సిన అవసరముంది .లేకపోతే ఈ ప్రాణాలు పోవడం అనేది ఒక సహజ అంశంగా మారిపోతుంది.



**పుష్కరాల తొక్కిసలాట (2015):**
ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విభజన తర్వాత ఆంధ్రప్రదేశ్లో జరిగిన గోదావరి మహా పుష్కరాల సమయంలో, రాజమండ్రి పుష్కర ఘాట్ వద్ద తొక్కిసలాట జరిగింది. అప్పటి ముఖ్యమంత్రి ఎన్. చంద్రబాబు నాయుడు ఘాట్కు చేరుకోవడం, ఆ ప్రాంతంలో జనం ఒక్కసారిగా గుమిగూడటం వంటి కారణాల వల్ల దాదాపు 29 మంది భక్తులు ప్రాణాలు కోల్పోయారు. మతపరమైన కార్యక్రమం అయినప్పటికీ, వీఐపీల రాక, నిర్వహణ లోపాల కారణంగా ఈ దుర్ఘటన చోటు చేసుకుంది.



**పవన్ కళ్యాణ్ సభలు:**
జనసేన పార్టీ అధినేత, నటుడు పవన్ కళ్యాణ్ నిర్వహించిన కొన్ని బహిరంగ సభల్లో కూడా అదుపు తప్పిన జన సమూహాలు ప్రమాదాలకు కారణమయ్యాయి. ఆయన సభలకు వచ్చే అభిమానుల తాకిడి ఎక్కువగా ఉండటంతో, కొన్నిచోట్ల తొక్కిసలాటలు, తోపులాటలు జరిగి అభిమానులు గాయపడ్డారు. ముఖ్యంగా, ఆయన సినీ గ్లామర్తో పాటు రాజకీయ ప్రసంగాలను చూడటానికి వచ్చిన జనాన్ని నిర్వహించడంలో లోపాలు స్పష్టంగా కనిపించాయి. ఈ ఘటనలన్నీ ఒకే సత్యాన్ని నొక్కి చెబుతున్నాయి: రాజకీయ నాయకుల వ్యక్తిగత ఆకర్షణ మరియు నియంత్రణ లేని బహిరంగ సభలు కలిసినప్పుడు, అది ప్రజల ప్రాణాలకు పెను ప్రమాదంగా మారుతుంది. అందుకే, కరూర్, పుష్కరాలు వంటి విషాదాలు పునరావృతం కాకుండా ఉండాలంటే, మనం చర్చించుకున్న రాజకీయ సంస్కరణలను ఆలస్యం చేయకుండా అమలు చేయాలి.

**1)విదేశీ రాజకీయ విధానాలను అనుసరించాలి :** కరూర్ లాంటి తొక్కిసలాట విషాదాలను నివారించడానికి, భారతదేశంలో రాజకీయ సమావేశాల నిర్వహణ విధానం పూర్తిగా మారాలి. అభివృద్ధి చెందిన పాశ్చాత్య దేశాలలో (ఉదాహరణకు, అమెరికా, యూకే వంటి దేశాలలో) రాజకీయ నాయకులు ప్రజలను ఉద్దేశించి మాట్లాడే విధానాన్ని మనం అనుసరించాలి. వారు బహిరంగ రహదారులపైన, ట్రాఫిక్కు అంతరాయం కలిగించే ప్రాంతాలలో సభలు పెట్టడానికి బదులు, సురక్షితమైన, నియంత్రిత వేదికలను ఉపయోగిస్తారు.

**పాశ్చాత్య దేశాలలో పెద్ద రాజకీయ సమావేశాలు ముఖ్యంగా మూడు రకాల వేదికలలో జరుగుతాయి:**

**ఎ. ఇండోర్ ఆడిటోరియంలు, కన్వెన్షన్ సెంటర్లు:** ఈ వేదికలు సభలను అత్యంత సురక్షితంగా నిర్వహించడానికి అనువుగా ఉంటాయి. నియంత్రిత సంఖ్య: ఆడిటోరియం లేదా కన్వెన్షన్ సెంటర్ ఎంత మందిని పట్టగలదో, అంత మందికి మాత్రమే ప్రవేశం కల్పిస్తారు. ఇది తొక్కిసలాట జరగకుండా ఉండేందుకు ప్రాథమిక భద్రతా నియమం.

**ముందస్తు రిజిస్ట్రేషన్ :** చాలా సమావేశాలకు అభిమానులు/కార్యకర్తలు ఆన్లైన్లో ఉచితంగా లేదా నామమాత్రపు రుసుముతో టికెట్లు లేదా ప్రవేశ పాస్ల కోసం ముందుగా నమోదు చేసుకోవాలి. దీంతో జనసమూహాన్ని కచ్చితంగా అంచనా వేయవచ్చు.

**స్పష్టమైన భద్రతా ప్రణాళిక:** ప్రవేశ ద్వారాలు (ఎంట్రీ పాయింట్స్), నిష్క్రమణ మార్గాలు (ఎగ్జిట్ పాయింట్స్), అత్యవసర మార్గాలు (ఎమర్జెన్సీ ఎగ్జిట్స్) చాలా స్పష్టంగా, వేరువేరుగా ఉంటాయి. లోపల కూర్చోవడానికి లేదా నిలబడటానికి తగినంత స్థలం ఉంటుంది.

**సౌకర్యాలు:** ఇండోర్ వేదికలు కావడంతో ఏసీ లేదా వెంటిలేషన్, పరిశుభ్రమైన టాయిలెట్లు, తాగునీరు, మరియు పూర్తి స్థాయి వైద్య సదుపాయాలు (ఫస్ట్ ఎయిడ్) అందుబాటులో ఉంటాయి. ప్రజలు ఎండ, వానల బారి నుండి రక్షించబడతారు.

**బి. క్రీడా మైదానాలు /స్టేడియంలు :** నాయకులకు ఎక్కువ మంది జనాన్ని చూపించాల్సిన అవసరం వచ్చినప్పుడు, క్రీడా మైదానాలను లేదా ఇండోర్ స్టేడియంలను ఉపయోగిస్తారు.

**భారీ జనానికి భద్రత:** క్రీడా వేదికలు సహజంగానే లక్షల మందిని సులభంగా నిర్వహించగలిగే విధంగా, శక్తివంతమైన నిర్మాణంతో నిర్మితమై ఉంటాయి. చుట్టూ బారికేడ్లు, కంచెలు ఉండటం వలన జనం అదుపు తప్పే అవకాశం తక్కువ.

**సులభ నిష్క్రమణ**: ఈ వేదికలకు సాధారణంగా ఎక్కువ సంఖ్యలో మరియు పెద్ద ద్వారాలు (గేట్స్) ఉంటాయి. ఏవైనా అవాంతరాలు ఏర్పడితే, ప్రజలు సురక్షితంగా, వేగంగా బయటకు వెళ్లడానికి వీలుంటుంది.

**ట్రాఫిక్ నియంత్రణ:** సభను స్టేడియం లోపల నిర్వహించడం వలన, బయటి రహదారులపై ఎటువంటి ట్రాఫిక్ సమస్యలు తలెత్తవు, అత్యవసర వాహనాల రాకపోకలకు ఆటంకం ఉండదు.

భారతదేశంలో, రాజకీయ సభలను 'శక్తి ప్రదర్శన' కోసమే రోడ్ల పైన, జనావాసాల మధ్యలో నిర్వహించడం ఆనవాయితీగా మారింది. ఈ పద్ధతి ప్రజల భద్రతను, ప్రజా జీవితాన్ని తీవ్రంగా ప్రమాదంలో పడేస్తోంది.

**నియంత్రణ లేని జనసమూహం:** బహిరంగ సభల్లో అనూహ్యంగా జనం పెరిగితే, వారిని అదుపు చేయడం అసాధ్యం. కరూర్లో జరిగింది ఇదే. కానీ ఆడిటోరియం నమూనాలో ఈ నియంత్రణ సాధ్యమవుతుంది.

**ప్రజల భద్రతే ముఖ్యం:** నటులు లేదా రాజకీయ నాయకుల క్రేజ్ వల్ల వచ్చే జనాన్ని వసతులు, భద్రత లేని చోట సమావేశపరచడం చట్టరీత్యా నేరం కావాలి. విదేశాల్లో మాదిరిగా, సమావేశాలు నిర్వహించే ప్రదేశం భద్రతా ప్రమాణాలకు) అనుగుణంగా ఉందని పోలీసుల నుండి ధృవీకరణ పొందడం తప్పనిసరి చేయాలి. రాజకీయ క్రమశిక్షణ: రాజకీయ పార్టీలు తమ సభలను విదేశీ నమూనాలో నిర్వహించడానికి సామాజిక బాధ్యత తీసుకోవాలి. ప్రజల ప్రాణాలను పణంగా పెట్టి ప్రచారం చేయడం ఆపాలి. ఈ సంస్కరణ ద్వారా, మనం రాజకీయ సమావేశాల ప్రమాణాలను పెంచి, ప్రజల ప్రాణాలకు అత్యంత విలువనిచ్చినట్లు అవుతుంది. దేశంలోని ప్రతి పెద్ద పట్టణంలో, నగరం వెలుపల, అన్ని వసతులతో కూడిన 'పర్మినెంట్ పబ్లిక్ మీటింగ్ గ్రౌండ్స్'ను ఏర్పాటు చేసి, వాటిలోనే సభలు నిర్వహించే విధానాన్ని వెంటనే అమలు చేయాలి.



**2)అవినీతి రహిత వాతావరణం:**
కరూర్ వంటి విషాదాలు కేవలం నిర్వహణా లోపాలే కాకుండా, వ్యవస్థలో పాతుకు పోయిన అవినీతి వల్ల కూడా జరుగుతుంటాయి. ఈ తొక్కిసలాట సంఘటనను దృష్టిలో ఉంచుకుని, ప్రభుత్వ అనుమతులు మరియు ప్రజా సేవలకు సంబంధించి సామాన్య ప్రజల నుండి లంచాలు వసూలు చేయకుండా ఉండేలా కఠినమైన సంస్కరణలు అమలు చేయాలి. అవినీతి లేని పారదర్శక పాలన ప్రజల భద్రతకు, ప్రశాంతతకు కీలకం.ప్రజల భద్రత, ప్రజా జీవితం మెరుగుపడాలంటే, ప్రభుత్వ పాలనలో అవినీతిని పూర్తిగా నిర్మూలించాలి. రాజకీయ సభల అనుమతుల నుండి సాధారణ పౌర సేవలు పొందే వరకు సామాన్య ప్రజల నుండి లంచాలు వసూలు చేయడం ఆగిపోవాలి. ఎందుకంటే, లంచాల కారణంగానే నిర్వాహకులు భద్రతా నిబంధనలను ఉల్లంఘించేందుకు ప్రయత్నిస్తారు, ఇది కరూర్ లాంటి ప్రమాదాలకు దారి తీస్తుంది.

ఈ సంస్కరణ అమలుకు టెక్నాలజీని ఉపయోగించాలి. ప్రభుత్వ సేవలు, అనుమతులన్నీ ఆన్లైన్ పోర్టల్స్ ద్వారా మాత్రమే అందించాలి. దరఖాస్తుదారుడు, ప్రభుత్వ అధికారి ముఖాముఖి కలిసే అవసరం లేకుండా 'ఫేస్లెస్ గవర్నెన్స్' విధానాన్ని అమలు చేయాలి. దీనివల్ల లంచం అడిగే అవకాశం తగ్గుతుంది. అంతేకాకుండా, లంచం అడిగిన వారి గురించి భయం లేకుండా ఫిర్యాదు చేయడానికి గోప్యత పాటించే విజిలెన్స్ హెల్ప్లైన్ లేదా మొబైల్ యాప్ను బలోపేతం చేయాలి. అవినీతి ఆరోపణలు నిరూపితమైతే, త్వరిత విచారణ జరిపి కఠిన శిక్షలు అమలు చేయాలి. ఈ చర్యల ద్వారా లంచాలు లేని పారదర్శక పాలన సాధ్యమవుతుంది.

**3)రాజకీయ సందేశాలలో స్పష్టత:** ప్రజాస్వామ్యంలో రాజకీయ పార్టీల ప్రధాన లక్ష్యం, తాము అధికారంలోకి వస్తే ప్రజల జీవితాలను, రాష్ట్రాన్ని లేదా దేశాన్ని ఏ విధంగా మెరుగుపరుస్తామో స్పష్టంగా తెలియజేయడం. దురదృష్టవశాత్తు, మన రాజకీయాల్లో అనేకసార్లు భావోద్వేగాలు, వ్యక్తిగత విమర్శలు, మరియు తక్షణ ఉచిత పథకాలపైనే ఎక్కువ దృష్టి పెడుతున్నారు. కరూర్ ఘటనలాంటి విషాదాలు జరిగిన పుడు, నాయకుల క్రేజ్ కంటే, వారి విలువైన, స్పష్టమైన సందేశం ముఖ్యమని ప్రజలకు తెలుస్తుంది.రాజకీయ పార్టీలు అధికారంలో ఉన్నవారిని విమర్శించేటప్పుడు, ఆ విమర్శలను నిర్దిష్ట పరిష్కారాలతో ముడిపెట్టాలి. ఉదాహరణకు, 'మా పాలనలో నిరుద్యోగం ఉండదు' అని చెప్పడానికి బదులుగా, 'ప్రస్తుత నిరుద్యోగ సమస్యను పరిష్కరించడానికి, మేము కొత్త పరిశ్రమలను ప్రోత్సహిస్తాము మరియు నిర్దిష్టంగా 5 లక్షల ఉద్యోగాలు సృష్టిస్తాము' అని స్పష్టంగా చెప్పాలి. అంతేకా కుండా, తాము ప్రకటించే అభివృద్ధి కార్యక్రమాలు లేదా సంక్షేమ పథకాలకు అయ్యే ఖర్చు ఎంత, ఆ ఖర్చును ఏ వనరుల (ఉదా: పన్నుల సంస్కరణలు, వృథా ఖర్చుల తగ్గింపు) ద్వారా సమకూర్చుకోబోతున్నామో ఆర్థిక సాధ్యత వివరాలతో ప్రజలకు నివేదించాలి.రాజకీయ పార్టీల సందేశం కేవలం రాబోయే ఎన్నికల కాలానికి (ఐదేళ్లకు) మాత్రమే పరిమితం కాకుండా, పదేళ్లు లేదా ఇరవై ఏళ్ల దీర్ఘకాలిక అభివృద్ధి లక్ష్యాలపై దృష్టి పెట్టాలి. విద్య, ఆరోగ్యం, మౌలిక వసతులు, పర్యావరణ పరిరక్షణ వంటి కీలక రంగాలలో తమకు ఒక స్పష్టమైన లక్ష్యం ఉందని, దానిని సాధించడానికి ఒక వివరణాత్మక రోడ్మ్యాప్ ఉందని ప్రజలకు తెలియజేయాలి. ఈ సంస్కరణ అమలు చేయడం వలన, ప్రజలు తక్షణ ప్రయోజనాల కంటే, దేశం లేదా రాష్ట్ర భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని మెరుగైన ప్రణాళిక ఉన్న పార్టీకి ఓటు వేయడానికి అవకాశం లభిస్తుంది. తద్వారా మన ప్రజాస్వామ్యం నిజమైన అభివృద్ధి దిశగా అడుగులు వేస్తుంది.



**4)అభ్యర్థుల ఎంపికలో పారదర్శకత:** భారతదేశ రాజకీయాలలో అత్యవసరంగా రావాల్సిన సంస్కరణల్లో ఒకటి – అభ్యర్థుల ఎంపిక ప్రక్రియలో పారదర్శకత. రాజకీయ పార్టీలు సీట్లను కేవలం డబ్బు, అధికారం, లేదా వారసత్వం ఆధారంగా కాకుండా, అభ్యర్థి యొక్క విద్య, సామర్థ్యం (మెరిట్), మరియు ప్రజా సేవ చేయాలనే నిబద్ధత ఆధారంగా ఇవ్వాలి. ముఖ్యంగా సోషల్ మీడియా యుగంలో, తమ ఆలోచనలను, ప్రణాళికలను సమర్థవంతంగా ప్రజల్లోకి తీసుకువెళ్లగల విద్యావంతులు, సమర్థులైన యువకులకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలి. పాశ్చాత్య దేశాలలో, ముఖ్యంగా అమెరికా,యూకే వంటి అభివృద్ధి చెందిన ప్రజాస్వామ్య దేశాలలో, అభ్యర్థులనుఎంపిక చేసే ప్రక్రియలో పారదర్శకత ఎక్కువగా ఉంటుంది. ఇక్కడ అభ్యర్థులు కేవలం పార్టీ నాయకత్వాన్ని మెప్పించడం ద్వారా కాకుండా, ఒక సుదీర్ఘమైన, బహుళ-దశల ప్రక్రియ ద్వారా తమ సత్తాను నిరూపించుకోవాల్సి ఉంటుంది. అనేక విదేశీ పార్టీలు తమ అభ్యర్థులను కేంద్ర నాయకత్వం ఏకపక్షంగా ఎంపిక చేయకుండా, స్థానిక పార్టీ యూనిట్లు లేదా ప్రాథమిక ఎన్నికల ద్వారా ఎంచుకుంటాయి. అంటే, ఆ నియోజకవర్గంలో ఉన్న పార్టీ సభ్యులు లేదా రిజిస్టర్ అయిన ఓటర్లు అంతర్గత పోలింగ్ ద్వారా తమ అభ్యర్థిని ఎంపిక చేస్తారు. దీనివల్ల స్థానిక ప్రజలతో, పార్టీ కార్యకర్తలతో నిజమైన అనుబంధం ఉన్న, డబ్బుతో కొనలేని ప్రజాదరణ ఉన్న వారికి మాత్రమే అవకాశం లభిస్తుంది.అభ్యర్థిగా ఎంపిక కావాలం టే, వారు ఆర్థిక పారదర్శకత, నేర చరిత్ర, మరియు విద్యార్హతలకు సంబంధించి కఠినమైన పరిశీలన ప్రక్రియను ఎదుర్కోవాలి. వారి పాత ఉద్యోగ వివరాలు, ప్రజా జీవితంలో వారి ప్రవర్తన గురించి వివరాల సేకరణ ఉంటుంది. తద్వారా అవినీతి పరులు లేదా అనైతిక చరిత్ర ఉన్న వ్యక్తులు ఎన్నికల్లో పోటీ చేయకుండా నిరోధించవచ్చు.విదేశాల్లో ఎన్నికల ప్రచారంలో నిధుల సేకరణ ముఖ్యమైనదే అయినప్పటికీ, కేవలం ధన బలం కంటే, ఆ అభ్యర్థికి ఉన్న విధానాలపై పట్టు , ప్రజల సమస్యలపై ఉన్న అవగాహన, మరియు ప్రసంగ సామర్థ్యానికే ఎక్కువ ప్రాధాన్యత ఉంటుంది. విద్యావంతులు, ఆర్థిక రంగం, న్యాయ రంగం, లేదా సైన్స్ రంగంలో అనుభవం ఉన్న నిపుణులకు రాజకీయాల్లో సులభంగా అవకాశం లభిస్తుంది.

**భారతదేశంలో ఈ పారదర్శకతను తీసుకురావాలంటే, రాజకీయ పార్టీలు:**అభ్యర్థుల ఎంపిక మార్గదర్శకాలను బహిరంగంగా ప్రకటించాలి. విద్య, ప్రజా సేవలో అను భవం, మరియు నేర రహిత చరిత్ర వంటి వాటికి నిర్దిష్టమైన వెయిటేజీ ఇవ్వాలి. అభ్యర్థుల ఎంపిక కమిటీలలో స్వతంత్ర నిపుణులను, మరియు స్థానిక పార్టీ కార్య కర్తలను భాగస్వామ్యం చేయాలి, కేంద్ర నాయకత్వం యొక్క ఏకపక్ష నిర్ణయాలకు అడ్డుకట్ట వేయాలి.

**డబ్బు ప్రభావం:** డబ్బుతో సీట్లు కొనే పద్ధతిని పూర్తిగా అరికట్టాలి. పార్టీకి నిధులు సమకూర్చడం వేరు, కానీ దాని ఆధారంగా సీటు ఇవ్వడం అనేది ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధం. ఈ సంస్కరణల ద్వారా, కరూర్ దుర్ఘటన తర్వాత స్పష్టమైన ప్రణాళిక, భద్రత గురించి మాట్లాడగలిగే సమర్థులైన నాయకులు మాత్రమే రాజకీయాలలోకి వస్తారు, తద్వారా మన ప్రజాస్వామ్యం మరింత బలోపేతం అవుతుంది.

**5)ప్రజల దృక్పథంలో మార్పు:** రాజకీయ వ్యవస్థలో మార్పు రావాలంటే, నాయకులు, పార్టీలు మాత్రమే మారితే సరిపోదుబీ ప్రజల ఆలోచనా విధానంలో కూడా సంస్కరణ రావాలి. ముఖ్యంగా, ఎన్నికల సమయంలో తమ ఓటును డబ్బు కు లేదా స్వల్పకాలిక ప్రయోజనాలకు అమ్ముకునే ధోరణిని ప్రజలు మానుకోవాలి. ఈ ధోరణి ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం పాలు చేయడమే కాకుండా, కరూర్ లాంటి సంఘటనలకు కూడా పరోక్షంగా దారి తీస్తుంది.

**'ఓటుకు నోటు' ధోరణి మారాలి:** డబ్బుకు ఓటు అమ్మకోవడం అనేది కేవలం వ్యక్తిగత తప్పిదం కాదు, ఇది వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపే పెద్ద సమస్య. 'ఓటుకు నోటు' సంస్కృతి కారణంగా, నిజాయితీపరులు, సమర్థులు అయిన అభ్యర్థులు ఎన్నికల్లో నిలబడటానికి వెనుకాడతారు. ఎన్నికల్లో గెలవాలంటే డబ్బు ఖర్చు పెట్ట గల సామర్థ్యం ఉండాలనే భావన పార్టీలలో బలంగా నాటుకుపోతుంది. దీని ఫలితంగా, రాజకీయ పార్టీలు డబ్బు ఖర్చు పెట్టగలిగే అభ్యర్థులకే (అంటే, నేర చరిత్ర ఉన్నా, సామర్థ్యం లేకపోయినా డబ్బున్న వారికే) సీట్లు కేటాయిస్తాయి. ఈ విధంగా అధికారంలోకి వచ్చిన నాయకులు, ప్రజలకు సేవ చేయడం కంటే, తాము ఎన్నికల్లో ఖర్చు పెట్టిన డబ్బును తిరిగి సంపాదించుకోవడానికే అధిక ప్రాధాన్యత ఇస్తారు. ప్రజలు తమ ఓటు విలువను గుర్తించాలి. ఐదు సంవత్సరాల పాటు తమ భవిష్యత్తును నిర్ణయించే అధికారం కేవలం ఒక ఓటుకే ఉందని గ్రహించాలి. ఎన్నికల సమయంలో తీసుకునే తక్షణ డబ్బు లేదా బహుమతి కేవలం కొన్ని గంటల లేదా రోజుల సంతృప్తి మాత్రమే ఇస్తుంది. కానీ, దాని బదులు అసమర్థుడు, అవినీతి పరుడైన నాయకుడిని ఎన్నుకుంటే, అది ఐదేళ్ల పాటు నాణ్యత లేని పాలన, విద్య, వైద్యం, మరియు మౌలిక వసతుల లోపానికి దారి తీస్తుంది. కాబట్టి, ప్రతి పౌరుడు తన ఓటును అవినీతి రహిత పాలన, సుదీర్ఘకాలిక అభివృద్ధి ప్రణాళిక కోసం మాత్రమే ఉపయోగించాలి.

**6)విద్య –ఎన్నికల సంఘం పాత్ర:** ఈ మార్పు రావాలంటే ఎన్నికల సంఘం , మరియు విద్యారంగం కీలక పాత్ర పోషించాలి. పాఠశాల స్థాయి నుంచే పౌరులకు ప్రజాస్వామ్య విలువల గురించి, ఓటు యొక్క శక్తి గురించి అవగాహన కల్పించాలి. ఎన్నికల సంఘం ఓటర్లకు అవగాహన కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహించాలి. ముఖ్యంగా, ఓటుకు డబ్బు ఇవ్వడం మరియు తీసుకోవడం రెండూ నేరమే అని ప్రజలు బలంగా నమ్మేలా కఠినమైన చర్యలు తీసుకోవాలి. ప్రజలు డబ్బు ఆశకు లొంగకుండా, ఎవరి ప్రణాళికలు మెరుగ్గా ఉన్నాయో ఆలోచించి ఓటు వేసినప్పుడే, నాయకులు కూడా డబ్బుతో కాకుండా, సామర్థ్యంతో గెలవడానికి ప్రయత్నిస్తారు.

**7)మీడియా – కమ్యూనికేషన్ పాత్ర:** ప్రస్తుత సమాజంలో, ముఖ్యంగా సోషల్ మీడియా ప్రభావం పెరిగిన తర్వాత, మీడియా మరియు కమ్యూనికేషన్ రాజకీయాలకు మరియు ప్రజా జీవితానికి ఒక కీలకమైన శక్తిగా మారింది. కరూర్ వంటి సంఘటనల విషయంలో కూడా, మీడియా నివేదనమరియు కమ్యూనికేషన్ ఎంత వేగంగా, ఎంత పారదర్శకంగా ఉందనేది ముఖ్యం. రాజకీయ పార్టీలు మరియు పౌరులు ఈ మారుతున్న కమ్యూనికేషన్ యుగానికి అనుగుణంగా మారడం అత్యవసరం.

గతంలో, రాజకీయ సందేశాలను ప్రజల్లోకి తీసుకెళ్లడానికి కేవలం పత్రికలు, టీవీ ఛానెళ్లు మాత్రమే ఉండేవి. కానీ ఇప్పుడు, సోషల్ మీడియా ప్లాట్ఫారమ్లు (ట్విట్టం , ఫేస్బుక్, ఇన్స్టాగ్రామ్, యూట్యూబ్) ప్రధాన వేదికలుగా మారాయి.వేగం మరియు విస్తృతి: సాంప్రదాయ మీడియా కంటే సోషల్ మీడియాలో సమాచారం వేగంగా, విస్తృతంగా ప్రజల్లోకి వెళ్తుంది. ఇది ఒకవైపు మంచిదే అయినా, తప్పుడు సమాచారం మరియు భావోద్వేగాలను పెంచే వదంతులు కూడా అంతే వేగంగా వ్యాపిస్తాయి. కరూర్ లాంటి అవాంఛనీయ ఘటనలు జరిగినప్పుడు, తప్పుడు సమాచారం భయాందోళనలను పెంచి, తొక్కిసలాటకు దారితీయవచ్చు.

**ప్రత్యక్ష సంభాషణ**: సోషల్ మీడియా వల్ల రాజకీయ నాయకులకు మరియు ప్రజలకు మధ్య ప్రత్యక్ష సంభాషణ సాధ్యమవుతోంది. నాయకులు తమ ఆలోచనలను, ప్రణాళికలను మధ్యవర్తులు లేకుండా నేరుగా పౌరులకు చేరవేయవచ్చు.



**మారుతున్న కాలానికి అనుగుణంగా మారాలి :** ఈ కొత్త కమ్యూనికేషన్ యుగంలో, రాజకీయ పార్టీలు, మీడియా సంస్థలు మరియు ప్రజలు కొన్ని కీలక మార్పులకు లోనవ్వాలి:

**రాజకీయ పార్టీలు మరియు నాయకులు:** రాజకీయ నాయకులు తమ సందేశాలలో నిజాయితీ మరియు స్పష్టతను పాటించాలి. వారు తమ ప్రణాళికలను కేవలం నినాదాల రూపంలో కాకుండా, వివరాలతో కూడిన కంటెంట్గా సోషల్ మీడియా ద్వారా ప్రజలకు అందించాలి. అలాగే, వారు తమ ప్రచారాలకు సంబంధించిన భద్రతా సమాచారాన్ని కూడా పారదర్శకంగా ప్రజలకు తెలియజేయాలి, ముఖ్యంగా కరూర్ లాంటి ఘటన తర్వాత. అవాస్తవాలు లేదా తప్పుడు సమాచారం వ్యాప్తి చెందకుండా నిరోధించే బాధ్యత నాయకులకు ఉంది.

**పాత్రికేయ ప్రమాణాలు మరియు నిజ నిర్ధారణ** ఈ యుగంలో అత్యంత కీలకం. మీడియా సంస్థలు రాజకీయ పక్షపాతం లేకుండా, కేవలం వాస్తవాలను మాత్రమే నివేదించాలి. ముఖ్యంగా ఎన్నికల సమయంలో, ప్రజలకు ప్రణాళికల గురించిన లోతైన విశ్లేషణను అందించాలి, కేవలం పైపై వార్తలకు లేదా వివాదాలకు ప్రాధాన్యత ఇవ్వకూడదు. తద్వారా పౌరులు సరైన నిర్ణయాలు తీసుకోవడానికి వీలవుతుంది.ప్రజలు కూడా కేవలం భావోద్వేగాలను రెచ్చగొట్టే పోస్టులను నమ్మకుండా, ఏదైనా సమాచారం ఇతరులకు పంపే ముందు దాని నిజాయితీని పరిశీలించుకునే అలవాటు చేసుకోవాలి. రాజకీయ సందేశాలలో ఎవరు ఎక్కువ గ్లామర్గా కనిపిస్తున్నారు అనేదాని కంటే, ఎవరి ప్రణాళికలు దేశానికి మేలు చేస్తాయి అనేదానిపై దృష్టి పెట్టాలి. పౌరులు అప్రమత్తంగా ఉండి, బాధ్యతాయుతమైన సమాచారాన్ని మాత్రమే వ్యాప్తి చేసినప్పుడే, మీడియా శక్తి ప్రజాస్వామ్యానికి నిజమైన అండగా నిలుస్తుంది.

కరూర్ వంటి ఘోరమైన తొక్కిసలాట సంఘటనలు మన వ్యవస్థలో ఉన్న లోపాలను, మార్పు ఆవశ్యకతను బలంగా తెలియజేస్తున్నాయి. మనమిప్పుడు ద్వాపర యుగంలోనో, త్రేతా యుగంలోనో లేము. అప్పుడు సమాచారం చేరడానికి, పనులను పూర్తి చేయడానికి నెలలు, సంవత్సరాలు పట్టేవి. కానీ, ఇప్పుడు మనం అత్యంత వేగవంతమైన, సాంకేతికతతో కూడిన యుగంలో ఉన్నాము. కమ్యూనికేషన్ క్షణాల్లో ప్రపంచాన్ని చుట్టి వస్తోంది. ప్రపంచంలోని ఉత్తమ విధానాలు, సంస్కరణలు మన కళ్ల ముందు అందుబాటులో ఉన్నాయి. ఈ వేగవంతమైన యుగంలో కూడా, సరైన ప్రణాళిక, పారదర్శకత, మరియు పటిష్టమైన భద్రతా చర్యలు లేకపోవడం వలన ప్రజలు తమ ప్రాణాలు కోల్పోవడం అత్యంత సిగ్గుచేటు.కాబట్టి, ఇకపై రాజకీయ పార్టీలు, నాయకులు, మరియు పౌరులు అందరూ ఈ ఐదు కీలక సంస్కరణలను (ఆడిటోరియంలలో సభలు, లంచాలు లేని పాలన, స్పష్టమైన ప్రణాళిక, సమర్థులైన అభ్యర్థులు, మరియు ఓటుకు విలువనిచ్చే పౌరులు) తక్షణమే స్వీకరించాలి. ప్రాణాల కంటే ఏదీ ముఖ్యం కాదు. మరోసారి ఇలాంటి తొక్కిసలాటలు జరగకుండా చూడాల్సిన బాధ్యత మనందరిపై ఉంది. వ్యవస్థను వేగంగా, పారదర్శకంగా మార్చడానికి ఇది సరైన సమయం.

పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎటిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి
మెయిల్ : suryaeditpage@gmail.com

SPR publications, Surya Soudha, Plot.No: 185,
M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar,
AyyappaSociety Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

## శ్నైడర్ ఎలక్ట్రిక్-ఎన్విడియా కలిసి కొత్త ఏఐ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డిజైన్లు




శ్నైడర్ ఎలక్ట్రిక్ మరియు ఎన్విడియా సంయుక్తంగా కొత్త రిఫరెన్స్ డిజైన్లను ప్రకటించారు, ఇవి ఏఐ ఆధారిత డేటా సెంటర్ అభివృద్ధిని వేగవంతం చేస్తాయి. ఈ డిజైన్లు పవర్ మేనేజ్మెంట్ మరియు లిక్విడ్ కూలింగ్ నియంత్రణలను సమన్వయం చేస్తూ, ఎన్విడియా మిషన్ కంట్రోల్ సాఫ్ట్వేర్‌తో ఇంపురతంగా పనిచేస్తాయి. ప్రత్యేకంగా ఎన్విడియా జిబి300 ఎన్విఎల్72 ర్యాక్‌ల కోసం రూపొందించిన ఈ డిజైన్‌లు, బ్లాక్‌వెల్ జిపియు ఆధారిత ఏఐ క్లస్టర్లకు సపోర్ట్ అందిస్తాయి. ఇవి డేటా సెంటర్ ఆపరేటర్లకు అధిక సామర్థ్య ఏఐ ఇన్ఫ్రాస్ట్రక్చర్ నిర్మాణం కోసం ముందస్తు సన్నాహాలు మరియు నియంత్రణలను అందిస్తాయి.
ఈ కొత్త నియంత్రణ డిజైన్ %ూా% మరియు ఐటీ వ్యవస్థల మధ్య సాఫీగా డేటా మరియు కంట్రోల్ డేటాను మార్పిడి చేసే "ప్లగ్ అండ్ ప్లే" వాతావరణంలో పనిచేస్తుంది. పవర్ మరియు కూలింగ్ సిస్టమ్స్ పునరుక్తి కలిగి ఉండటం వల్ల అత్యధిక నమ్మకదారీతనాన్ని అందిస్తుంది. అలాగే, ఏఐ ర్యాక్‌ల పవర్ వినియోగాన్ని కొలిచే కొత్త మార్గదర్శకాలు కూడా ఇందులో ఉన్నాయి. దీని ద్వారా ఏఐ ఆధారిత డేటా సెంటర్లు పీక్ పనితీరు, స్థిరత్వం, మరియు సమయానుకూల నిర్వహణ పొందగలుగుతాయి.
జిబి300 ఎన్విఎల్72 ఆధారిత ర్యాక్‌లకు ప్రత్యేకంగా రూపొందించిన ఈ డిజైన్, 142 కిలోవాట్ల పీక్ డెన్సిటీ కలిగి ఉంటుంది. ఇది డేటా హాల్‌లో మూడు అలాంటి క్లస్టర్లను సపోర్ట్ చేస్తుంది, 1,152 జిపియులతో కూడిన డిజిఎక్స్ సూపర్‌పాడ్ కోసం సిద్ధంగా ఉంటుంది. డిజైన్‌లో డిజిటల్ ట్విన్స్, ఇటాప్ మరియు ఎకోస్ట్రక్చర్ ఐటీ డిజైన్ సిఎఫ్‌డి మోడల్స్ ఉంటాయి, ఇవి డేటా సెంటర్ పవర్ మరియు కూలింగ్ పరిస్థితులను సిమ్యులేట్ చేసి ఆప్టిమైజ్ చేయడానికి సహాయపడతాయి. ఈ పద్ధతులు డేటా సెంటర్ వ్యవస్థాపకులకు వ్యయపరమైన, సమర్థవంతమైన వ ు రి య ు ు విశ్వసనీయ ఏఐ ఫ్యాక్టరీలను నిర్మించడంలో సహాయపడతాయి.
శ్నైడర్ ఎలక్ట్రిక్ మరియు ఎన్విడియా అనేక సంవత్సరాల సహకారంతో ఏఐ డేటా సెంటర్ పరిశ్రమలో కీలకమైన పరిష్కారాలను అందిస్తూ వస్తున్నాయి. ఇవి గతంలో జిబి200 ఎన్విఎల్72 ఆధారిత డిజైన్లతో ప్రారంభమై, ఇప్పుడు జిబి300 ఎన్విఎల్72 మరియు బ్లాక్‌వెల్ అల్ట్రా ఆర్కిటెక్చర్‌కు అనుగుణంగా విస్తరించాయి

## హైసియా సమ్మిట్‌లో సుస్థిర అభివృద్ధి లక్ష్యాలపై దృష్టి




హైదరాబాద్ సాఫ్ట్‌వేర్ ఎంటర్‌ప్రైజెస్ అసోసియేషన్ (హైసియా) 2025లో నిర్వహించిన సుస్థిర అభివృద్ధి సమ్మిట్, పరిశ్రమ, ప్రభుత్వం, స్వచ్ఛంద సంస్థలు మరియు విద్యా సంస్థల మధ్య సహకారానికి వేదికగా నిలిచింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ గవర్నర్ శ్రీ జిష్ణు దేవ్ వర్మ హాజరై, హైసియా తీసుకుంటున్న సామాజిక బాధ్యతా చర్యలను ప్రశంసించారు. "ఇంపాక్ట్ హబ్" అనే నూతన సిఎస్ఆర్ ప్లాట్‌ఫాం ప్రారంభించబడగా, ఇది సంస్థలు మరియు స్వచ్ఛంద సంస్థల మధ్య ప్రామాణికమైన ప్రాజెక్టుల మార్పిడి వేదికగా పనిచేస్తుంది. విద్య, పర్యావరణం, ఆరోగ్యం వంటి ప్రధాన రంగాలలో చేసిన సామాజిక సేవా కార్యక్రమాలకు 12 సంస్థలు ప్రత్యేకంగా అవార్డులు అందుకున్నాయి. కార్యక్రమంలో భాగంగా మహిళల భద్రత, సామాజిక సమానత్వం, విద్యా అభివృద్ధి, వృత్తి అవకాశాలు, స్వచ్ఛంద కార్యకలాపాలపై ప్యానెల్ చర్చలు నిర్వహించబడ్డాయి. హైసియా అధ్యక్షుడు ప్రశాంత్ నండెళ్ల మాట్లాడుతూ, హైదరాబాదులోని ఐటి రంగం కేవలం ఆర్థికాభివృద్ధికి మాత్రమే కాకుండా సామాజిక పరివర్తనకు దోహదపడుతోందని తెలియజేశారు. ఈ సందర్భంలో "ఇంపాక్ట్ హబ్" ప్రారంభించడంతో హైసియా సిఎస్ఆర్ యాత్ర కొత్త దశలోకి అడుగుపెట్టిందని చెప్పారు. ముఖ్య అతిథి గవర్నర్ మాట్లాడుతూ, అభివృద్ధి అంటే కేవలం లాభం కాకుండా, బాధ్యత మరియు అనురాగం కలగలసిన సంస్కృతి కావాలన్నారు. విద్య, పర్యావరణం, ఆరోగ్యం రంగాల్లో విశేష కృషి చేసిన సంస్థలకు మూడు విభాగాల్లో అవార్డులు ప్రదానం చేశారు. కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడానికి పలు పరిశ్రమలు, ప్యాట్రాన్‌లు మరియు స్పాన్సర్లు సహకరించారు. హైదరాబాద్ ఐటి పరిశ్రమ సమాజం పట్ల కలిగిన నిబద్ధతను ఈ సమ్మిట్ స్పష్టంగా వెల్లడించిందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

## వీవర్క్ ఇండియా ఐపీఓ అక్టోబర్ 3న ప్రారంభం కానుంది




వీవర్క్ ఇండియా మేనేజ్‌మెంట్ లిమిటెడ్ తమ ప్రాథమిక ప్రజా సమర్పణను (ఐపీఓ) 2025 అక్టోబర్ 3న ప్రారంభించనుంది. ఈ ఐపీఓ పూర్తిగా ఒఫర్ ఫర్ సేల్ (ఆఫ్స్) రూపంలో ఉంటుంది, దీని ద్వారా మొత్తం 46,296,296 ఈక్విటీ షేర్లు విక్రయించబడతాయి. ఇందులో ఎంబసీ బిల్డ్‌కాన్ ఎల్ఎల్‌పీ 35.4 మిలియన్ షేర్లు, మరియు 1 ఏరియల్ వే టెనెంట్ లిమిటెడ్ 10.8 మిలియన్ షేర్లు విక్రయించనున్నాయి. ప్రైస్ బాండ్ ₹615 నుండి ₹648 మధ్యగా నిర్ణయించబడింది. కనీసంగా 23 షేర్లకు బిడ్ వేయవచ్చు, మరియు తరువాత 23 షేర్ల మల్టిపుల్స్‌లో వేయాలి. ముఖ్యమైన ఐపీఓ తేదీలు: అక్టోబర్ 1, 2025,ఐపీఓ ఓపెనింగ్: అక్టోబర్ 3, క్లోజింగ్: అక్టోబర్ 7, 2025. ఈ ఐపీఓ బుక్ బిల్డింగ్ ప్రక్రియలో జరుగుతుంది, ఇందులో 75% వరకు క్వాలిఫైడ్ ఇన్వెస్టర్లు (క్యూఐబిలు) కోసం ఉండగా, 15% నాన్-ఇన్‌స్టిట్యూషనల్ ఇన్వెస్టర్లు (ఎన్ఐఐలు) మరియు 10% రిటైల్ ఇన్వెస్టర్లకు (ఆర్ఐఐలు) కేటాయించబడుతుంది. ఎంప్లాయీ రిజర్వేషన్ ప్రోగ్రామ్ ద్వారా ఉద్యోగులకు అవకాశం ఉంటుంది. ఈ షేర్లు బీఎస్ఈ మరియు ఎన్ఎస్ఈ స్టాక్ ఎక్స్ఛేంజ్‌లలో లిస్ట్ చేయబడతాయి. జెఎం ఫైనాన్షియల్, ఐసిఐసిఐ సెక్యూరిటీస్, జెఫరీస్ ఇండియా, కోటక్ మహీంద్రా క్యాపిటల్, 360 వన్ వామ్ వంటి సంస్థలు ఈ ఇష్యూకు బ్రోకింగ్ మేనేజర్లు.

## టైటాన్ ఎడ్జ్ అల్ట్రాస్లిమ్‌తో ఖరీదైన నూతన ప్రయాణం



టైటాన్ కంపెనీ తమ విఖ్యాత ఎడ్జ్ కలెక్షన్‌లో భాగంగా అత్యంత సన్నని డిజైన్‌తో రూపొందించిన ఎడ్జ్ అల్ట్రాస్లిమ్ ను ముంబైలో ఆవిష్కరించింది. ఇది కేవలం 3.3 మిల్లీమీటర్ల మందంతో రూపొందించబడిన టైటాన్ చరిత్రలోనే సన్నని గడియారంగా నిలిచింది. అంతర్జాతీయ స్థాయిలో గౌరవనీయమైన జెనీవ్ వాచ్ ఫెస్టివల్ (జిపిహెచ్‌జి) 2024లో భారత తరఫున ప్రథమంగా ప్రవేశించిన ఈ డిజైన్ దేశీయ ఘనతకు నిదర్శనం. 1.15 మిల్లీమీటర్ల మందం గల అతి సన్నని క్వార్ట్జ్ మెకానిజంతో పనిచేసే ఈ గడియారం, సెకన్లను కొలవకుండానే నిరంతర గమనాన్ని చూపించే విధంగా ఒకే ఒక మోటార్‌పై నిత్యతతో పనిచేయించబడింది. 40.5 మిల్లీమీటర్ల స్టెయిన్‌లెస్ స్టీల్ కేస్, ఇటాలియన్ కాఫ్ లెదర్ స్ట్రాప్, ఆర్కిటెక్చరల్ టెక్చర్‌తో కూడిన డయల్, మరియు ఆరు-పొరల యాంటీ రిఫ్లెక్టివ్ కోటింగ్ ఉన్న సాఫైర్ క్రిస్టల్ వంటి అంశాలు దీన్ని శాస్త్రీయమైన శైలి ప్రతీకగా నిలిపాయి. ఈ గడియారాన్ని రెండు రంగులలోనే మరియు బ్లాక్‌అండ్‌బాలక్‌లో తెచ్చారు, దీని ధర రూ. 74,995. "ఈ గడియారం కేవలం సమయాన్ని చూపించడం, అది సమయాన్ని అనుభవించే సాధనంగా మారడంతో," అని టైటాన్ వాచ్ అండ్ వేరబుల్స్ సీఈవో శ్రీ కురువిల్లా మార్కోస్ పేర్కొన్నారు. ఈ ఆవిష్కరణ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రదర్శనలో గాలి, నీరు, భూమి, ఆకాశం అనే నాలుగు మూలతత్త్వాల చుట్టూ వెలుగు, శబ్దం, ఆకృతి కలగలిసి కాల ప్రవాహాన్ని అనుభూతి పరచే అనుభవాలకే ఆహ్వానించింది.

## నైకా కొత్త బ్రాండ్ అంబాసిడర్‌గా దీపికా పదుకోన్




భారతదేశపు ప్రముఖ బ్యూటీ మరియు లైఫ్‌స్టైల్ బ్రాండ్ నైకా, తన కొత్త బ్రాండ్ అంబాసిడర్‌గా గ్లోబల్ ఐకాన్ దీపికా పదుకోన్‌ను ఎంపికచేసింది. ఈ భాగస్వామ్యం వ్యక్తిగత, అభివృద్ధి, మరియు స్వీయ-పరిరక్షణను ప్రతిఫలించేలా రూపొందించబడింది. "సిర్ఫ్ బహార్ జానే కే లియే కౌన్ తయార్ హోతా హై? హమ్ తో హమ్ కే లియే హోతా హై" అనే మొదటి ప్రచారంలో దీపికా సరదాగా మూడ్‌లో కనిపించి, అందం కోసం ప్రత్యేక సందర్భాలు అవసరం లేదని, మీరు మీకే కారణం అని గుర్తుచేస్తుంది.నైకా 45 మిలియన్లకు పైగా వినియోగదారులకు అందుబాటులో ఉన్న అత్యుత్తమ గ్లోబల్ మరియు దేశీయ బ్యూటీ బ్రాండ్లను, ఎడ్యుకేషన్, మరియు అనుభవ పరచే ఎక్స్‌పీరియెన్స్‌లను అందిస్తోంది. ఈ బ్రాండ్ ప్రతి వ్యక్తిలోని ప్రత్యేకతను గుర్తించి అందాన్ని ప్రజల జీవితాల్లో భాగం చేస్తోంది. దీపికా తన కెరీర్ మొత్తం కాలంలో ఎప్పుడూ అందాన్ని తన చేతులతో నిర్వచించుకుంది %-% స్టాటిస్టైల్ కన్నా ఆత్మవిశ్వాసంతో, ప్రతిరోజూ అనుసరిస్తున్న సాధారణ రిటువల్స్‌నే నిజమైన బ్యూటీగా భావిస్తుంది.ఈ భాగస్వామ్యం ద్వారా, నైకా ప్రఖ్యాత "పింక్ ఫ్రైడే సేల్", "నైకాలాండ్", "బెస్ట్ ఇన్ బ్యూటీ అవార్డ్స్" వంటి కార్యక్రమాల్లో దీపికా పాల్గొనున్నారు. ప్రతి మహిళకు నైకా సందేశం స్పష్టంగా ఉంది %-% అందం అనేది ఇతరుల కోసం కాదు, మీ కోసం. మీరు ఏ వయస్సులో ఉన్నా, ఏ సందర్భంలో ఉన్నా, మీ అందాన్ని మీరిచ్చే నిర్వచనమే అసలైన శక్తి. దీపికా మరియు నైకా కలిసి అందాన్ని పంచుకునే ప్రయాణంలో ప్రతి మహిళకు స్ఫూర్తిగా నిలవాలని సంకల్పించారు.

## సింటెక్స్ స్మార్ట్ వాటర్ ట్యాంక్‌ను హైదరాబాద్‌లో ఆవిష్కరించారు



ప్రఖ్యాత నీటి నిల్వ పరిష్కారాల తయారీదారు సింటెక్స్, హైదరాబాద్‌లో తన నూతన ఆవిష్కరణ అయిన 'స్మార్ట్' టాంక్ను ప్రవేశపెట్టింది. ఇది 100% ఫుడ్-గ్రేడ్ వర్జిన్ ప్లాస్టిక్‌తో తయారయ్యిన టాంక్, ఇది ఆరోగ్యాన్ని ప్రాధాన్యం చేస్తూ, దుర్భరమైన ధరకు భద్రమైన నీటి నిల్వను అందిస్తుంది. మార్కెట్లో ఎన్నో చౌకైన ప్లాస్టిక్ టాంకులు అందుబాటులో ఉన్నప్పటికీ, అవి రీసైకిల్ చేసిన ప్లాస్టిక్‌తో తయారు చేయబడినవిగా ఉండటంతో, వాటి వినియోగం ఆరోగ్యానికి ముప్పుగా మారే అవకాశం ఉంది. రీసైకిల్ ప్లాస్టిక్ నుండి బిస్ఫెనాల్-ఏ (%బీపీఏ%), థలేట్లు, బెంజీన్, ఫార్మాల్డిహైడ్ వంటి విష పదార్థాలు విడుదలయ్యే అవకాశముంటుంది. ఇవి క్యాన్సర్, వాంతిక రోగాలు, శ్వాస సంబంధిత సమస్యలు, చర్మ వ్యాధులు వంటి ఆరోగ్య సమస్యలకు దారితీస్తాయి. ఈ నేపథ్యంలో, "స్మార్ట్ టాంక్"ను "సాఫ్, సేఫ్, సహీ" అనే నినాదంతో తీసుకొచ్చిన సింటెక్స్, వినియోగదారుల ఆరోగ్యాన్ని ప్రధానంగా పరిగణించి, గుణాత్మకమైన, శుభ్రమైన నీటి నిల్వకు మార్గం చూపింది. ఈ టాంక్ ప్రత్యేకంగా ఉన్న పొడవైన ఆకృతి ద్వారా తక్కువ స్థలాన్ని వినియోగించి ఎక్కువ నీటిని నిల్వ చేసే విధంగా రూపొందించబడింది.

# మదుపర్ల అప్రమత్తత.. ఏడోరోజూ నష్టాల్లో సూచీలు



దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు నష్టాల్లో ముగిశాయి. వరుసగా ఏడో రోజూ నష్టాలు చవిచూశాయి. ఉదయం లాభాల్లో మొదలైన సూచీ.. రోజంతా లాభనష్టాల మధ్య కదలాడింది. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా పరపతి విధాన సమీక్షా సమావేశం సోమవారం ప్రారంభమైన వేళ మదుపర్లు అప్రమత్తంగా వ్యవహరిస్తుండడంతో సూచీలు స్వల్ప నష్టాలతో మగిశాయి.ఉదయం సెన్సెక్స్ 80,588.77 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 80,426.46) లాభాల్లో ప్రారంభమైంది. ఇంట్రాడేలో 80,248.84 – 80,851.38 మధ్య చలించింది. చివరికి 61.52 పాయింట్ల నష్టంతో 80,364.94 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 19.80 పాయింట్ల నష్టంతో 24,634.90 వద్ద ముగిసింది. డాలరుతో రూపాయి మారకం విలువ 88.76గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో మారుతీ సుజుకీ, యాక్సిస్ బ్యాంక్, ఎల్అండ్‌టీ, ఐసీఐసీఐ బ్యాంక్, భారతీ ఎయిర్‌టెల్ షేర్లు ప్రధానంగా నష్టాలు చవిచూశాయి. టైటాన్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఎటెర్నల్, ట్రెంట్, బీఈఎల్ షేర్లు లాభపడ్డాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ 69.01 డాలర్ల వద్ద ట్రేడవుతుండగా.. బంగారం ఔన్సు 3810 డాలర్ల వద్ద కొనసాగుతోంది.

# వెటర్నరీ వ్యాక్సిన్ తయారీదారుల సంఘం వివిమా ఏర్పాటైనది



భారతదేశపు పశువైద్య వ్యాక్సిన్ పరిశ్రమలో మైలురాయిగా, వెటర్నరీ వ్యాక్సిన్ ఇండియా తయారీదారుల సంఘం (వివిమా)ను ఏర్పాటుచేశారు. ఇది లాభాపేక్షలేని, ప్రభుత్వేతర సంస్థగా వ్యవహరించనుంది. వెటర్నరీ వ్యాక్సిన్‌ల తయారీ, ఆవిష్కరణ, నాణ్యతను మెరుగుపరచడంలో, ప్రపంచ పోటీతత్వాన్ని పెంపొందించడంలో ఈ సంఘం కీలక పాత్ర పోషిస్తుంది. జంతు ఆరోగ్యాన్ని మెరుగుపరచడం ద్వారా జూనోటిక్ వ్యాధుల వ్యాప్తిని తగ్గించడమే కాక, గ్రామీణ ప్రజలకు ఆదాయ వనరులను మెరుగుపరచడంలో సహాయపడే దిశగా వివిమా కృషి చేస్తోంది. సెప్టెంబర్ 25న ఢిల్లీలో పశుసంవర్ధక శాఖతో వివిమా వ్యవస్థాపక సభ్యుల సమావేశాలు జరిగాయి. ఈ సమావేశాలలో కేంద్ర సహాయ మంత్రి, కార్యదర్శులు, కమిషనర్లు పాల్గొన్నారు. వివిమా, ఆత్మనిర్భర్ భారత్ లక్ష్యాన్ని ముందుకు తీసుకెళ్లేలా, స్వదేశీ పరిశోధన, సాంకేతికత, సరఫరా గొలుసు బలోపేతం ద్వారా పశువైద్య వ్యాక్సిన్‌ల ఉత్పత్తిలో భారతదేశాన్ని ప్రపంచ నాయకుడిగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తోంది. వివిమా అధ్యక్షుడు శ్రీ రాజీవ్ గాంధీ, ఉపాధ్యక్షుడు డాక్టర్ కె. ఆనంద్ కుమార్, సభ్యుడు డాక్టర్ సంజయ్ గవ్కరే మాట్లాడుతూ, భారతదేశపు వెటర్నరీ వ్యాక్సిన్ తయారీదారుల సమిష్టి గొంతుకగా వివిమా పనిచేస్తుందని స్పష్టం చేశారు. జంతువుల ఆరోగ్యంపై దృష్టి పెట్టి, ప్రభావవంతమైన రోగనిరోధక వ్యూహాల రూపకల్పన ద్వారా జంతువుల రక్షణతోపాటు మానవ ఆరోగ్యాన్ని కూడా కాపాడే లక్ష్యాన్ని వివిమా గౌరవంగా ముందుకు తీసుకెళ్తోంది. నాణ్యత, ఆవిష్కరణ, అంతర్జాతీయ ప్రమాణాల అనుసరణ ద్వారా భారతదేశాన్ని జంతు వ్యాక్సిన్ పరిశోధన మరియు ఉత్పత్తిలో ప్రపంచ కేంద్రంగా స్థాపించేందుకు వివిమా కట్టుబడి ఉన్నది. 'వన్ హెల్త్' అనే సమగ్ర ఆరోగ్య దృక్పథాన్ని అమలుచేస్తూ, ఈ సంఘం దేశీయంగా మరియు అంతర్జాతీయంగా ఆరోగ్య భద్రతను బలోపేతం చేయడంలో ముఖ్యపాత్ర పోషించనుంది.

# సాస్ క్రౌన్‌కు టైమ్స్ బిజినెస్ అవార్డు

### దక్షిణ భారత దేశంలో గుర్తించబడిన ల్యాండ్‌మార్క్ ప్రాజెక్ట్




హైదరాబాద్‌కు గర్వకారణంగా నిలిచిన సాస్ ఇన్‌ఫ్రా ప్రధాన ప్రాజెక్ట్ సాస్ క్రౌన్, టైమ్స్ బిజినెస్ అవార్డ్స్ 2025లో "దక్షిణ భారతదేశంలో ల్యాండ్‌మార్క్ ప్రాజెక్ట్" గా గౌరవించబడింది. ఇప్పటికే హైదరాబాద్ స్కైలైన్ రూపుదిద్దడంలో కీలక పాత్ర పోషించిన సాస్ ఇన్‌ఫ్రా, ఈ అవార్డుతో జాతీయ స్థాయిలో రియల్ ఎస్టేట్ ప్రతిభను చాటుకుంది. కోకాపేట్ గోల్డెన్ మైల్‌లో 57 అంతస్తులు, 235 మీటర్ల ఎత్తుతో నిర్మించిన ఈ గగనచుంబి భవనం, దక్షిణ భారతదేశంలో అత్యంత ఎత్తైన నివాస గృహంగా రికార్డు నెలకొల్పింది. ఆధునిక నిర్మాణకళ, ఆవిష్కరణాత్మక రూపకల్పన, విలాసవంతమైన వసతులతో నగర జీవన శైలికి సాస్ క్రౌన్ ఓ కొత్త ప్రమాణాన్ని నిర్దేశించింది.సాస్ ఇన్‌ఫ్రా వ్యవస్థాపకుడు డాక్టర్ జి. వి. రావు గారి దృష్టిలో ఇది కేవలం ఓ ప్రాజెక్ట్ కాదు, గౌరవం, ఆశయం, మరియు విజయం కలగలిసిన ఒక చిరస్థాయి కట్టడం. ఆయన తెలిపినట్లు, "సాస్ క్రౌన్ ఒక గగనచుంబి భవనం మాత్రమే కాదు %-% ఇది గర్వానికి, వారసత్వానికి, ప్రేరణకు ప్రతీక. హైదరాబాద్‌ను గ్లోబల్ రియల్ ఎస్టేట్ మ్యాప్‌పై నిలబెట్టే ప్రాజెక్ట్ ఇది."
ఈ అవార్డుతో సాస్ ఇన్‌ఫ్రా తన నిర్మాణ కృషిలో నూతన మైలురాళ్లను అధిగమించేందుకు, భావితరాల అవసరాలను దృష్టిలో ఉంచుకుని మరిన్ని సాంకేతికత, డిజైన్‌తో కూడిన ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టులను రూపొందించేందుకు కట్టుబడి ఉన్నట్లు స్పష్టం చేసింది.

# కాంటినెంటల్ హాస్పిటల్స్ లో ఘనంగా బతుకమ్మ సంబురాలు



హైదరాబాద్, 28 సెప్టెంబర్ , 2025: హైదరాబాద్ నానక్ రామ్ గూడ ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ లోని కాంటినెంటల్ హాస్పిటల్స్ లో బతుకమ్మ పండుగ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ వేడుకల్లో హాస్పిటల్ యాజమాన్యంతో పాటు డాక్టర్లు, సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు. సంప్రదాయ దుస్తులు ధరించి.. రంగు రంగుల పూలతో అలంకరించిన బతుకమ్మల చుట్టూ పాటలు పాడుతూ ఆటలాడుతూ సందడి చేశారు.తెలంగాణ సంస్కృతిలో భాగమైన బతుకమ్మ పండుగను ప్రతి ఏటా ఘనంగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందన్నారు కాంటినెంటల్ హాస్పిటల్స్ వ్యవస్థాపక చైర్మన్ డాక్టర్ గురు ఎన్ రెడ్డి. ప్రపంచవ్యాప్తంగా ఎన్నో పండుగలన్నా .. పూవులను పూజించే పండుగ ఒక్క మన తెలంగాణ బతుకమ్మ పండుగకే సొంతం అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ ఆయన బతుకమ్మ, దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

# భవిష్యత్తు నైపుణ్యాల కోసం హైదరాబాద్ ప్రొఫెషనల్స్




2025-26 ఆర్థిక సంవత్సరంలో హైదరాబాద్ ప్రొఫెషనల్స్, నూతన సాంకేతిక నైపుణ్యాలను నేర్చుకోవడంలో దేశాన్ని నాయకత్వం వహిస్తున్నారు. గ్రేట్ లెర్నింగ్ 'అప్స్కిల్లింగ్ ట్రెండ్స్ రిపోర్ట్' ప్రకారం, నగరంలో 90% మంది ప్రొఫెషనల్స్ కొత్త నైపుణ్యాలను నేర్చుకునే దిశగా ప్రణాళికలు రచించారు. గత ఏడాది బెంగళూరు, చెన్నై నడిపిన ట్రెండ్‌ను హైదరాబాద్ ఇప్పుడు అధిగమించి, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మెషిన్ లెర్నింగ్, సాఫ్ట్‌వేర్ డెవలప్‌మెంట్, సైబర్ సెక్యూరిటీ మరియు డేటా సైన్స్ వంటి రంగాల్లో అభ్యాసంపై ప్రత్యేక దృష్టి పెట్టారు.
ఇక నౌక్రీ జాబ్‌స్పీక్ నివేదిక ప్రకారం, స్టార్టప్‌లు మరియు యూనికార్న్ కంపెనీలు భారీగా ఉద్యోగావకాశాలు కల్పిస్తుండటంతో హైదరాబాద్ భారతదేశంలో జాబ్ గ్రోత్‌కు కీలక నగరంగా ఎదుగుతోంది. ఏటా 30% వృద్ధితో స్టార్టప్ నియామకాలు, యూనికార్న్ నియామకంలో 45% వృద్ధి చోటుచేసుకోవడం ఇందుకు నిదర్శనం. ఈ వృద్ధి సమయంలో, 87% మంది ప్రొఫెషనల్స్ తమ భవిష్యత్తు ఉద్యోగ భద్రత కోసం అప్స్కిల్లింగ్ అవసరమని భావిస్తుండగా, 77% మంది ఏఐ అభివృద్ధిని తమ కెరీర్‌కు సహాయకారిగా చూస్తున్నారు. వీరిలో చాలా మంది ఇప్పటికే జెనరేటివ్ ఏఐ సాధనాలను (చాట్‌జిపిటి, బార్డ్ వంటివి) రోజువారీ పనుల్లో ఉపయోగిస్తున్నారు %-% ముఖ్యంగా ఐడియా జనరేషన్, కంటెంట్ క్రియేషన్, డేటా విశ్లేషణ తదితరాల కోసం.
అలానే, హైదరాబాద్‌లో 5 మందిలో 2 మందికి పైగా ప్రొఫెషనల్స్ ప్రస్తుతం కొత్త ఉద్యోగ అవకాశాల కోసం యాక్టివ్‌గా వెతుకుతున్నారు. ఉద్యోగ భద్రత, జీతం, పని-జీవిత సమతుల్యత వంటి అంశాలు వారి నిర్ణయాలపై ప్రభావం చూపుతున్నాయి.
అయితే, అధిక పోటీ, తగిన జీతం లభించకపోవడం, అవసరమైన నైపుణ్యాల లోపం వంటి సవాళ్లు కూడా ఎదురవుతున్నాయి.
గ్రేట్ లెర్నింగ్ సహ వ్యవస్థాపకుడు హరి కృష్ణన్ నాయర్ మాట్లాడుతూ, "హైదరాబాద్ ఉద్యోగులు తమ కెరీర్ భవిష్యత్తును చాలా వ్యూహాత్మకంగా చూస్తున్నారు. ఏఐ, సాఫ్ట్‌వేర్, డేటా సైన్స్ వంటి విభాగాల్లో నైపుణ్యం అభివృద్ధి చేసుకోవడం ద్వారా వారు మారుతున్న ప్రపంచానికి సిద్ధమవుతున్నారు. ఇది ఒక స్ఫూర్తిదాయక దృక్పథం," అని తెలిపారు.ఈ నివేదిక దేశవ్యాప్తంగా 1,000 మందికి పైగా ప్రొఫెషనల్స్ పై నిర్వహించిన ప్రాథమిక పరిశోధన ఆధారంగా రూపొందించబడింది.

# కోకా-కోలా ఇండియా, ఐసిసి మహిళల వరల్డ్ కప్ 2025లో మైదాన్ సాఫ్ పునరుద్ధరణ



కోకా-కోలా ఇండియా, అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ (ఐసిసి)తో కలిసి ఐసిసి మహిళల వరల్డ్ కప్ 2025 లో తన ప్రముఖ "మైదాన్ సాఫ్" కార్యక్రమాన్ని తిరిగి ప్రవేశపెట్టింది. ఈ కార్యక్రమం భారతదేశంలో జరగబోయే మ్యాచ్‌ల స్టేడియాల వృత్తిపరమైన వ్యర్థ నిర్వహణ, రీసైక్లింగ్ ప్రమోషన్ మరియు పర్యావరణ పరిరక్షణను లక్ష్యంగా పెట్టుకుని ఉంటుంది. ఈ ప్రయత్నంలో ఎక్ సాత్ %-% ద ఎర్త్ ఫౌండేషన్, గ్రీన్‌మైనా, ఈకాన్స్కియస్, మరియు గో రివైస్ వంటి పర్యావరణ భాగస్వాములు కలిసి పనిచేస్తున్నారు.
ఫ్యాన్స్ కోసం రీసైకిల్ చేసిన ప్లాస్టిక్ ఉపయోగించి తయారైన సెల్ఫీ బూత్‌లు, పునరావృత పిఇటి బాటిల్స్ (ఆర్‌పిఇటి) నుంచి తయారైన దేశ జెండాలు, మరియు వ్యర్థాలను సరైన రీతిలో వర్గీకరించేందుకు వాలంటీర్ల సహాయం వంటి చర్యల ద్వారా ఈ ఉద్యమం క్రికెట్ గేమ్‌ను పర్యావరణ స్నేహపూర్వకంగా మార్చటానికి స్ఫూర్తి ఇస్తుంది. కోకా-కోలా ఇండియా వైస్ ప్రెసిడెంట్ దేవ్యానీ రానా మాట్లాడుతూ, ఈ కార్యక్రమం క్రికెట్ అభిమానులకు మౌలికంగా స్వచ్ఛందమైన, బాధ్యతాయుతమైన రీసైక్లింగ్ అలవాట్లను పెంపొందించడంలో కీలకంగా ఉంటుందని చెప్పారు. ఐసిసి యొక్క చీఫ్ కమర్షియల్ ఆఫీసర్ అనురాగ్ దహియా కూడా ఈ భాగస్వామ్యం ద్వారా క్రికెట్ క్రీడలో సామాజిక బాధ్యతను పెంపొందించే అవకాశాలను వివరించారు.ఈ ప్రయత్నాలు ఐసిసి మెన్స్ వరల్డ్ కప్ 2023లో కోకా-కోలా ఇండియా నిర్వహించిన పెద్ద ఎత్తున వ్యర్థ నిర్వహణ కార్యక్రమానికి ఆధారం. మైదాన్ సాఫ్ ద్వారా కోకా-కోలా భారతదేశంలో పర్యావరణ పరిరక్షణకు ఒక బలమైన మోడల్‌ను సృష్టిస్తూ, పెద్ద స్థాయిలో జరిగిన ఈ క్రీడా వేడుకలను మరింత సుస్థిరంగా మారుస్తోంది.

# డిజిటల్ ప్రెస్ సర్టిఫికేషన్ కోసం కెనాన్, ఫ్యూచర్ స్కూల్స్ సంయుక్త ప్రయాణం




కెనాన్ ఇండియా మరియు ఫ్యూచర్ స్కూల్స్ కలిసి భారతదేశంలో డిజిటల్ ప్రింటింగ్ రంగానికి ప్రత్యేకమైన సర్టిఫికేషన్ ప్రోగ్రామ్‌ను ప్రారంభించాయి. ఈ ప్రోగ్రామ్ ద్వారా డిజిటల్ ప్రెస్ ఆపరేటర్లు, సూపర్‌వైజర్లు, మేనేజర్లకు నైపుణ్యాలను పెంపొందించి, పరిశ్రమలో ఉన్న నైపుణ్య లోటును తీర్చడమే లక్ష్యం. ఆన్‌లైన్ కోర్సులు, అంచనాలు, ప్రాక్టికల్ పరీక్షల ద్వారా ఈ సర్టిఫికేషన్ అందజేయబడుతుంది.ఈ ప్రోగ్రామ్ ద్వారా ప్రింటింగ్ రంగంలో నూతన నైపుణ్యాలతో సర్టిఫైడ్ ప్రొఫెషనల్స్‌గా మారి, వారి ఉద్యోగ అవకాశాలు మరింత మెరుగవుతాయి. సర్టిఫైడ్ నిపుణులు వ్యర్థాలు తగ్గిస్తూ, నాణ్యతను పెంచుతూ, ఉత్పాదకత మరియు రాబడి పెంచగలరు. ప్రింటింగ్ యంత్రాలు, ఇన్క్ నియంత్రణపర్యావరణ నిర్వహణ వంటి విభాగాల్లో విస్తృత శిక్షణ అందించబడుతుంది.కెనాన్ ఇండియాకు చెందిన సీనియర్ డైరెక్టర్ శ్రీ సుకుమరణ్ ప్రకారం, సాంకేతికతతోపాటు నైపుణ్యం కలిగిన వృత్తిపరులే పరిశ్రమను గ్లోబల్ స్థాయికి తీసుకువెళ్తారు. ఫ్యూచర్ స్కూల్స్ వారు ఈ ప్రోగ్రామ్ ద్వారా ప్రింటింగ్ రంగంలో భవిష్యత్తు నాయకులను తయారుచేస్తున్నారు. వారి ప్రధాన సలహాదారు జోస్ థామస్, నైపుణ్యమే పరిశ్రమ ఎదుగుదలకు కీలకం అని తెలిపారు.ఫ్యూచర్ స్కూల్స్ సీఈవో కులక్కడ ప్రదీప్, ఈ ప్రోగ్రామ్ ఇండియన్ ప్రింటింగ్ రంగంలో నైపుణ్య లోటును దూరం చేసే సమర్థమైన యత్నం అని పేర్కొన్నారు. నవంబర్ 2025 నుండి ప్రారంభమయ్యే ఈ సర్టిఫికేషన్ కోసం రిజిస్ట్రేషన్లు ప్రారంభమయ్యాయి. ప్రోగ్రామ్ వివరాలు, ఫీజులు వెబ్‌సైట్ ద్వారా అందుబాటులో ఉన్నాయి.ఈ చొరవతో, ఫ్యూచర్ స్కూల్జ్ మరియు కానన్ ఇండియా నైపుణ్యం కలిగిన డిజిటల్ ప్రింటింగ్ నిపుణుల కొరత అనే సవాళ్లను కూడా పరిష్కరిస్తాయి – అదే సమయంలో డిజిటల్ ప్రింటింగ్‌లో నైపుణ్యానికి ఒక బెంచ్‌మార్క్‌ను సృష్టిస్తాయి.

## భారత పునఃనవీకరణ శక్తికి గాలిశక్తి ఆధారస్థంభం




విండర్జీ ఇండియా 2025 అక్టోబర్ 29 నుంచి 31 వరకు చెన్నై ట్రేడ్ సెంటర్‌లో నిర్వహించబడుతున్న గాలిశక్తి రంగానికి చెందిన అంతర్జాతీయ వాణిజ్య ప్రదర్శన మరియు సమావేశం. ఈ కార్యక్రమం భారత గాలిశక్తి రంగంలో గణనీయమైన పురోగతిని ప్రతిబింబిస్తూ, దేశీయ విదేశీ నిపుణులు, పాలకులు, పరిశ్రమ నాయకులు, సాంకేతిక పరిజ్ఞానములు కలిగి ఉన్న ప్రదాతల మధ్య సహకారానికి వేదికగా నిలుస్తోంది. డెన్మార్క్, జర్మనీ, స్పెయిన్ వంటి దేశాల నుండి భాగస్వాములు పాల్గొనడం ద్వారా ఈ ప్రదర్శనకు అంతర్జాతీయ ప్రాముఖ్యత కలిగింది. 350 పైగా కంపెనీలు ప్రదర్శనలో పాల్గొంటుండగా, 15,000కి పైగా సందర్శకులు హాజరయ్యే అవకాశం ఉంది. "ఆత్మనిర్భర్తకు దారితీసే విధానాలు, భాగస్వామ్యాలు" అనే అంశంతో జరిగిన సదస్సులో పలు ముఖ్యమైన చర్చలు, మేధోమథనలు నిర్వహించబడ్డాయి. కేంద్ర మంత్రులు ప్రహ్లాద్ జోషి మరియు శ్రీపాద్ నాయిక్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. గాలిశక్తి సామర్థ్యాన్ని 100 గిగావాట్లకు పెంచే దిశగా విధానపరమైన మార్గాలు, పెట్టుబడి అవకాశాలు, సరఫరా దారుల విస్తరణ, మహిళా నాయకుల ఆధ్వర్యంలో కొత్త దిశలు అనే అంశాలపై చర్చించబడింది. గాలి పరికరాలపై జీఎస్టీ తగ్గింపు వంటి ప్రభుత్వ ప్రోత్సాహక చర్యలు రంగాన్ని మరింత అభివృద్ధి దిశగా నడిపిస్తున్నాయి. కర్ణాటక భాగస్వామ్య రాష్ట్రంగా వ్యవహరించగా, పలు ప్రముఖ సంస్థలు ఈ కార్యక్రమానికి మద్దతుగా ఉన్నారు. భారత్ యొక్క నెట్ జీరో లక్ష్యాలను చేరుకునే దిశగా ఇది ఒక ప్రేరణాత్మక వేదికగా నిలుస్తోంది.

## మహీంద్రా సామ్పో విక్రయం: కొత్త మార్గాలకు దారితీస్తుంది

Mahindra
Rise.

2025 సెప్టెంబర్ 29న ముంబైలో మహీంద్రా అండ్ మహీంద్రా లిమిటెడ్ (ఎం – ఎం) తన పూర్తిగా అనుబంధ సంస్థ అయిన ఫిన్లాండ్‌కు చెందిన సామ్పో రోజెన్‌లెవ్ ఓయ్ (సామ్పో) లోని మొత్తం వాటాను టెరా యతిరిమ్ టెక్నాలజీ హోల్డింగ్ అనోనిమ్ శిర్కేటి (టెరా) అనే సంస్థకు విక్రయించేందుకు షేర్ కొనుగోలు ఒప్పందం కుదుర్చుకుంది. ఈ ఒప్పందం పూర్తైన తరువాత, సామ్పో ఇకపై మహీంద్రాకు చెందిన అనుబంధ సంస్థగా ఉండదు. ఈ వ్యాపార విరమణ ఎం %డ% ఎం యొక్క దీర్ఘకాలిక వ్యూహాలకు అనుగుణంగా ఉంది, తద్వారా సంస్థ తన ప్రధాన వ్యాపార రంగాలపై దృష్టి కేంద్రీకరించనుంది. సామ్పో ద్వారా అభివృద్ధి చేసిన కొన్ని ముఖ్యమైన సాంకేతిక పరిజ్ఞానాలు మహీంద్రా వ్యవసాయ యంత్రాల తయారీలో కీలక పాత్ర పోషించాయి. ఫిన్లాండ్ మార్కెట్ పై గొప్ప అవగాహన ఉన్న సామ్పో కొత్త యజమాన్యంతో మరింత ఆవిష్కరణలు, వృద్ధి మార్గాలను అన్వేషించగలదని మహీంద్రా భావిస్తోంది.

## భారత సైక్లర్లకు ప్రత్యేకంగా డెకాథ్లాన్ ఎక్స్‌ప్లోర్ సిరీస్



భారతదేశంలో ఆరోగ్య పరిరక్షణ కోసం 40% మంది సైక్లింగ్ చేస్తున్న సందర్భంలో, డెకాథ్లాన్ తన తొలి రాక్‌రైడర్ సిరీస్ అయిన "ఎక్స్‌ప్లోర్ సిరీస్"ను ఈ పండుగ కాలంలో భారత మార్కెట్‌కు అందించింది. ఇది పూర్తిగా భారత సైక్లర్ల అవసరాలకు అనుగుణంగా భారతదేశంలోనే రూపకల్పన చేసి, అసెంబుల్ చేసిన తొలి సిరీస్ కావడం విశేషం. డెకాథ్లాన్ భారతదేశపు మార్ఫాలజీ, భౌగోళిక పరిస్థితులు, వినియోగదారుల అలవాట్లు ఆధారంగా చేపట్టిన లోతైన పరిశోధన ఆధారంగా ఈ బైక్‌లు రూపొందించబడ్డాయి. వీటిలో మూడు ముఖ్య మోడల్స్ ఉన్నాయి: ఎక్స్‌ప్ల్ 50 ట్రయిల్ మరియు అర్బన్ రైడింగ్‌కు అనుకూలమైన అల్యూమినియం ఫ్రేముతో, ఎక్స్‌ప్ల్ 40 రిలాక్స్‌డ్ లెజర్ రైడింగ్ కోసం ప్లష్ సీటుతో మరియు ఎక్స్‌ప్ల్ 30 రోజువారీ వినియోగానికి బలమైన స్టీల్ ఫ్రేముతో రూపొందించబడింది. సౌకర్యం, నియంత్రణ, మల్టీ-టెరైన్ పనితీరు మరియు నమ్మకదగిన బ్రేకింగ్ వంటి లక్షణాలు ఈ సిరీస్‌ను ప్రత్యేకంగా నిలబెట్టాయి. సైక్లింగ్ ఇప్పుడు కేవలం ప్రయాణం కాదు, అది ఒక జీవనశైలి ఎంపికగా మారుతోంది. ఈ సిరీస్ భారత యువతకు ఆరోగ్యం, అన్వేషణ, ఆటవిక రైడింగ్‌కు ఆదర్శవంతమైన భాగస్వామిగా నిలుస్తుంది.

## ఏడబ్ల్యూఎస్ స్పేస్ యాక్సిలరేటర్‌లో భారత స్టార్టప్‌లు దూసుకెళ్తున్నాయి




ఏమాజాన్ వెబ్ సర్వీసెస్ (ఏడబ్ల్యూఎస్) 2025 సంవత్సరం కోసం ప్రకటించిన "ఏడబ్ల్యూఎస్ స్పేస్ యాక్సిలరేటర్: ఎపిజె" కార్యక్రమంలో ఆసియా-పసిఫిక్ ప్రాంతంలోని 67 స్టార్టప్‌లను ఎంపిక చేసింది, ఇందులో 42 భారతీయ స్టార్టప్‌లు ఉండటం విశేషం. సెప్టెంబర్ 19న ప్రారంభమైన ఈ 10 వారాల వర్చువల్ ప్రోగ్రామ్ నవంబర్ 28 వరకు కొనసాగుతుంది, చివరగా "డెమో డే"లో ప్రదర్శన చేయనున్నారు. ఈ ప్రోగ్రామ్ భాగంగా స్టార్టప్‌లు ఏడబ్ల్యూఎస్ ఆధ్వర్యంలో డాలర్లు %వి%100,000 వరకు క్రెడిట్లు, సాంకేతిక మార్గదర్శనం, బిజినెస్ మెంటారింగ్, పెట్టుబడి అవకాశాలు మరియు అంతరిక్ష రంగ నిపుణులతో నెట్‌వర్కింగ్ అవకాశాలను పొందతాయి. భారతదేశం నుండి ఎంపికైన స్టార్టప్‌లు మిషన్ మేనేజ్‌మెంట్, జియోస్పేషియల్ అనలిటిక్స్, రాకెట్ టెక్నాలజీ, శాటిలైట్ సర్వీసులు, క్వాంటం కమ్యూనికేషన్, స్పేస్ డిబ్రిస్ మేనేజ్‌మెంట్, ఎడ్జ్ కంప్యూటింగ్, మరియు ఎఐ ఆధారిత వ్యవసాయ పరిష్కారాలు వంటి విభిన్న విభాగాల్లో నూతన ఆవిష్కరణలను అభివృద్ధి చేస్తున్నాయి. భారతదేశంలోని అంతరిక్ష రంగానికి కేంద్ర ప్రభుత్వం మద్దతుతో భారీ మార్పులు వస్తుండగా, స్థలం లోపల వంటి సంస్థల ఆధ్వర్యంలో ప్రైవేట్ రంగానికి అవకాశాలు విస్తరిస్తున్నాయి. ఏడబ్ల్యూఎస్ యొక్క ఈ యాక్సిలరేటర్ ప్రోగ్రామ్ వల్ల భారత స్టార్టప్‌లకు గ్లోబల్ మార్కెట్లకు నేరుగా ప్రాప్యత లభించనుండగా, క్లౌడ్ ఆధారిత పరిష్కారాలను వేగంగా అభివృద్ధి చేయగల సామర్థ్యం కూడా పెరుగుతుంది. అంతరిక్ష రంగంలో భారత్ వేగంగా ఎదుగుతూ, అప్రతిహతంగా అంతర్జాతీయ స్థాయిలో తన ముద్ర వేసే దిశగా ఈ కార్యక్రమం ఒక కీలక మైలురాయి అవుతుంది.

## పేటీఎంలో ప్రతి చెల్లింపుతో గోల్డ్ కోయిన్స్ జమ అవుతాయి




పేటీఎం, భారతదేశంలో విశ్వసనీయమైన పేమెంట్స్ యాప్, ప్రతీ చెల్లింపుతో గోల్డ్ కోయిన్స్ ఇస్తూ వినూత్న కార్యక్రమాన్ని ప్రారంభించింది. ప్రతీ ట్రాన్సాక్షన్ విలువలో 1% మేర గోల్డ్ కోయిన్స్ సాధించి వాటిని పేటీఎం డిజిటల్ గోల్డ్‌గా వెంటనే మార్చుకోవచ్చు. షాపుల్లో స్కాన్ అండ్ పే, ఆన్‌లైన్ కొనుగోళ్లు, మనీ ట్రాన్స్‌ఫర్స్, రీఛార్జీలు, బిల్లు చెల్లింపులు సహా ప్రతి రకాల చెల్లింపులకు ఇది వర్తిస్తుంది. ప్రత్యేకంగా యూపీఐ ద్వారా క్రెడిట్ కార్డ్, రూపే క్రెడిట్ కార్డులతో చెల్లించినప్పుడు డబుల్ గోల్డ్ కోయిన్స్ పొందవచ్చు. ఈ పథకం ఆదాయ భద్రతను పెంచుతూ, ఆర్థిక స్వయం ఆధారిత భారత్ దిశగా దారితీస్తుంది. ప్రభుత్వ ఆర్థిక సంస్కరణలతో ఇంటి మరియు వ్యాపారాలలో సార్వత్రిక ఆదా సృష్టించడంతో, ఇప్పుడు ఆ ఆదా డిజిటల్ గోల్డ్ రూపంలో పెట్టుబడిగా మారుతుంది. దీని వల్ల ప్రజలు తమ రోజువారీ ఖర్చులను పొదుపుగా మార్చి, దీర్ఘకాలిక సంపదను సుస్థిరంగా పెంపొందించుకునే అవకాశం కలుగుతుంది.

## సామ్‌సంగ్ సూపర్ బిగ్ సెలబ్రేషన్స్ టీవీలు ఆఫర్లు




సామ్‌సంగ్ సంస్థ ఈ దివాళి పండుగల సందర్భంగా తన సూపర్ బిగ్ సెలబ్రేషన్స్ క్యాంపెయిన్ ద్వారా విజన్ ఏఐ ఆధారిత పెద్ద స్క్రీన్ టీవీలపై భారీ ఆఫర్లు అందిస్తోంది. అక్టోబర్ 31, 2025 వరకు ఈ ఆఫర్లు జారీ ఉంటాయి. ఎంపిక చేసిన బ్యాంకు కార్డులతో టీవీ కొనుగోలుపై 20% వరకు క్యాష్ బ్యాక్, 92,990 రూపాయల విలువైన సామ్‌సంగ్ సౌండ్‌బార్ లేదా 1,40,490 రూపాయల విలువైన విజన్ ఏఐ టీవీ ఉచితంగా పొందే అవకాశం ఉంటుంది. అందరూ సులభంగా కొనుగోలు చేసుకోవడానికి నెలకు రూ. 990 నుండి ఈఎంఐ ఎంపికలు, 3 సంవత్సరాల వారంటీ, జీరో డౌన్ పేమెంట్, 1 ఈఎంఐ ఆఫ్ వంటి సౌకర్యాలు కూడా ఉన్నాయి. సామ్‌సంగ్ విజన్ ఏఐ టెక్నాలజీ యూనివర్సల్ జెస్టర్ కంట్రోల్, ఏఐ ఆధారిత చిత్రముద్రణ మెరుగుదల, జనరేటివ్ ఆర్ట్ వాల్‌పేపర్లు వంటి విశేషాలు అందిస్తాయి. ఈ టీవీలు క్వాంటం డాట్ టెక్నాలజీతో 100% రంగు పరిమాణం, టువ్ రైన్‌లాండ్ సర్టిఫికేషన్ కలిగి ఉండి, పర్యావరణ హితమైన పదార్థాలతో తయారయ్యాయి.

## ఆమెజాన్ ఫ్రెష్ 270 నగరాలకు విస్తరణ ప్రకటించింది

ఆమెజాన్ ఇండియా తన ఆహార సరుకుల సేవ అయిన ఆమెజాన్ ఫ్రెష్‌ను దేశవ్యాప్తంగా 270 కంటే ఎక్కువ నగరాలకు విస్తరించినట్లు ప్రకటించింది. గత రెండు సంవత్సరాల్లో సేవ విస్తరణలో 4.5 రెట్లు, ఉత్పత్తుల ఎంపికలో 10 రెట్లు పెరిగింది. తాజా విస్తరణలో గోరఖ్‌పూర్, డెహ్రాడూన్, నెల్లూరు, తిరుపతి, హుబ్లీ, కోడగు, వారంగల్, అసన్సోల్ వంటి అనేక నగరాలు చేరాయి. వినియోగదారులు తాజాగా పండ్లు, కూరగాయలు, ధాన్యాలు, డైరీ ఉత్పత్తులు, ప్యాకేజ్డ్ ఫుడ్స్, స్వీట్‌లు, ప్రాంతీయ ప్రత్యేకతలతో సహా 40,000 కంటే ఎక్కువ ఉత్పత్తులను రెండు గంటల డెలివరీ స్లాట్లలో ఆర్డర్ చేయొచ్చు. 13,000కి పైగా రైతులతో నేరుగా భాగస్వామ్యం, నాణ్యతా నియంత్రణకు నాలుగు దశల ప్రక్రియ, మరియు 3,000కు పైగా ప్రాంతీయ ఫేవరెట్లను అందించడం ద్వారా మహిళలు, కుటుంబాలు తమ నిత్యావసరాలను సులభంగా ఆన్‌లైన్‌లో కొనుగోలు చేయగలుగుతున్నారు.



ఎదుర్కొన్న ప్రతిదాన్ని మార్చలేము,
కానీ దానిని ఎదుర్కొనే వరకు ఏదీ
మార్చలేము."
జేమ్స్ బాల్డ్విన్



"నువ్వు చేసేది తేడాను
కలిగిస్తుందని భావించి ప్రవర్తించు.
అది జరుగుతుంది."
విలియం జేమ్స్



"మనసే ప్రతిదీ. నువ్వు
ఏమి అవుతావని
అనుకుంటున్నావో అది."
బుద్ధుడు

# మెలోని ఆత్మకథకు మోడీ ముందుమాట

- ఐ యామ్ జార్జియా - మై రూట్స్, మై ప్రిన్సిపల్స్"కు మన్‌కి బాత్ స్ఫూర్తి
- త్వరలో దేశంలో అందుబాటు లోకి రానున్న భారతీయ ఎడిషన్
- ఇటాలియన్ ప్రధాన మంత్రి జార్జియా నాకు మంచి స్నేహితురాలని ప్రధాని వ్యాఖ్యలు



న్యూఢిల్లీ: భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీకి ప్రపంచ దేశాధినేతలతో మంచి సంబంధాలు ఉన్నాయి. ఇటాలియన్ ప్రధాన మంత్రి జార్జియా మెలోని, ఇండియా ప్రధాని నరేంద్ర మోడీ మంచి స్నేహితులనే విషయం తెలిసిన విషయమే. తాజాగా ఇటాలియన్ ప్రధాన మంత్రి మెలోని జీవిత్ర చరిత్ర "ఐ యామ్ జార్జియా %-% మై రూట్స్, మై ప్రిన్సిపల్స్" కు మోడీ ముందుమాట రాశారు. ఈసందర్భంగా ప్రధాని మోడీ మాట్లాడుతూ.. తన రేడియో కార్యక్రమం "మన్ కీ బాత్" శీర్షిక నుంచి ప్రేరణ పొందిన పుస్తకం ఇది అని ఆయన తెలిపారు. రూపా పబ్లికేషన్స్ ఈ పుస్తకాన్ని ప్రచురిస్తుంది. జార్జియా మెలోని ఆత్మకథ భారతీయ ఎడిషన్ త్వరలో దేశంలో అందుబాటులోకి రానుంది. ఇది నాకు దక్కిన గౌరవం: మోడీ ఈ ప్రత్యేక పుస్తకానికి ముందుమాట రాయడం తనకు దక్కిన గౌరవంగా భావిస్తున్నానని ప్రధానమంత్రి నరేంద్రమోదీ పేర్కొన్నారు. ముందుమాటలో ఇటాలియన్ ప్రధానమంత్రి జార్జియా మెలోనిని దేశభక్తురాలిగా, అత్యుత్తమ సమకాలీన నాయకురాలిగా ప్రధాని మోదీ అభివర్ణించారు. పుస్తకం ముందుమాటలో గత 11 ఏళ్లుగా తాను అనేక మంది ప్రపంచ నాయకులను కలిశానని ప్రధాని మోదీ పేర్కొన్నారు. "పీఎం మెలోనీ జీవితం, నాయకత్వం కాలంతో సంబంధం లేని సత్యాలను మనకు గుర్తుచేస్తాయి. ఈ ఉత్తేజకర జీవిత చరిత్రకు భారత్లో మంచి ఆదరణ లభిస్తుంది" అని వివరించారు. భారతదేశంలో ప్రజలు ఆమెను ఒక అద్భుతమైన సమకాలీన రాజకీయ నాయకురాలిగా, దేశభక్తి స్ఫూర్తికి ఉదాహరణగా చూస్తారని చెప్పారు. సాంస్కృతిక వారసత్వం, సమానత్వంపై ఆమెకు అమితమైన విశ్వాసం ఉందని కొనియాడారు. జార్జియా మెలోని ఆత్మకథ అసలు వెర్షన్ 2021 లో రాశారు. ఆ సమయంలో ఇటలీ ప్రధాన మంత్రి జార్జియా మెలోని ప్రతిపక్ష నాయకురాలు. ఆ తర్వాత జరిగిన సార్వత్రిక ఎన్నికలలో ఆమె ఇటలీకి మొదటి మహిళా ప్రధానమంత్రి అయ్యారు. 2025 జూన్లో దీనిని అమెరికాలో విడుదల చేశారు. అప్పుడు అగ్రరాజ్యానికి అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ ఉన్నారు. ఆయన పెద్ద కుమారుడు ఈ బుక్కు ముందుమాట రాశారు. ఈ పుస్తకంలో మెలోనీ తాను ఎదుర్కొన్న సవాళ్లు, ఎన్నికల ప్రచార సమయంలో గర్భిణిగా, అవివాహితురాలైన తల్లిగా ఎదుర్కొన్న ఇబ్బందులను ప్రస్తావించారు. కాగా.. మోదీ, మెలోనీలు దిగిన ఫొటోలు ఎప్పుడూ నెట్టింట్లో ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తాయన్న సంగతి తెలిసిందే. యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్లోని దుబాయ్ వేదికగా జరిగిన 'కాప్ 28' సదస్సు సందర్భంగా వీరిద్దరూ సెల్ఫీ తీసుకున్నారు. దీన్ని మెలోని ఎక్స్లో షేర్ చేశారు. దానికి మెలోడీ (ఇద్దరి పేర్లలోని అక్షరాలు కలిసేలా) అనే హ్యాష్ట్యాగ్ను జత చేశారు. అప్పటినుంచి ఈ చ%వీవశ్రీశీ×అ% పదం ట్రెండ్ అయ్యింది. నాటి ఫొటోపై ప్రధాని మోదీ కూడా స్పందిస్తూ.. "స్నేహితుల్ని కలుసుకోవడం ఎల్లప్పుడూ సంతోషంగా ఉంటుంది" అని బదులిచ్చారు. ఇటలీ, కెనడాలో జరిగిన జీ7 సదస్సులోనూ వీరు దిగిన ఫొటోలు నెట్టింట చక్కర్లు కొట్టాయి.

# శబరిమల భక్తులకు గుడ్ న్యూస్

## ఇకపై నేరుగా ఇంటి నుంచే ప్రసాదాలు బుక్ చేసుకోవచ్చు!

- ఇంటికే అయ్యప్ప ప్రసాదం
- ఆన్‌లైన్ బుకింగ్ వ్యవస్థను ప్రారంభించిన ట్రావెన్కోర్ దేవస్థానం బోర్డు
- ఇంటి నుంచే ప్రసాదాలు బుక్ చేసుకోవచ్చని ప్రకటన
- నేరుగా వెళ్లలేని భక్తులకు ఇది ఉపయోగకరం
- దేవస్థానం కార్యకలాపాలను డిజిటలైజ్ చేస్తున్నామన్న బోర్డు

శబరిమల : శబరిమల భక్తులకు గుడ్ న్యూస్. ట్రావెన్కోర్ దేవస్వం బోర్డు కౌంటర్ బిల్లింగ్ మాడ్యూల్ను ప్రారంభించింది. దీనితో ట్రావెన్కోర్ దేవస్థానం పరిధిలోని దేవాలయాల్లోని అన్ని ప్రసాదాలను భక్తులు ఇంటి నుంచే బుక్ చేసుకునే అవకాశాన్ని కల్పించింది. శబరిమల లాంటి అత్యంత రద్దీగా ఉండే దేవాలయాలకు నేరుగా వెళ్లలేని భక్తులకు ఇది ఉపయోగకరంగా ఉంటుందని దేవస్థానం తెలిపింది.
ఆధునిక సాంకేతికతను ఉపయోగించుకుని భక్తుల సౌలభ్యం కోసం తాము కౌంటర్ బిల్లింగ్ మాడ్యూల్ను ప్రారంభించామని, మొత్తం దేవస్థానం కార్యకలాపాలను డిజిటలైజ్ చేస్తున్నామని బోర్డు పేర్కొంది. కొట్టారక్కర శ్రీ మహాగణపతి ఆలయంలో కేరళ ఆర్థిక మంత్రి కె.ఎన్.బాలగోపాల్ కౌంటర్ బిల్లు మాడ్యూల్ను ప్రారంభించారు. దేవస్వం బోర్డు అధ్యక్షుడు పి.ఎస్. ప్రశాంత్ ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ట్రావెన్కోర్ దేవస్వం పరిధిలోని దేవాలయాల్లో భక్తులు ఇకపై అన్ని ప్రసాదాలను ఆన్లైన్లో బుక్ చేసుకోవచ్చని తెలిపారు.

**త్వరలోనే అమల్లోకి!**

కౌంటర్ బిల్లింగ్ మాడ్యూల్ ఒక నెలలోపు పని చేయడం ప్రారంభిస్తుందని ఈ సందర్భంగా దేవస్వం బోర్డు అధ్యక్షుడు తెలిపారు. "మొదట ఈ సౌకర్యం ప్రధాన దేవాలయాల్లో అందుబాటులోకి తెస్తాం. ఆరు నెలల తరువాత ట్రావెన్కోర్ దేవస్వం బోర్డు పరిధిలోని మొత్తం 1252 దేవాలయాలకు ఈ సేవలను విస్తరిస్తాం. ట్రావెన్కోర్ దేవస్వం బోర్డు ప్లాటినం జూబ్లీ సంవత్సరంలోకి అడుగుపెట్టిన సందర్భంగా, దేవస్థానం కార్యకలాపాలు అన్నింటినీ డిజిటలైజ్ చేస్తున్నారు. ఇందులో భాగంగానే నైవేద్యాలను ఆన్లైన్లో బుక్ చేసుకునే సౌకర్యం కల్పిస్తున్నాం" అని ఆయన అన్నారు.

**ఎన్ఐసీ సహకారంతో!**

ప్రభుత్వ సంస్థ అయిన నేషనల్ ఇన్ఫర్మేషన్ సెంటర్ (ఎన్ఐసీ) ట్రావెన్కోర్ దేవస్వం కోసం క్లౌడ్ ఆధారిత సాఫ్ట్వేర్ను రూపొందించింది. ఇది ఆన్లైన్ బిల్లింగ్తోపాటు దేవాలయాల్లోని తిరువాభరణం లాంటి విలువైన వస్తువుల సమాచారాన్ని, ఆలయ భూములకు సంబంధించిన సమాచారాన్ని కూడా అందిస్తుంది.

**ప్రతి ఆలయానికి ఓ సొంత వెబ్సైట్!**

డిజిటలైజేషన్లో భాగంగా ప్రతి ఆలయానికి ఓ ప్రత్యేకమైన వెబ్సైట్ రూపొందిస్తున్నారు. ఇందులో సదరు ఆలయానికి సంబంధించిన సమాచారం మొత్తం ఉంటుంది. అందువల్ల ట్రావెన్కోర్ దేవస్వం బోర్డులో ఉన్న అన్ని ఆలయాల సమాచారాన్ని, కార్యకలాపాలను ఒక ఏకీకృత వ్యవస్థ ద్వారా తనిఖీ చేయడం



సాధ్యమవుతుంది. మరీ ముఖ్యంగా ఆలయ కార్యకలాపాలు, భక్తులకు అందించే సేవలు మరింత పారదర్శకంగా, సమర్థవంతంగా అమలు చేయడానికి వీలవుతుంది అని దేవస్థానం బోర్డు పేర్కొంది.

**తమిళనాడు దేవాలయాలకు కూడా!**

కౌంటర్ బిల్లింగ్ మాడ్యూల్ అనేది ఇంటిగ్రేటెడ్ టెంపుల్ మేనేజ్మెంట్ సిస్టమ్ (ఐటీఎంఎస్) కింద రూపొందించిన మొదటి మాడ్యూల్. ఎన్ఐసీ చెన్నై యూనిట్ దీనిని అభివృద్ధి చేసింది. వాస్తవానికి ఈ సాఫ్ట్వేర్ను ఇప్పటికే తమిళనాడుతో సహా వివిధ రాష్ట్రాల్లోని దాదాపు 10వేల దేవాలయాల్లో ఉపయోగిస్తున్నారు. ఇప్పుడు ఈ సాఫ్ట్వేర్ను కేరళ దేవాలయల పూజా పద్ధతులు, ఆచారాలకు అనుగుణంగా మార్పులు చేశారు. ట్రావెన్కోర్ దేవస్వం బోర్డు ముఖ్య ఐటీ సలహాదారు డాక్టర్ వినోద్ భట్టతిరిపాద్ నేతృత్వంలోని అధికారుల బృందం ప్రత్యేకంగా ఎన్ఐసీతో చర్చించి ఈ సాఫ్ట్వేర్లో కీలక మార్పులు చేయించింది. బోర్డు పరిధిలోని ఆలయాల ఆస్తులను, వస్తున్న ఆదాయాలను రక్షించడమే లక్ష్యంగా ఉంచుకుని సాఫ్ట్వేర్ డిజైన్లో మార్పులు, చేర్పులు చేయించినట్లు బోర్డు తెలిపింది.

# యాపిల్ ఐఫోన్ల తయారీకి అడ్డాగా భారత్

- ఇక దండిగా ఉద్యోగాలు వచ్చేస్తున్నాయ్!
- అమెరికా, చైనాలో మాత్రమే ఉత్పత్తికి ప్రసిద్ధి చెందిన ఆపిల్,
- ఇప్పుడు భారత్‌లో కూడా ఉనికిని వేగంగా విస్తరిస్తోంది.
- ఒకప్పుడు ఆపిల్ ఐఫోన్లకు భారత్ కేవలం మార్కెట్ మాత్రమే
- కానీ ఇప్పుడు భారత్ ఆపిల్‌కు ప్రధాన తయారీ కేంద్రంగా మారనున్న వైనం



హైదరాబాద్ : ఒకప్పుడు అమెరికా, చైనాలో మాత్రమే ఉత్పత్తికి ప్రసిద్ధి చెందిన ఆపిల్, ఇప్పుడు భారత్లో కూడా తన ఉనికిని వేగంగా విస్తరిస్తోంది. నిజానికి, ఒకప్పుడు ఆపిల్ ఐఫోన్లకు భారత్ని కేవలం మార్కెట్గా మాత్రమే చూశారు. కానీ ఇప్పుడు భారత్ ఆపిల్కు ప్రధాన తయారీ కేంద్రంగా మారబోతోంది. తాజా సమాచారం మేరకు ఆపిల్ భారత్లోని తన సరఫరా గొలుసుకు 45కి పైగా కంపెనీలను జోడించింది. వీటిలో భారతీయ కంపెనీలు,యుఎస్, కొన్ని చైనీస్ కంపెనీల భాగస్వాములు కూడా ఉన్నారు. భారత్ కంపెనీలపై ఆపిల్ ఆసక్తి : ఈటీ నివేదిక ప్రకారం.. ఆపిల్ ఇకపై ఫాక్స్కాన్, విస్ట్రాన్, పెగాట్రాన్ వంటి పెద్ద కాంట్రాక్ట్ తయారీదారులపై మాత్రమే ఆధారపడటం లేదు. కానీ దేశీయ భారతీయ కంపెనీలను చేర్చడానికి దాని పర్యావరణ వ్యవస్థను కూడా విస్తరిస్తోంది. టాటా ఎలక్ట్రానిక్స్, విప్రో పారి, మద్రసన్, సాల్కాంప్, హిందాల్కో, భారత్ ఫోర్జ్ వంటి ప్రసిద్ధ కంపెనీలు ఇప్పుడు ఐఫోన్ తయారీ గొలుసులో భాగమయ్యాయి. అలాగే 20 కంటే ఎక్కువ (సూక్ష్మ, చిన్న, మధ్య తరహా సంస్థలు కూడా జోడించబడ్డాయి. ఇది ఒక ముఖ్యమైన మార్పు.

**3.5 లక్షల ఉద్యోగాల సృష్టి :** ఈ కంపెనీల విలీనం భారత్లో ఇప్పటివరకు సుమారు 350,000 కొత్త ఉద్యోగాలను సృష్టించిందని, వీటిలో 1,20,000 మంది ఐఫోన్ తయారీలో ప్రత్యక్షంగా ఉపాధి పొందుతున్నారని నివేదిక పేర్కొంది. భారత్లో ఆపిల్ పెట్టుబడి పెరుగుతుండటం ,సాంకేతికతను తీసుకురావడమే కాకుండా కొత్త ఉపాధి అవకాశాలను కూడా సృష్టిస్తుందని ఈ గణాంకాలు సూచిస్తున్నాయి.
ఇక ప్రతి 5 ఐఫోన్లలో ఒకటి భారత్లోనే తయారీ : ప్రస్తుతం ఆపిల్ మొత్తం ఐఫోన్ ఉత్పత్తిలో దాదాపు 20% లేదా ప్రతి 5 లో 1 భారత్ తయారవుతుంది. ఈ సంఖ్య పూర్తిగా ప్రొడక్షన్ లింక్డ్ ఇన్సెంటివ్ పథకంపై ఆధారపడి ఉంటుంది. ఈ ఐఫోన్లు తమిళనాడు, కర్ణాటకలోని ఫ్యాక్టరీల్లో తయారు చేస్తున్నారు. అయితే ఈ సరఫరా గొలుసు ప్రస్తుతం మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్, గుజరాత్, ఆంధ్రప్రదేశ్, హర్యానా వంటి రాష్ట్రాలకు విస్తరించి ఉంది.

**76% ఉత్పత్తి ఎగుమతి :** 2021-22, 2024-25 మధ్యకాలంలో భారత్లో %వి%45 బిలియన్ల (సుమారు రూ.3.75 లక్షల కోట్లు) విలువైన ఐఫోన్లను ఉత్పత్తి చేయాలని ఆపిల్ యోచిస్తోంది. ఈ ఐఫోన్లలో 76 విదేశాలకు ఎగుమతి చేయబడతాయి. భారత్ స్మార్ట్ఫోన్ ఎగుమతులు గణనీయంగా పెరిగాయి. అవి 2015లో 167వ స్థానంలో ఉండగా, ప్రస్తుతం దేశంలో ఇవి నంబర్ 1 ఎగుమతి వస్తువుగా మారాయి. ఆపిల్ మొదట్లో చైనా కంపెనీలను భారత్కి తీసుకురావడం ద్వారా ప్రారంభించింది. కానీ 2020లో గాల్వన్ వ్యాలీ ఘర్షణ తర్వాత దాని వ్యూహాన్ని మార్చుకుంది. ఇది ఇప్పుడు ఎక్కువగా చైనాయేతర కంపెనీలతో పనిచేస్తుంది. చైనా వంటి దేశాల పెట్టుబడులపై కఠినమైన షరతులు విధించే భారత ప్రభుత్వ ఖీణ× విధానం (ప్రెస్ నోట్ 3) కారణంగా ఈ చర్య మరింత కీలకంగా మారింది.

# పవర్ కట్ చేయమన్నది టీవీకే పార్టీనే

- తమిళనాడు విద్యుత్తు బోర్డు ప్రకటన
- ఉదయమే జనం వచ్చినా.. కావాలనే విజయ్ ఆలస్యం
- కరూర్ తొక్కిసలాటపై ఎఫ్ఐఆర్‌లో పేర్కొన్న పోలీసులు



చెన్నై:ప్రముఖ తమిళ నటుడు, టీవీకే అధినేత విజయ్పై పోలీసుల ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. అందులో 'విజయ్ ఉద్దేశపూర్వకంగా తన రాజకీయ శక్తిని ప్రదర్శించారని, అందుకే కరూర్లో తొక్కిసలాట జరిగిందని' పేర్కొన్నారు."విజయ్ ఉదయం 9 గంటలకు ప్రారంభించాల్సిన ర్యాలీని 11 గంటలకు ప్రారంభించారు. వాస్తవానికి ఆయన కరూర్ ఏరియాకు సాయంత్రం 5 గంటలకు రావాల్సి ఉంది. కానీ రాత్రి 7 గంటలకు వచ్చారు. ఈ విధంగా ఆయన నాలుగు గంటలు ఆలస్యంగా వచ్చారు. తన రాజకీయ బలాన్ని చాటుకోవడానికి విజయ్ ఉద్దేశపూర్వకంగానే ఇలా చేశారు. మరోవైపు టీవీకే కేవలం 10వేల మంది తమ సభకు వస్తారని పేర్కొంది. ఆ మేరకే పోలీసుల అనుమతి తీసుకుంది. కానీ ఆయన సభకు ఆలస్యంగా వచ్చి, ప్రజల్లో అనవసరమైన అంచనాలు పెంచారు. దీనితో అక్కడ పెద్ద సంఖ్యలో ప్రజలు గుమిగూడారు. ఇదే తొక్కిసలాటకు కారణం అయ్యింది" అని తమిళనాడు పోలీసులు తమ ఎఫ్ఐఆర్లో పేర్కొన్నారు.

**పోలీసుల హెచ్చరికలు పట్టించుకోలేదు!**

"విజయ్ ప్రయాణిస్తున్న బస్సు షెడ్యూల్లోని అనేక స్టాప్ల వద్ద ఆగింది. నిజానికి ఇలా రోడ్షో చేయడానికి అనుమతి తీసుకోలేదు. నటుడు, పుదుచ్చేరి మాజీ ఎమ్మెల్యే ఎన్ బస్సీ ఆనంద్ సహా టీవీకే నాయకులు- జన సమూహానికి అందించాల్సిన ఆహారం, నీరు, సౌకర్యాల కొరత గురించి చేసిన హెచ్చరికలను పట్టించుకోలేదు. విజయ్ వెళు న్న బస్సు ఒక ప్రణాళిక లేకుండా ఎక్కడబడితే అక్కడ ఆగడంతో ట్రాఫిక్కు తీవ్ర అంతరాయం కలిగింది. మరోవైపు జనాలను నియంత్రించడానికి, తొక్కిసలాట లాంటి విపత్తులను నివారించడానికి పోలీసులు ఏర్పాటు చేసిన బారికేడ్లను టీవీకే కార్యకర్తలు తొలగించారు. మరోవైపు విజయ్ను చూడడానికి చాలా మంది టిన్ పైకప్పుపైకి ఎక్కారు. అది కుప్పకూలడంతో చాలా మంది టీవీకే పార్టీకి సంబంధించిన వారు మరణించారు" అని పోలీసులు ఎఫ్ఐఆర్లో పేర్కొన్నారు.

**విద్యుత్తు సరఫరా ఆపేయాలని టీవీకే కోరింది!**

మరోవైపు టీవీకే అధినేత విజయ్ ప్రచార ర్యాలీలో జరిగిన తొక్కిసలాట ఘటనకు విద్యుత్ సరఫరా నిలిచిపోవడమే కారణమని ఆరోపణలు వస్తున్న నేపథ్యంలో తమిళనాడు విద్యుత్తు బోర్డు (టీఎన్ఈబీ) స్పందించింది. విజయ్ ర్యాలీ సందర్భంగా తాత్కాలికంగా విద్యుత్తు సరఫరా ఆపేయాలని టీవీకేనే తమకు వినతిపత్రం ఇచ్చిందని విద్యుత్తు బోర్డు చీఫ్ ఇంజినీర్ రాజ్యలక్ష్మి చెప్పారు. అయితే అందుకు తాము అంగీకరించలేదని వెల్లడించారు. సెప్టెంబర్ 27 రాత్రి వేలుసామిపురం వద్ద భారీ జనసమూహం ఉంటుందని అంచనా వేస్తూ, టీవీకే నుంచి తమకు లేఖ అందిందని రాజ్యలక్ష్మి పేర్కొన్నారు. అందులో ప్రజల భద్రతను దృష్టిలో పెట్టుకొని విజయ్ మాట్లాడుతున్న సమయంలో కొంతసేపు విద్యుత్తు సరఫరాను నిలిపివేయాలని కోరారని తెలిపారు. కానీ ఆ అభ్యర్థనను తాము తిరస్కరించినట్లు రాజ్యలక్ష్మి స్పష్టం చేశారు. మరోవైపు తొక్కిసలాట జరిగిన వేదిక వద్ద కరెంటు కోత లేదని ఇప్పటికే తమిళనాడు ప్రభుత్వం వివరణ ఇచ్చింది. టీవీకే ఏర్పాటు చేసిన జనరేటర్లలో సమస్య కారణంగా కొన్ని లైట్లు మసకబారాయని జిల్లా కలెక్టర్ వెల్లడించారు. రాజకీయ రగడ మరోవైపు ఈ కరూర్ తొక్కిసలాట ఘటన తమిళనాట రాజకీయ దుమారాన్ని రేపింది. డీఎంకే, టీవీకే పరస్పరం విమర్శలు, ప్రతివిమర్శలు చేసుకుంటున్నాయి. ముఖ్యంగా డీఎంకే కుట్ర వల్లే తొక్కిసలాట జరిగిందని టీవీకే ఆరోపించింది. అందుకే దీనిపై ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేయాలని లేదా సీబీఐకు కేసును అప్పగించాలని కోరుతూ మద్రాస్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. టీవీకే తరపు న్యాయవాది అరివళగన్ మాట్లాడుతూ, టీవీకే ప్రజల భద్రతా మార్గదర్శకాలను ఉల్లంఘించిందంటూ డీఎంకే చేసిన ఆరోపణలను తోసిపుచ్చారు."మేము పోలీసులు విధించిన షరతులను ఉల్లంఘించలేదు. విజయ్ - మధురై, అన్నారు, తిరుచ్చి, అరియలూర్, తిరువారూర్, నాగపట్నం, నామక్కల్లో ర్యాలీలు నిర్వహించారు. కానీ ఎక్కడా ఇలాంటి తొక్కిసలాట జరగలేదు. కానీ



కరూర్లోనే ఇలా జరిగిందంటే, ఇందులో ఏదో కుట్ర కోణం ఉంది" అని టీవీకే తరపు న్యాయవాది అరివళగన్ అన్నారు. అందులో ప్రజల భద్రతను దృష్టిలో పెట్టుకొని విజయ్ మాట్లాడుతున్న సమయంలో కొంతసేపు విద్యుత్తు సరఫరాను నిలిపివేయాలని కోరారని తెలిపారు. కానీ ఆ అభ్యర్థనను తాము తిరస్కరించినట్లు రాజ్యలక్ష్మి స్పష్టం చేశారు. మరోవైపు తొక్కిసలాట జరిగిన వేదిక వద్ద కరెంటు కోత లేదని ఇప్పటికే తమిళనాడు ప్రభుత్వం వివరణ ఇచ్చింది. టీవీకే ఏర్పాటు చేసిన జనరేటర్లలో సమస్య కారణంగా కొన్ని లైట్లు మసకబారాయని జిల్లా కలెక్టర్ వెల్లడించారు.రాజకీయ రగడ మరోవైపు ఈ కరూర్ తొక్కిసలాట ఘటన తమిళనాట రాజకీయ దుమారాన్ని రేపింది. డీఎంకే, టీవీకే పరస్పరం విమర్శలు, ప్రతివిమర్శలు చేసుకుంటున్నాయి. ముఖ్యంగా డీఎంకే కుట్ర వల్లే తొక్కిసలాట జరిగిందని టీవీకే ఆరోపించింది. అందుకే దీనిపై ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేయాలని లేదా సీబీఐకు కేసును అప్పగించాలని కోరుతూ మద్రాస్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. టీవీకే తరపు న్యాయవాది అరివళగన్ మాట్లాడుతూ, టీవీకే ప్రజల భద్రతా మార్గదర్శకాలను ఉల్లంఘించిందంటూ డీఎంకే చేసిన ఆరోపణలను తోసిపుచ్చారు."మేము పోలీసులు విధించిన షరతులను ఉల్లంఘించలేదు. విజయ్ - మధురై, అన్నారు, తిరుచ్చి, అరియలూర్, తిరువారూర్, నాగపట్నం, నామక్కల్లో ర్యాలీలు నిర్వహించారు. ఆ మేరకే పోలీసుల అనుమతి తీసుకుంది. కానీ ఆయన సభకు ఆలస్యంగా వచ్చి, ప్రజల్లో అనవసరమైన అంచనాలు పెంచారు. దీనితో అక్కడ పెద్ద సంఖ్యలో ప్రజలు గుమిగూడారు. ఇదే తొక్కిసలాటకు కారణం అయ్యింది" అని తమిళనాడు పోలీసులు తమ ఎఫ్ఐఆర్లో పేర్కొన్నారు.
మరోవైపు టీవీకే ఆరోపణలను డీఎంకే ఖండించింది. పార్టీ అధికార ప్రతినిధి డాక్టర్ సయ్యద్ హాఫీజుల్లా మాట్లాడుతూ, "మేము దీనిని రాజకీయం చేయాలనుకోలేదు. చట్టం తన పనితాను చేసుకుపోతుంది" అన్నారు.

**వదంతులు నమ్మొద్దు!**

మరోవైపు తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్, కరూర్ తొక్కిసలాట ఘటనపై ప్రజలు ప్రశాంతంగా ఉండాలని ఎక్స్ వేదికగా విజ్ఞప్తి చేశారు. 'ప్రజలు సోషల్ మీడియాలో వచ్చే వదంతులను నమ్మవద్దని, వాటిని వ్యాప్తి చేయవద్దని, ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా ప్రవర్తించాలని' కోరారు.

# శ్వేత సౌధం స్వర్ణ మయం

- 24 క్యారెట్ల బంగారు తాపడాలతో అలంకరించడానికి చర్యలు
- ట్రంప్ విడుదల చేసిన వీడియో నెట్టింట వైరల్
- ఓవల్ ఆఫీస్, క్యాబినెట్ రూమ్‌లో భారీగా స్వర్ణ అలంకరణలు
- విదేశీ నేతలు విస్తుపోయేలా రూపకల్పన
- సామాజిక మాధ్యమంలో కనిపిస్తున్న డజన్ల కొద్దీ బంగారు పూత డిజైన్లు



వాషింగ్టన్ : అమెరికా అధ్యక్ష భవనం వైట్హౌస్ ను 24 క్యారెట్ల బంగారు తాపడాలతో అలంకరించడానికి చర్యలు తీసుకుంటున్నట్లు అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పేర్కొన్నారు. ఇందులో భాగంగా శ్వేతసౌధంలోని ఓవల్ ఆఫీస్, క్యాబినెట్ రూమ్లో భారీగా స్వర్ణ అలంకరణలు చేపడుతున్నట్లు తెలిపారు. ఇప్పటి వరకు అందమైన భవనంగా పేరుపొందిన శ్వేతసౌధం ఇకపై అత్యుత్తమమైన భవనంగా ఇక్కడికి వచ్చిన విదేశీ నేతలను విస్తుపోయేలా చేస్తుందని తెలిపారు. కార్యాలయంలో అలంకరిస్తున్న మేలిమి అలంకరణల నాణ్యత, సౌందర్యం చూసి ఏ విదేశీ నాయకుడైనా ఆశ్చర్యపోతారన్నారు. శ్వేతసౌధంలో ఏర్పాటు చేయనున్న స్వర్ణ అలంకరణలకు సంబంధించిన వీడియోను సోషల్ మీడియాలో షేర్ చేశారు. వీడియోలో బంగారు పూతతో ఉన్న డజన్ల కొద్దీ డిజైన్లు కనిపిస్తున్నాయి. వైట్హౌస్లో స్వర్ణ తాపడాలు చేయించడానికి ఉపయోగించిన బంగారం ఖర్చును ట్రంప్ నే స్వయంగా భరించినట్లు వైట్ హౌస్ ప్రతినిధి ఇటీవల పేర్కొన్నారు. అయితే ఎంత మొత్తంలో బంగారాన్ని వినియోగిస్తున్నారనే విషయాన్ని వెల్లడించలేదు. ఇప్పటికే ఓవల్ ఆఫీస్లో పలు చోట్ల స్వర్ణ తాపడాలు ఉన్నాయి. మిగిలిన చోట్ల కూడా బంగారంతో అలంకరించాలనే తన కోరికను ట్రంప్ పలుమార్లు బయటపెట్టారు.

# నేను ఎక్కడికీ పారిపోను

## నేపాల్ మాజీ ప్రధాని ఓలి



ఢాకా : ఇటీవల నేపాల్ లో జరిగిన జెన్-జెడ్ ఆందోళనల నేపథ్యంలో నేపాల్ మాజీ ప్రధాని కేపీ శర్మ ఓలీ దేశం వీడి వెళ్లనున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఈ వార్తలపై ఓలీ స్పందిస్తూ.. తనపై జరుగుతున్న ప్రచారాన్ని ఖండించారు. తాను దేశం విడిచి ఎక్కడికీ పారిపోనని అన్నారు. ఎటువంటి ఆధారం లేని ఈ ప్రభుత్వానికి దేశాన్ని అప్పజెప్పి తాను పారిపోతానని అనుకుంటున్నారా..? అని పార్టీ యువ విభాగాన్ని ప్రశ్నించారు. ప్రస్తుత ప్రభుత్వం తన భద్రత, అధికారిక హక్కులను రద్దు చేయడానికి ప్రయత్నిస్తోందని ఆరోపించారు. తాను ఎవరికీ భయపడనని.. దేశంలోనే ఉండి తన రాజకీయ పోరాటాన్ని కొనసాగిస్తానని ఓలీ అన్నారు. దేశంలో శాంతిభద్రతలు, రాజ్యాంగ పాలనను తిరిగి పునరుద్ధరించడానికి కట్టుబడి ఉన్నానన్నారు. సుశీలా కార్కి నేతృత్వంలోని పరిపాలనకు ఎటువంటి చట్టబద్ధత లేదన్నారు. ప్రస్తుత ప్రభుత్వం ప్రజల తీర్పుతో కాకుండా.. విధ్వంసం శక్తుల ద్వారా అధికారంలోకి వచ్చిందని మండిపడ్డారు. ఇప్పటికి కూడా తనకు బెదిరింపు సందేశాలు వస్తున్నాయన్నారు. నిరసనకారులు తన నివాసాన్ని ధ్వంసం చేయడంతో ప్రస్తుతం గుండు ప్రాంతంలోని అద్దె ఇంటిలో నివాసం ఉంటున్నట్లు తెలిపారు. నేపాలీ కాంగ్రెస్ అధ్యక్షుడు షేర్ బహదూర్ దేవుబా, అర్జు రాణా దేవుబా, రమేష్ లేఖక్ సహా ఇతర నాయకుల పాస్పోర్టును నిలిపివేయాలని తన నేతృత్వంలోని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసినట్లు వస్తున్న వార్తలన్నీ అవాస్తవాలని స్పష్టం చేశారు. ఇటీవల సామాజిక మాధ్యమాల నిషేధంతో మొదలై.. అవినీతికి వ్యతిరేక ఉద్యమంగా మారిన నేపాల్ ఆందోళనలు హింసాత్మకంగా మారాయి. దీంతో ప్రధాని కేపీ శర్మ సహా పలువురు మంత్రులు తమ పదవులకు రాజీనామా చేశారు. ఈ క్రమంలోనే సుశీలా కార్కిని తాత్కాలిక ప్రధానిగా జెన్-జీ ఎంపిక చేసింది. కార్కి సిఫార్సు మేరకు దేశ అధ్యక్షుడు రామచంద్ర పౌడెల్ పార్లమెంటును రద్దు చేశారు. 2026 మార్చి 5న ఎన్నికలు నిర్వహించనున్నట్లు ఆయన ప్రకటించారు.

# రష్యాలో పుతిన్ సామ్రాజ్యానికి బీటలు?



మాస్కో ఉక్రెయిన్పై యుద్ధంతో రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ప్రపంచ వ్యాప్తంగా వార్తల్లోకి ఎక్కారు. మాస్కో-కీవ్ల మధ్య శాంతి స్థాపనకు అగ్రరాజ్యం సయోధ్య కుదర్చడానికి ప్రయత్నించింది. కానీ అటుగా చేసిన ప్రయత్నాలు అన్నీ కూడా విజయవంతం కాలేదని సమాచారం. తాజాగా మరోసారి రష్యా అధ్యక్షుడు వార్తల్లో నిలిచారు. ఇంతకీ ఏం జరిగిందో తెలుసా.. రష్యా రాజధాని మాస్కోలోని అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ కార్యాలయం వెలుపల వేలాది మంది ప్రజలు బారులు తీరారు. వాళ్లందరూ ఎందుకు అక్కడ బారులు తీరారో వివరించే ప్రయత్నం ఇది. మాస్కోలో బారులు తీరిన ప్రజలు..సామాజిక, పర్యావరణ సమస్యల నుంచి తమ ఫిర్యాదులను సమర్పించడానికి సుమారుగా వెయ్యి మందికి పైగా ప్రజలు బారులు తీరారు. రెండేళ్లలో ఇంత పెద్ద సంఖ్యలో ప్రజలు తమ సమస్యలను బహిరంగంగా లిఖితపూర్వకంగా సమర్పించడానికి రష్యాలో గుమిగూడడం ఇదే మొదటిసారి. ఉక్రెయిన్ యుద్ధం ప్రారంభంలో రష్యాలో పుతిన్కు వ్యతిరేకంగా నిరసనలు వెల్లువెత్తాయి. దాని తర్వాత ఇప్పుడు చాలా అరుదుగా ఈ సంఘటన చోటుచేసుకుంది. సైన్యంపై విమర్శలను నిషేధించే కఠినమైన చట్టాల కారణంగా చాలా కాలంగా దేశంలో ఎలాంటి నిరసనలు బయటికి రాలేదు. యుద్ధ సమయంలో చేసిన నిరసనల కారణంగా చాలా మంది ప్రజలు జైలు పాలయ్యారు, కొందరు ఏకంగా దేశం విడిచి పారిపోయారు. అయితే తాజాగా జరిగింది నిరసన కాదు.. ప్రజల అభిప్రాయాలను వ్యక్తీకరించడానికి చట్టబద్ధమైన మార్గమని చెబుతున్నారు. అందుకే వీళ్లను నిలుపుదల చేయడం సైన్యానికి అసాధ్యమైందని పేర్కొంటున్నారు. ప్రతిపక్షాలు కూడా భాగం అయ్యాయి..రష్యా రాజధాని మాస్కోలోని అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ కార్యాలయానికి అభిప్రాయాలను వ్యక్తం చేయడానికి ప్రజలతో పాటు ప్రతిపక్ష నాయకురాలు యులియా గాల్యామినా, మాజీ అధ్యక్ష అభ్యర్థి బోరిస్ నదేజ్దిన్ కూడా హాజరయ్యారు. ఈ సందర్భంగా వాళ్లు మాట్లాడుతూ.. తమది నిరసన కాదని, తమ హక్కుల సాధన అని వారు చెప్పారు. తమ నగరం కోసం మాట్లాడాలనే ప్రజల కోపాన్ని, కోరికను ఎవరూ అణచివేయలేరని గాల్యామినా అన్నారు. అధ్యక్షుడి కార్యాలయం వద్ద పగటిపూట ప్రజల లైన్ పొడవు 70 నుంచి 115 మీటర్లకు పెరిగిందని సమాచారం. ప్రజల పొడవైన క్యూలను తగ్గించడానికి కార్యాలయ సిబ్బంది త్వరత్వరగా ఫిర్యాదులు స్వీకరించారు.



"మీరు ఎప్పుడైనా కోరుకున్నదంతా భయం యొక్క మరొక వైపు ఉంది."
- జార్జ్ అడ్డైర్



"భవిష్యత్తును అంచనా వేయడానికి ఉత్తమ మార్గం దానిని సృష్టించడం."
- పీటర్ డ్రక్కర్



"మీరు చేయగలరని మీరు అనుకున్నా లేదా చేయలేరని మీరు అనుకున్నా, మీరు చెప్పింది నిజమే."
- హెన్రీ ఫోర్డ్

# 'బాకీ కార్డు'తో రేవంత్ సర్కార్‌ను భరతం పడతాం

● బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ● కాంగ్రెస్ అభయహస్తం ఆ పార్టీ పాలిట భస్మాసుర హస్తం ● రోమ్ తగలబడుతుంటే నీరోలా రేవంత్ రెడ్డి తీరు ● గల్లీ నుంచి ఢిల్లీ దాకా గులాబీదే హవా-ఎన్నికలు ఎప్పుడొచ్చినా బీఆర్ఎస్‌దే విజయం ● కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన టీడీపీ సీనియర్ నేత ప్రదీప్ చౌదరి



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : కాంగ్రెస్ మోసాలను ఎండగట్టేందుకు ప్రారంభించిన 'బాకీ కార్డు' ఉద్యమమే రేవంత్ సర్కార్ ను భరతం పట్టే బ్రహ్మాస్త్రం పడతామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.తారకరామారావు అన్నారు. గల్లీ ఎన్నికలైనా, ఢిల్లీ ఎన్నికలైనా గెలిచేది బీఆర్ఎస్ పార్టీయేనని, తెలంగాణలోని సబ్బండ వర్ణాలు తిరిగి కేసీఆర్‌నే ముఖ్యమంత్రిగా కోరుకుంటున్నాయన్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు ప్రదీప్ చౌదరి సోమవారం కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మాట్లాడిన కేటీఆర్, తాము ఇచ్చిన హామీలను ప్రజలు మరిచిపోయారన్న భ్రమల్లో కాంగ్రెస్ నేతలు ఉన్నారని కానీ ప్రజలకు అన్నీ గుర్తున్నాయన్నారు. కాంగ్రెస్ అబద్ధపు హామీలను గుర్తుచేయడానికే 'కాంగ్రెస్ బాకీ కార్డు' ఉద్యమాన్ని ప్రారంభించామన్నారు. కాంగ్రెస్ అభయహస్తం ఆ పార్టీ పాలిట భస్మాసుర హస్తంగా మారిందని విమర్శించారు. ఈ బాకీ కార్డే కాంగ్రెస్ పతనాన్ని శాసిస్తుందన్నారు. రోమ్ నగరం తగలబడుతుంటే నీరో చక్రవర్తి ఫిడేల్ వాయించుకున్నట్టుగా, హైదరాబాద్ నగరం సమస్యలతో ఆగమాగం అవుతుంటే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొత్త నగరం కడతానంటూ ఊదరగొట్టే ఉపన్యాసాలు ఇస్తున్నారని కేటీఆర్ ఎద్దేవా చేశారు. రేవంత్ ప్రభుత్వ అసమర్థతతో హైదరాబాద్‌లో చెత్త తీసేవారు కరువయ్యారని, డ్రైనేజీలు పొంగిపొర్లుతున్నాయని, వీధి దీపాలు వెలగడం లేదని మండిపడ్డారు. ఉన్న నగరాన్ని ఉద్ధరించలేని వారు కొత్త నగరం కడతామని ఫోజులు కొట్టడం హాస్యాస్పదంగా ఉందన్నారు. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో హైదరాబాద్‌లో 42 ఫ్లైఓవర్లు, అండర్‌పాస్‌లు నిర్మిస్తే, కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్క ఇటుక కూడా పేర్చలేదని, కనీసం ఉన్న రోడ్లను కూడా సరిగా నిర్వహించడం లేదని విమర్శించారు. రాష్ట్రంలో రైతులు, మహిళలు, వృద్ధులు, నిరుద్యోగులు, విద్యార్థులు సహా అన్ని వర్గాల ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్థ పాలనపై తీవ్ర ఆగ్రహంతో ఉన్నారని కేటీఆర్ అన్నారు. గతంలో కాంగ్రెస్ హయాంలో ఎరువుల కోసం రైతులు యుద్ధాలు చేసే దుస్థితి ఉండేదని, నేడు మళ్లీ అవే రోజులు దాపురించాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఎరువుల కోసం క్యూలైన్లలో చెప్పులు పెట్టే, ప్రాణాలు కోల్పోయే దారుణ పరిస్థితులు నెలకొన్నాయని విమర్శించారు. తెలంగాణ ప్రజలంతా మార్పు కోరుకుంటున్నారని, తిరిగి కేసీఆర్ నాయకత్వాన్ని ఆకాంక్షిస్తున్నారని చెప్పారు. 2023 ఎన్నికల్లో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడిగా ఉన్న మాగంటి గోపినాథ్ నాయకత్వంలో హైదరాబాద్‌లో కాంగ్రెస్‌కు ఒక్క సీటు కూడా దక్కలేదని గుర్తుచేశారు. ఇప్పుడు జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో ఆయన సతీమణి మాగంటి సునీతను ప్రజలు బంపర్ మెజారిటీతో గెలిపించడం ఖాయమని కేటీఆర్ విశ్వాసం వ్యక్తం చేశారు. ప్రదీప్ చౌదరి వంటి ప్రజాబలం ఉన్న నాయకుల చేరికతో బీఆర్ఎస్ మరింత బలోపేతం అవుతుందని అన్నారు. తెలుగువారి ఖ్యాతిని యావత్ భారతదేశానికి చాటిచెప్పింది ఎన్టీఆర్ అయితే, తెలంగాణ అస్తిత్వ పతాకాన్ని, సత్తాను హిమాలయాల స్థాయిలో ఎగరేసింది కేసీఆర్ అని కేటీఆర్ కొనియాడారు. 14 ఏళ్లు అలుపెరగని పోరాటం చేసి సాధించుకున్న రాష్ట్రాన్ని, పదేళ్ల పాలనలో దేశంలోనే అగ్రస్థానంలో నిలిపిన ఘనత కేసీఆర్‌దేనని స్పష్టం చేశారు.

## కనీస వేతనాల సవరణ ప్రక్రియపై కూలంకశ చర్చ

● జనక్ ప్రసాద్ అధ్యక్షతన సమావేశం ● హాజరైన నెదర్లాండ్స్ ప్రభుత్వం విదేశాంగ మంత్రిత్వ శాఖ ● కార్మికుల హక్కులను బలోపేతం చేయడంపై నేతల పలు సూచనలు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : హైదరాబాద్‌లోని కార్మిక కమిషనర్ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర కార్మికశాఖ, అంతర్జాతీయ కార్మిక సంస్థ (ఐఎల్ఓ ) సంయుక్తంగా ఉన్నత స్థాయి సమావేశాన్ని నిర్వహించింది. ఈ సమావేశానికి తెలంగాణ రాష్ట్ర కనీస వేతన సలహా మండలి ఛైర్మన్ బి. జనక్ ప్రసాద్ అధ్యక్షత వహించగా, అదనపు కార్మిక కమిషనర్ గంగాధర్ హాజరైనారు. ఈ సమావేశంలో నెదర్లాండ్స్ ప్రభుత్వం విదేశాంగ మంత్రిత్వ శాఖ సీనియర్ పాలసీ సలహాదారు చార్లెట్ బెర్నార్డ్, ఐఎల్ఓ డైరెక్టర్ మిచికో మియమోటో సమక్షంలో తెలంగాణలో జరుగుతున్న కనీస వేతనాల సవరణ ప్రక్రియపై విస్తృతంగా వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం పరిగణనలోకి తీసుకుంటున్న పారామితులు, అంశాలను అధికారులు వివరించారు. ఈ సందర్భంగా ఛైర్మన్ జనక్ ప్రసాద్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కొత్త కాంగ్రెస్ ప్రభుత్వం కార్మిక సంక్షేమం, సామాజిక న్యాయాన్ని అగ్రస్థానంలో ఉంచిందని పేర్కొన్నారు. కనీస వేతనాల రూపకల్పన దాదాపు పూర్తయిందని, త్వరలో అధికారిక గజెట్ నోటిఫికేషన్ వెలువడనున్నదని తెలిపారు. తెలంగాణ మోడల్ ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తుందనే విశ్వాసాన్ని వ్యక్తం చేశారు. ఐఎల్ఓ ప్రతినిధులు రంజిత్ ప్రకాష్, అనుప్ సత్పతి చర్చల్లో చురుకుగా పాల్గొన్నారు. ప్రముఖ సభ్యులు శ్రీనివాస్ రెడ్డి, మీలా జయదేవ్, ప్రొఫెసర్ రవి, ప్రొఫెసర్ వసంతి, ట్రేడ్ యూనియన్ నేత ఆర్.డి. చంద్ర శేఖర్ , బోర్డు కార్యదర్శి శ్యామ్ సుందర్ జాజు తదితరులు తమ అభిప్రాయాలు తెలియజేశారు. కనీస వేతనాలను జీవన వేతనాలతో అనుసంధానం చేయడం, అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా తెలంగాణ కార్మికుల హక్కులను బలోపేతం చేయడం ముఖ్యమని వారు పునరుద్ఘాటించారు. సమావేశం సానుకూల వాతావరణంలో ముగియగా, తెలంగాణ రాష్ట్రం తీసుకుంటున్న ఈ చర్యలు కార్మికుల హక్కులను మరింత బలోపేతం చేసి, ఉత్పాదకతను పెంచి, దేశవ్యాప్తంగా ఒక ప్రగతిశీల మాదిరిగా నిలుస్తాయని అందరూ విశ్వాసం వ్యక్తం చేశారు.

# నా వెనక ఏ జాతీయ పార్టీ లేదు

● 20 ఏళ్లు బీఆర్ఎస్ కోసం కష్టపడ్డా ● కొందరిలో స్వార్థం ప్రవేశించింది.. వారివల్ల కోట్లాది మంది బాధ పడొద్దన్నదే నా తపన ● చింతమడక నుంచి లండన్ వరకు బతుకమ్మ సంబురాల్లో పాల్గొన్నా ● లండన్ నంచి తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : తన వెనక ఏ జాతీయ పార్టీ లేదని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత స్పష్టం చేశారు.. తాను 20 ఏళ్లు బీఆర్ఎస్ కోసం కష్టపడ్డానని తెలాపారు. దురదృష్టకర పరిస్థితుల్లో నిరుడు బతుకమ్మ సంబురాలకు దూరంగా ఉన్న తాను ఈ ఏడాది చింతమడక నుంచి లండన్ వరకు బతుకమ్మ వేడుకల్లో పాలు పంచుకున్నానని అన్నారు.తెలంగాణ జాగృతి యూకే శాఖ ఆధ్వర్యంలో లండన్ లో నిర్వహించిన బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్న అనంతరం అక్కడి తెలంగాణ బిడ్డలతో కవిత ముఖాముఖి ముచ్చటించారు.బతుకమ్మ సంబురాల కోసం తాను ఎక్కడికి వెళ్లినా అపూర్వ స్పందన వచ్చిందని తెలిపారు. లండన్ లో పెద్ద ఎత్తున తెలంగాణ ఆడబిడ్డలు తరలిరావడం తనకు ఎంతో సంతోషంగా ఉందన్నారు ఈ ఏడాది తన స్వగ్రామం చింతమడకలో ఎంగిలిపూల బతుకమ్మ సంబురాల్లో పాల్గొన్న తాను ఆ తర్వాత కోల్ బెల్ట్ ప్రాంతమైన శ్రీరాంపూర్ లో వేడుకల్లో పాల్గొన్నానని తెలిపారు. ఆ తర్వాత హైదరాబాద్ లోని జాగృతి ఆఫీస్ లో బతుకమ్మ సంబురాలు నిర్వహించి, ఖతార్, మాల్టా, లండన్ లో బతుకమ్మ సంబురాల్లో పాల్గొన్నానని చెప్పారు.ఉద్యమ పార్టీ బీఆర్ఎస్ లో చీలికలు రావొద్దనే ఎంత ఇబ్బంది అయినా తట్టుకొని నిలబడ్డానని.. పార్టీ బాగుండాలి.. బీఆర్ఎస్ వల్ల తెలంగాణ బాగుండాలని ఎంతో తగ్గి ఉన్నానని చెప్పారు.. తనకు పార్టీలో చాలా అవమానాలు, ఇబ్బందులు ఎదురయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు.. తన ఓటమి నుంచి అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓటమి వరకు ఎన్నో కుట్రలు జరిగాయన్నారు.. ఆడబిడ్డగా కుటుంబం బాగుండాలి.. పార్టీ బాగుండాలనే ఉద్దేశంతో తాను ఎంతగా సఫర్ అయినా ఏ ఒక్క విషయం కూడా బయటకు చెప్పలేదన్నారు. తప్పనిసరి పరిస్థితుల్లోనే తాను మాట్లాడాల్సి వచ్చిందన్నారు.. విషయాలు ప్రజల్లోకి వచ్చిన తర్వాత వాటిపై స్పందించకపోతే, మాట్లాడకపోతే అది తన తప్పు అవుతుందని.. అందుకే తాను రియాక్ట్ కావాల్సి వచ్చిందే తప్ప తాను ముందే ఎలాంటి యాక్షన్ తీసుకోలేదన్నారు.. ఆ విషయం తెలంగాణ ప్రజలందరూ గమనిస్తున్నారని అన్నారు. తాను విదేశాల్లో ఉన్నప్పుడు అనవసరంగా తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘం గౌరవ అధ్యక్షురాలి పదవి నుంచి తప్పించారని.. ఇలాంటి విషయాలన్ని తాను ప్రజల ముందు ఉంచానని చెప్పారు. తనను పార్టీ నుంచి బయటికి పంపడంతో పార్టీ ప్రాథమిక సభ్యత్వంతో పాటు ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేశానని చెప్పారు.. తెలంగాణవాళ్లకు రోషం ఎక్కువ ఉంటుందని.. తాను కూడా తెలంగాణ బిడ్డనేనని చెప్పారు.. తనను పార్టీ వద్దు అనుకున్నది కాబట్టి తాను పార్టీ ఇచ్చిన పదవిని వద్దు అనుకున్నానని చెప్పారు.. స్పీకర్ ఫార్మాట్ లో రాజీనామా చేశానని.. చైర్మన్ గారు ఎందుకు ఆమోదించడం లేదో తనకు తెలియదన్నారు.. కాంగ్రెస్ పాలిటిక్స్ లో అది ఒక భాగం కావొచ్చని అన్నారు.. త్వరలోనే చైర్మన్ పై ఒత్తిడి తెచ్చి రాజీనామా ఆమోదింపజేసుకుంటానని చెప్పారు

తెలంగాణ కోసం, బీఆర్ఎస్ పార్టీ కోసం తన 20 ఏళ్ల జీవితాన్ని దారబోశానని.. వాటిని పరిగణలోకి తీసుకోకుండా నిర్ణయం తీసుకున్నారని అన్నారు.. తన విషయంలో జరగరాని పరిణామం జరిగిందని.. ధైర్యంగా ముందుకెళ్తానని చెప్పారు.. తెలంగాణ సాధన కోసం నిఖార్సుగా, ప్రాణం పోయినా పర్వలేదు అని చేసిన వారిలో కొందరిలో రానురాను స్వార్థం ప్రవేశించిందని.. వాళ్లు మొత్తం వ్యవస్థను భ్రష్టు పట్టించేలా పని చేశారని చెప్పారు.. ఇలాంటి వాటిని ఎప్పటికప్పుడు క్లీన్ చేసుకుంటూ పోవాలి.. కానీ అది జరగలేదు అన్నది తన ఆవేదన అన్నారు..కొందరు వ్యక్తుల ప్రయోజనాల కోసం కోట్లాది మంది ప్రజలు సఫర్ కావడం మంచిది కాదని.. వాటిని ఇప్పటికైనా బీఆర్ఎస్ పార్టీ సరి చేసుకుంటే బాగుంటుందని అన్నారు..

పార్టీ ఏర్పాటుపై ఇప్పటి వరకు ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని.. తెలంగాణ జాగృతిని దేశానికే రోల్ మోడల్ గా నిలపాలన్నదే తన సంకల్పమన్నారు.. సామాజిక తెలంగాణ కోసం జాగృతి పని చేస్తుందన్నారు.. అవసరం, సందర్భం వచ్చినప్పుడు ప్రజలు కోరుకుంటే పార్టీ పెడుతాం...

తొవ్వ ఎంత కఠినమైనా పోవాలనుకున్నప్పుడే పోవడేనని స్పష్టం చేశారు.. నేను ఈ పరిస్థితికి రావడానికి అవతలి వాళ్లే కారణమని.. ఇలాంటి పరిస్థితులు కల్పించినప్పుడు తాను మామూలు బిడ్డను కాదు.. తెలంగాణ బిడ్డను, కేసీఆర్ బిడ్డను అని తేల్చిచెప్పారు.. కష్టమైతది నాకు తెలుసు.. అయినా ధైర్యంగా తన పంథాను ఎంచుకుంటానని స్పష్టం చేశారు.. జాగృతిని మరింత బలోపేతం చేస్తానని..జాగృతి తరపున మరిన్ని కార్యక్రమాలు చేపడుతానని తేల్చిచెప్పారు

జైలు జీవితం తనలో అనేక మార్పులు తీసుకువచ్చిందని.. తాను చిన్నప్పటి నుంచి ప్రజల మధ్యనే ఉన్నానని చెప్పారు.. కష్టాలను చూడటం వేరు.. కష్టాలు అనుభవించడం వేరు.. నేను జైలుకు వెళ్లినప్పుడు సామాన్యుడు, ఒక స్త్రీ ఎలాంటి సమస్యలు ఎదుర్కొంటారు అన్నది తాను ప్రత్యక్షంగా అనుభవించానని చెప్పారు.. జైలు జీవితం తనను సమూలంగా మార్చేసిందన్నారు.. ప్రజల జీవితాల్లో ఎలాంటి మార్పులు తీసుకురావాలనే స్పష్టమైన ఆలోచనకు తనకు ఉందని.. తప్పనిసరిగా తనకు అవకాశం వస్తుందని అన్నారు తన వెనుక ఏ జాతీయ పార్టీ కూడా లేదని.. అలాంటిది ఏదైనా ఉన్నా తాను దాచుకునే వ్యక్తిని కాదని స్పష్టం చేశారు.. జాతీయ పార్టీల్లో చేరే ఉద్దేశం కూడా తనకు లేదన్నారు.. కాంగ్రెస్ మునిగిపోయే పడవ అని.. తెలంగాణను ఆంధ్రలో కలిపింది కాంగ్రెస్ పార్టీనే గతంలో 369 మంది బిడ్డలను బలితీసుకున్నది.. మొన్నటికి మొన్న 1200 మంది బలిదానాలకు ఆ పార్టీనే కారణం అన్నారు.. అభివృద్ధి పథంలో సాగుతోన్న తెలంగాణను భ్రష్టు పట్టిస్తున్నది కూడా కాంగ్రెస్ పార్టీనేనని అన్నారు.. బీజేపీ డీఎన్ఏ తనకు సరిపడదని తేల్చిచెప్పారు. మహిళా రిజర్వేషన్ల కోసం ముందుండి కొట్లాడి సాధించుకున్నామని.. బీసీ రిజర్వేషన్ల కోసం తానే ముందుండి కొట్లాడుతున్నానని చెప్పారు.. ఎన్నికలకు ఇంకా మూడున్నరేళ్ల సమయం ఉంది.. అప్పటి వరకు ఎలాంటి మార్పులు వస్తాయో చూడాల్సి ఉంది.. ప్రజలకు ఏది మంచి చేస్తుందో ఆ దిశగా తన అడుగులు ఉంటాయని చెప్పారు.. పంచాయతీ ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్ల కల్పనపై కాంగ్రెస్ పార్టీకి చిత్తశుద్ధి లేదని.. వాళ్లే కోర్టుకు వెళ్లి అడ్డుకుంటారని చెప్పారు.. రియల్ సోషల్ చేంజ్ కేసీఆర్ గారి ద్వారా.. తెలంగాణ ఉద్యమం ద్వారానే జరిగింది.. ఇప్పుడు మళ్లీ రియల్ చేంజ్ కోసం తెలంగాణ ఉద్యమకారులు ఒక్కటై పని చేయాలని కవిత అన్నారు.

## పెండింగ్ బిల్లులు చెల్లించాలి

ముఖ్యమంత్రికి సర్పంచుల సంఘం జేఏసీ వినతి



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: హైదరాబాద్ సెక్రటేరియట్లో ముఖ్యమంత్రి సహాయ కార్యదర్శి కే వెంకటేశ్వరరావు కి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి బహిరంగ లేఖ అందజేసిన తెలంగాణ సర్పంచుల సంఘం జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు సుర్వి యాదయ్య గౌడ్ లేఖ రాసి అందజేయడం జరిగింది 2019 నుంచి 24 వరకు గ్రామాభివృద్ధి చేసిన సర్పంచుల బిల్లులు చెల్లించడం కక్ష సాధింపు చేయవద్దు ఇప్పటికీ అనేకమంది సర్పంచులు అప్పుల బాధతో ఆత్మహత్యలు చేసుకున్నారు ఇక మీరు ఎన్నికల షెడ్యూలు రిలీజ్ చేయడం మా బిల్లులు చెల్లించకుండా మరీ ఇబ్బందులు నెట్టేసిన పరిస్థితులు మా మీద కనబడుతున్నాయి సోమవారం గ్రామపంచాయతీల కార్మికులకు కార్యదర్శులకు 104 కోట్లు రిలీజ్ చేశారు మంచిగా ఉన్నది కానీ మా సర్పంచులు మీకు ఏం పాపం చేశారు మా మీద ఈ కక్ష సాధింపు ఎందుకు మా కొంతమంది సర్పంచులు అప్పుల బాధతో ఈ దసరా పండగ కూడా చేసుకునే దూరమయ్యే పరిస్థితిలో ఉన్నారు మా మీద కక్ష అంటే పిచ్చుక మీద బ్రహ్మాస్త్రం ఉపయోగించినట్టే కనపడుతుంది ఇప్పటికైనా మీరు ఎన్నికలు నిర్వహించే లోపు మా బిల్లును చెల్లింపులో భరోసా కల్పించండి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుంటి మధుసూదన్ రెడ్డి ప్రధాన కార్యదర్శి రాంపాక నాగయ్య కార్యదర్శి కేశ బోయిన మల్లయ్య మెడబోయిన గణేష్ ఫకీర బీరప్ప స్వప్న అంజయ్య గౌడ్ పూర్ణచంద్ర గౌడ్ అరవింద్ రెడ్డి ఇతరులు పాల్గొన్నారు.

# 500 సినిమాల పైరసీ బిహార్‌లోని ఇంటికి 22 సీసీ కెమెరాలు

● దేశంలోనే అతిపెద్ద సినిమా పైరసీ ముఠాను పట్టుకున్న తెలంగాణ సైబర్ క్రైమ్ పోలీసులు ● తెలుగు సహా పలు భాషల సినిమాలను పైరసీ చేసినట్లు గుర్తింపు ● వివరాలను వెల్లడించిన సీపీ సీవీ ఆనంద్

తెలంగాణ బ్యూరోప్రతినిధి: దేశంలోనే అతిపెద్ద సినిమా పైరసీ ముఠాను తెలంగాణ సైబర్ క్రైమ్ పోలీసులు పట్టుకున్నారు ముఠాకు చెందిన ఆరుగురిని అరెస్టు చేశారు. తెలుగు సహా పలు భాషల సినిమాలను పైరసీ చేసినట్లు గుర్తించారు. ఇందుకు సంబంధించిన వివరాలను హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్ వెల్లడించారు. ఈ ముఠా పైరసీ వల్ల తెలుగు చిత్ర పరిశ్రమకు రూ.3,700 కోట్ల మేర నష్టం వాటిల్లిందని తెలిపారు. దీనివల్ల నిర్మాతలు తీవ్రంగా నష్టపోతున్నారని చెప్పారు.

'టెలిగ్రామ్ ఛానల్స్, టొరెంట్స్ ద్వారా సినిమాల పైరసీ జరుగుతోంది. కొత్తగా ఎంవో విధానంలోనూ చేస్తున్నారు. థియేటర్‌కు వెళ్లి కెమెరా ద్వారా రికార్డింగ్ చేసి పైరసీకి పాల్పడుతున్నారు. అందరూ విస్తుపోయేలా డిజిటల్ శాటిలైట్‌ను కూడా హ్యాక్ చేసి పైరసీ చేస్తున్నారు. పైరసీ సినిమాలు అప్‌లోడ్ చేసి బెట్టింగ్, గేమింగ్ యాప్ ప్రకటనల ద్వారా ఆదాయం పొందుతున్నారు. 'సింగిల్', 'హిట్' సినిమాల పైరసీ జరిగినప్పుడు మాకు ఫిర్యాదులు అందాయి. పైరసీ కేసులో జానా కిరణ్‌కుమార్ అనే వ్యక్తి ప్రధాన నిందితుడు. సినిమాకు వెళ్లి కెమెరా ద్వారా రికార్డింగ్ చేసి టెలిగ్రామ్ ఛానల్ ద్వారా మరొకరికి పంపించాడు. హైఎండ్ కెమెరా ఉన్న సెల్‌ఫోన్‌తో నిందితులు సినిమాను రికార్డింగ్ చేస్తారు. సెల్‌ఫోన్లను జేబులో గానీ, పాప్‌కార్న్ డబ్బాలో గానీ పెడతారు. కిరణ్ ముఠా ప్రత్యేకమైన యాప్ ద్వారా సినిమాలను పైరసీ చేసింది. రికార్డింగ్ చేస్తున్నప్పుడు సెల్‌ఫోన్ స్క్రీన్‌లైట్ కూడా ఆఫ్‌లో ఉంటుంది. దీంతో ఎవరికీ అనుమానం రాదు. ఇతర భాషల చిత్రాలను రికార్డింగ్ చేసేందుకు ఏజెంట్లు కూడా ఉన్నారు. సినిమా పైరసీలకు నెదర్లాండ్స్‌కు చెందిన ఐపీ అడ్రస్ వాడుతున్నారు. ఈ ముఠాను పట్టుకునేందుకు అత్యాధునిక టెక్నాలజీని వినియోగించాం. పోలీసులు ఎప్పటికీ పట్టుకోలేని టెక్నాలజీ వాడుతున్నామని నిందితులు పేర్కొన్నారు. మేం కేసును ఛేదించిన విధానం తెలిసి షాక్ అయినట్లు నిందితుడు చెప్పాడు. అతడికి బెట్టింగ్ యాప్‌ల నుంచి నెలకు సుమారు రూ.9 లక్షల వరకు చెల్లింపులు జరిగాయి. క్రిప్టో కరెన్సీ పేమెంట్స్ ద్వారా మాకు కొంత క్లూ దొరికింది. మరో ప్రధాన నిందితుడు పట్నాకు చెందిన అశ్వనీకుమార్ హ్యాకింగ్‌లో నిపుణుడు. డిజిటల్ మీడియా సర్వర్స్ మొత్తం హ్యాక్ చేసే నైపుణ్యం అతడికి ఉంది. కొన్ని సందర్భాల్లో గవర్నమెంటు వెబ్‌సైట్లను కూడా హ్యాక్ చేశాడు. ఎలక్షన్ కమిషన్ వెబ్‌సైట్‌ను కూడా హ్యాక్ చేశాడు. ప్రభుత్వ వెబ్‌సైట్లు హ్యాక్ చేసి ఉద్యోగులు, జీతాల వివరాలు పొందగలిగాడు. బిహార్‌లో ఉన్న అతని ఇంటికి మా టీమ్ వెళ్లింది. అతని ఇంటికి 22 సీసీటీవీ కెమెరాలు పెట్టుకున్నాడు. పట్నాలో కూర్చుని పలు కంపెనీల సైట్లను హ్యాక్ చేశాడు. నిందితుల వల్ల పలు కంపెనీలు వాళ్ల ఉద్యోగులను అనుమానించే పరిస్థితి వచ్చింది. సినిమాల పైరసీని ప్రధానంగా ప్రోత్సహిస్తున్నది.. బెట్టింగ్, గేమింగ్ యాప్ నిర్వాహకులు. పైరసీ సైట్లలోని లింక్‌లను క్లిక్ చేస్తే యూజర్ వివరాలన్నీ పైరసీ ముఠాకు వెళ్తాయి. డిజిటల్ మీడియా హౌస్‌లు జాగ్రత్తగా



ఉండాలి. సినిమా ఫుటేజీని భద్రపరచుకోవడంలో జాగ్రత్తగా ఉండాలి. సర్వర్‌కు ఒక ప్రొటెక్షన్ చేస్తే.. మరో మార్గంలో వస్తారు. ఎక్కువ సినిమాల పైరసీ కిరణ్, అశ్వనీకుమార్ ముఠా వల్లే జరిగింది. నిందితులు ఈసీ వెబ్‌సైట్‌ను హ్యాక్ చేసి ఎన్నికల జాబితాను మాత్రమే చూశారు. పైరసీ ద్వారా నిందితులు లక్ష డాలర్ల వరకు సంపాదించారు. ఈటీవీ విన్ కంటెంట్‌ను హర్షవర్ధన్ అనే వ్యక్తి పైరసీ చేశాడు. అతడు సాఫ్ట్‌వేర్ ఉద్యోగి. సినిమాలను పైరసీ చేయడంలో సమాజ సేవ ఏమీలేదు. పైరసీలు చేసి బెట్టింగ్ యాప్‌ల ద్వారా డబ్బు సంపాదించారు. సిరిల్ అనే వ్యక్తి నెదర్లాండ్, ప్యారిస్ ఐపీ అడ్రస్‌లు పెట్టి సినిమాలు పైరసీ చేసి అప్లోడ్ చేస్తున్నాడు. ఇతనికి బెట్టింగ్ యాప్‌ల నిర్వాహకులు నెలకు రూ.9లక్షలు ఇస్తున్నారు. ఇప్పటి వరకు 500 సినిమాలు పైరసీ చేసినట్లు గుర్తించాం" అని సీవీ ఆనంద్ తెలిపారు.

## టిజిపిఏలో ఘనంగా వాహన ఆయుధ పూజ

ట్రాక్ సూట్లు, రెయిన్ కోట్స్, లాప్ ట్యాప్‌లు బహుకరణ

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: ఆర్.బి.వి.ఆర్.ఆర్. తెలంగాణ రాష్ట్ర పోలీస్ అకాడమీ లోని ఎం.టి. పార్క్ ప్రాంగణంలో ఈ రోజు అకాడమీ డైరెక్టర్ అభిలాషా బిష్త్ ఐ పి ఎస్ ఉన్నతాధికారులు పాల్గొని వాహన ఆయుధ పూజ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అకాడమీ డైరెక్టర్ ఎం.టి. పార్క్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన దుర్గ భవానికి పూజ మరియు వాహన పూజ కార్యక్రమాలు నిర్వహించారు. దసరా పండుగను పురస్కరించుకొని, జాయింట్ డైరెక్టర్ నుండి కానిస్టేబుల్ స్థాయి వరకు ఉన్న 100 మంది అధికారులకు ట్రాక్ సూట్లు, రెయిన్ కోట్స్, లాప్ టాప్ బ్యాగులు మరియు షూలను అకాడమీ డైరెక్టర్ బహుకరించారు. పోలీస్ సిబ్బంది సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని, వారికి అవసరమైన సౌకర్యాలు కల్పించడం ద్వారా ఉత్సాహం పెంచడమే లక్ష్యంగా ఈ బహుమతులు పంపిణీ చేసినట్లు అకాడమీ డైరెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమములో పోలీస్ అకాడమీ డైరెక్టర్ అభిలాషా బిష్త్ ఐ పి ఎస్, ఇంచార్జి జాయింట్ డైరెక్టర్ డి. మురళీధర్, ఐ పి ఎస్, డిప్యూటీ డైరెక్టర్లు వెంకటేశ్వర్లు, శ్రీరామ్ మూర్తి, కె ఆర్ కె ప్రసాద్, అసిస్టెంట్ డైరెక్టర్లు శ్రీనివాస రెడ్డి, నాగేశ్వర రావు, వి శ్రీనివాస రావు, కె నరహరి, కె ధనజ, డాక్టర్ రమాదేవి, డిఎస్పి లు ఆదూరి శ్రీనివాసస రావు, టి అమృత రెడ్డి, వి భాస్కర్, దేవా రెడ్డి, సందీప్ రెడ్డి, సారంగ పాణి, కృష్ణ, ఏ ఓ కె. యాదమ్మ, ఇండోర్ మరియు అవుట్ డోర్ ఫ్యాకల్టీ సభ్యులు మోటార్ వెహికల్ విభాగ సిబ్బంది పాల్గొని పూజ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు.

సాగునీటి చెరువుల పరిరక్షణపై

# రాష్ట్ర ప్రభుత్వం దృష్టి

నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : తెలంగాణా ప్రాంతంలో సాగునీటి చెరువులు,కుంటలు,కాలువల పరిరక్షణపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. అందుకు అనుగుణంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయానుసారం సాగునీటి సంఘాల ఏర్పాటు పై సమాలోచనలు జరుపుతున్నట్లు ఆయన వెల్లడించారు. చెరువులు,కుంటలు, కాలువల భద్రత కోసం అన్ని విధాలుగా అధ్యయనం చేస్తున్నామని ఎట్టి పరిస్థితుల్లోనూ రైతులు నష్ట పోవొద్దు అన్నదే ప్రభుత్వ సంకల్పమని ఆయన స్పష్టం చేశారు. తెలంగాణా రైతాంగా ప్రయోజనాలను కాపాడడంతో పాటు సాగునీటి అంశంలో ఎటువంటి అవాంతరాలు ఎదురు కాకుండా ఉండేందుకు వీలుగా సాగునీటి సంఘాల ఏర్పాటును పరిశీలనలోకి తీసుకున్నామన్నారు. తాజగా సంభవించిన వర్షాలు ఉధృతికి చిన్న నీటిపారుదల శాఖా పరిధిలోని చెరువులు,కుంటలకు గండ్లు పడడం,కాలువలు తెగి పోవడం వంటి అంశాలతో పాటు కర్ణాటక ప్రభుత్వం ఆల్మట్టి ఎత్తు పెంచడం,సీతారామ, చనకా–కొరటా,సీతమ్మ సాగర్,మోడీకుంట వాగు అనుమతులతో పాటు ఎస్.ఎల్.బి.సి పనుల పునరుద్ధరణ పై సోమవారం డాక్టర్ బి.ఆర్.అంబెడ్కర్ సచివాలయంలో ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు.రాష్ట్ర నీటిపారుదల శాఖా ముఖ్య కార్యదర్శి రాహుల్ బొజ్జా,ప్రత్యేక కార్యదర్శి ప్రశాంత్ జీవన్ పాటిల్, నీటిపారుదల శాఖా సలహాదారుడు అదిత్యా నాధ్ దాస్,ఇ.ఎన్.సి లు అంజద్ హుస్సేన్,శ్రీనివాస్, రమేష్ బాబు లతో పాటు సి.ఇ లు అజయ్ కుమార్,మధుసూదన్ రెడ్డి,శ్రీనివాస్,పి.వి నాగేందర్,శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.స్థానిక సంస్థల ఎన్నికల అనంతరం సాగునీటి సంఘాల ఏర్పాటు ఉండేలా చూడాలని ఆయన అధికారులకు సూచించారు.ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ చిన్న సాగునీటి చేరువుల పరిరక్షణ నిమిత్తం సాగునీటి సంఘాలను ఏర్పాటు చేసిన పక్షంలో క్రమ క్రమంగా భారీ నీటి తరహా ప్రాజెక్టులకు విస్తరించేందుకు దోహద పడుతుందన్నారు. సాగునీటి సంఘంతో లష్కర్ తో పాటు సిబ్బంది, నీటిపారుదల శాఖా ఆపరేషన్ మెయింటెనెన్స్ విభాగం సమన్వయం చేసుకుని పనిచేసేలా సమన్వయం చేయగలిగితే సత్ఫాలితాలు సాధించగలమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. మొత్తం ఈ సంఘాలకు సంబంధిత డిప్యూటీ ఇంజినీర్ కన్వీనర్ గా

# ప్రజలు నమ్మడం లేదు

## స్థానిక సంస్థల ఎన్నికలపై బీఆర్ఎస్ మాజీమంత్రి జగదీశ్ రెడ్డి వ్యాఖ్యలు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : స్థానిక సంస్థల ఎన్నికలు జరుగుతాయని ప్రజలు మాత్రం నమ్మడం లేదని బీఆర్ఎస్ మాజీమంత్రి జగదీశ్ రెడ్డి అన్నారు. సోమవారం నాడు తెలంగాణ భవన్ లో మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఎన్నికలను కూడా ప్రభుత్వం ఒక ప్రహసనంలా మార్చిందన్నారు. తొమ్మిదో షెడ్యూల్ లో చేరిస్తే తప్ప బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు సాధ్యం కావని అందరికీ తెలుసు. ఇప్పటికే కేసు న్యాయస్థానంలో ఉంది, ఆ తర్వాత ఎన్నికల గురించి మాట్లాడతాం.రాహుల్ గాంధీ పీఎం అయ్యాక బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అని దిల్లీలో ధర్నా తర్వాత రేవంత్ రెడ్డి చెప్పారు. బిల్లులు ఆమోదం పొందకపోయినా జీఓ తీసుకొచ్చి బీసీల కళ్లకు గంతలు కడతారా?బీసీలకు రాజ్యాంగం తెలియదా? ఎవరు నమ్ముతారు .స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు వచ్చినా బీఆర్ఎస్ సిద్ధం.మెట్రో రైల్ విషయంలో ప్రభుత్వ వైఖరి అనుమానం కలుగుతోంది.నష్టాల్లో ఉన్న సంస్థలను ఎలా వదిలించుకోవాలా అన్ని ప్రభుత్వం చూస్తోంది.మెట్రో వాటా కొనుగోళ్లలో వెయ్యి కోట్లు చేతులు మారినట్లు కనిపిస్తోంది.

ఎల్ అండ్ టీని గట్టెక్కించేందుకే మెట్రోను సీఎం ప్రభుత్వ చేతిలోకి తీసుకున్నారు.ఇప్పటికే ఆర్టీసీ గురించి తెలిసి కూడా మెట్రో రైలును ఎందుకు తీసుకోవాల్సి వచ్చింది.మెట్రో నుంచి వైదొలగిన మరుసటి రోజే ఎల్ అండ్ టీ షేర్లు 24 గంటలలోపే భారీగా పెరిగాయి.ప్రజలపై 15 వేల కోట్ల భారం, సీఎం వెయ్యి కోట్లు వెనకేసుకున్నారు.హైదరాబాద్ ప్రజలకు ఆ మాత్రం మెట్రో రైల్ కూడా లేకుండా చేస్తారు.అప్పుడు కూడా సీఎంకు మరో వెయ్యి కోట్లు వస్తాయి.ఉద్యోగాల జీతాలకు డబ్బులు లేవు... కోసుకుతింటారా అన్న సీఎం 15 వేల కోట్ల భారం ఎందుకు నెత్తికెత్తుకున్నారు.ప్రజలపై రేవంత్ రెడ్డి ఈ భారం ఎందుకు వేశారో అందరూ ఆలోచించాలి.ఎల్ అండ్ టీ నడిపేలా ఒప్పందం ఉన్నప్పటికీ ఎందుకు పంపాల్సి వచ్చింది.కేవలం ఎల్ అండ్ టీకి లాభం చేసేందుకే రేవంత్ రెడ్డి నిర్ణయం తీసుకున్నారు.ఎల్ అండ్ టీకి చెందిన 35 వేల కోట్ల విలువైన భూములను తనకు ఇష్టమైన కంపెనీలకు అప్పగిస్తారు.రాష్ట్రంలో ప్రభుత్వం కేవలం రియల్ ఎస్టేట్ దందాలా నడుస్తోంది.జనావాసాలు లేని ప్రాంతాల్లో ఎవరైనా రోడ్లు వేస్తారా?మొదటి రోజు నుంచే తన రియల్ ఎస్టేట్ దందా పెందుకునేందుకు రేవంత్ రెడ్డి ఫ్యూచర్ ఆయనకే తెలియదు... రేపు ఉంటారో, లేదో లేని ఫ్యూచర్ సిటీకి, కట్టని అమరావతికి గ్రీన్ ఫీల్డ్ హైవే, రైల్ అట... గురుశిష్యులు ఎక్కుతారేమో కేవలం సొంత ప్రయోజనాలు తప్ప... ప్రజల ప్రయోజనాలు ఎక్కడా లేవు రాష్ట్రంలో కేసీఆర్ హయాంలో వేసిన రోడ్లు తప్ప ఇంకేమీ లేదు వేల కోట్లు దండుకునేందుకు చేస్తున్న దుర్మార్గ కుట్రను ఖండిస్తున్నాం తనకు తెలియకుండానే సినిమా టికెట్ ధరలు పెంచారని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అంటున్నారు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ఇష్టారీతిన మాట్లాడుతున్నారు

రాష్ట్ర ప్రభుత్వం స్పందించడం లేదని నిధుల కోసం ఒక ఎమ్మెల్యే ఏకంగా ప్రపంచ బ్యాంకుకే లేఖ రాశారు సీఎం, మంత్రులు, కాంగ్రెస్ ఎమ్మెల్యేలు జిమ్నాస్టిక్స్ లో పోటీ పడుతున్నట్లు ఉంది. అందరినీ సర్కస్ ఆడిస్తూ సర్కస్ మాస్టర్ మాత్రం వేల కోట్లు దండుకుంటున్నారు. ఏ ఎన్నికలు వచ్చినా ప్రజలు తమ అభిప్రాయాన్ని ఓట్ల రూపంలో చెప్పాలి. అన్ని అంశాలను ఆలోచించి ప్రజలు తీర్పు ఇవ్వాలని జగదీశ్‌రెడ్డి అన్నారు.

## ప్రెస్ క్లబ్‌లో జమ్మి మొక్కను నాటిన కమిటీ సభ్యులు



హైదరాబాద్, : ఊరు ఊరికో జమ్మి చెట్టు.. గుడి గుడికో జమ్మి చెట్టు కార్యక్రమంలో భాగంగా హైదరాబాద్ ప్రెస్ క్లబ్‌లో జమ్మి చెట్టు మొక్కలను ప్రెస్ క్లబ్ కమిటీ సభ్యులు సోమవారం నాటారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వేణు గోపాల నాయుడు గారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వృక్షం జమ్మిని ప్రతీ ఊరిలో, ప్రతీ గుడిలో నెలకొల్పాలనే ఉద్దేశ్యంతో గ్రీన్ ఇండియా ఛాలెంజ్ ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం అభినందనీయం అన్నారు. వేదకాలం నుంచి అత్యంత ప్రతిష్ట కలిగిన చెట్టుగా, భక్తి పూర్వకంగా అందరూ పూజించుకునే జమ్మి చెట్లును తెలంగాణ రాష్ట్ర వృక్షంగా ప్రభుత్వం గుర్తించింది. అయితే అనేక కారణాలతో అంతరించిపోతున్న జమ్మి చెట్లను దాని విశిష్టత రీత్యా ప్రతీ ఊరిలో, ప్రతీ గుడిలో ఉండేలా.. గ్రీన్ ఇండియా ఛాలెంజ్ తరపున ఊరు ఊరుకో జమ్మి చెట్టు గుడిగుడికో జమ్మి చెట్టు నినాదాన్ని జోగినపల్లి సంతోష్ కుమార్ తీసుకున్నందుకు అందరి పక్షాన కృతజ్ఞతలు తెలిపారు. ప్రెస్ క్లబ్ ట్రెజరర్ రాజేష్, సభ్యులు వర్దేల్లి బాపురావుతో పాటు రాష్ట్ర నాయకులు,హరితసేన రాష్ట్ర కోర్డినేటర్ గర్రెపల్లి సతీష్, ప్రెస్ క్లబ్ మేనేజర్ రాజు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

సూర్య
features@suryaa.com
కలర్స్
LIFE IS A RAINBOW
సూర్య
విజయవాడ
మంగళవారం
30 సెప్టెంబర్ 2025


## జ్ఞాన మోక్షాలను ఇచ్చే

# సిద్ధిదాత్రి దుర్గ



**నవదుర్గల్లో తొమ్మిదవ, ఆఖరి అవతారం. నవరాత్రుల్లో ఈ అమ్మవారిని పూజిస్తారు. సిద్ధి అంటే ఒక పని సిద్ధించడం, దాత్రి అంటే ఇచ్చేది. భక్తులు కోరుకున్న పనిని తీర్చే అమ్మవారు ఈమె. ఇహ సుఖాలనే కాక, జ్ఞానాన్నీ, మోక్షాన్నీ కూడా సిద్ధిదాత్రీదేవి ప్రసాదించగలదు.**

**సిద్ధి దాత్రి ప్రార్ధనా శ్లోకం**
**సిద్ధ గంధర్వ యక్షాద్యైః**
**అసురైర మరైరపి సేవ్యమానా:**
**సదా భూయాత్ సిద్ధిదా సిద్ధిదాయినీ:**
**భావం: సిద్ధులు, గంధర్వులు, యక్షులు, అసురులు, దేవతలు అందరూ సేవించే దేవత. ఎల్లప్పుడూ సిద్ధులను ఇచ్చేది, సిద్ధిని అందించేది అయిన దేవత.**

**పాలక గ్రహం: సిద్ధిదాత్రి దేవి కేతు గ్రహానికి దిశ మరియు శక్తిని అందిస్తుంది. అందువల్ల కేతు గ్రహం ఆమెచే పరిపాలించబడుతుంది.**
**:సిద్ధి ధాత్రి దేవి ఇష్టమైన పువ్వు: రాత్రి వికసించే మల్లె**
**:సిద్ధి ధాత్రి మంత్రం: దేవ్యై సిద్ధిదాత్ర్యై నమః**

**సిద్ధి ధాత్రి రూపం వర్ణన:** తామరపువ్వులో కూర్చుని ఉండే సిద్ధిధాత్రీ దుర్గాదేవికి నాలుగు చేతులు ఉంటాయి. ఒక చేతిలో కమలం, మరో చేతిలో గద, ఇంకో చేతిలో సుదర్శన చక్రం, మరో చేతిలో శంఖం ఉంటాయి. ఈ అమ్మవారిని ఆరాధించేవారికి బ్రహ్మజ్ఞానం లభిస్తుంది అని పురాణోక్తి. మానవులే కాక సిద్ధులు, గంధర్వులు, యక్షులు, అసురులు, దేవతలు కూడా సిద్ధిధాత్రీ దుర్గాదేవిని పూజిస్తారు. ఈమెను ఉపాసించేవారి కోరికలన్నీ సిద్ధిస్తాయని, సిద్ధిలతో (అసాధారణ సామర్థ్యాలు) ఆశీర్వదిస్తుంది, ఆమె అనుగ్రహం తో పరిపూర్ణతతో చేస్తారు.

**:సిద్ధిధత్రి దేవి యొక్క ప్రాముఖ్యత:** సిద్ధి అంటే ఏమిటి? సిద్ధి అంటే దాని కోరిక తలెత్తక ముందే మనకి కావాల్సినది లభిస్తుంది. ఏదైనా సాధించడానికి మీరు పని చేయాల్సిన అవసరం లేదు. దాని గురించి కేవలం ఆలోచనతో మీరు కష్టపడకుండా లేదా ప్రయత్నాలు చేయకుండా, మీరు కోరుకున్నదాన్ని సాధించగలుగుతారు. సిద్ధి అంటే ఇదే.వ్యక్తి ఏది చెప్పినా అది నిజం అవుతుంది మరియు వ్యక్తమవుతుంది, మరియు చుట్టూ ఉన్న ప్రతి ఒక్కరి ప్రయోజనం కోసం చేపట్టిన ఏ పని అయినా పరిపూర్ణతకు చేరుకుంటుంది. ఇది సిద్ధి. సిద్ధి జీవితంలోని ప్రతి రంగంలో నెరవేర్పు మరియు సంపూర్ణతను తెస్తుంది. 9 వ రోజు పూజించే తల్లి దుర్గ యొక్క ప్రాధాన్యంలో ధాత్రి అంటే "ఇచ్చేవాడు" మరియు సిద్ధి అంటే "ధ్యాన సామర్థ్యం". ఆ విధంగా ఆమె సాఫల్య దేవత, ఆమె భక్తులకు పరిపూర్ణతను (సిద్ధి) ఇస్తుంది.ఆమె తన భక్తులను జ్ఞానం మరియు వివేకంతో ఆశీర్వదించే సాఫల్య దేవత. తన భక్తులకు పరిపూర్ణత, ఆనందం మరియు హృదయ స్వచ్ఛతను సాధించడానికి సహాయపడుతుంది.

శివుడి శరీరానికి ఒక వైపు సిద్ధిదత్రి దేవత అని నమ్ముతారు. కాబట్టి, అతన్ని అర్ధనా రిశ్వర్ అని కూడా పిలుస్తారు. వేద గ్రంథాల ప్రకారం, శివుడు ఈ దేవతను ఆరాధించడం ద్వారా అన్ని సిద్ధులను పొందాడు.

విశ్వం పూర్తిగా చీకటితో నిండిన సమయంలో, ప్రపంచం గురించి ఎక్కడా సూచనలు లేవు. కానీ అప్పుడు ఉన్న దైవిక కాంతి కిరణం ప్రతిచోటా వ్యాపించి, శూన్యత యొక్క ప్రతి చోట ప్రకాశిస్తుంది. ఈ కాంతి సముద్రం నిరాకారమైనది. అకస్మాత్తుగా, ఇది ఒక ఖచ్చితమైన పరిమాణాన్ని తీసుకోవడం ప్రారంభించింది, చివరకు ఒక దైవ మహిళలా కనిపించింది, ఆమె మరెవరో కాదు మహాశక్తి దేవత. పరమ దేవత ముందుకు వచ్చి దేవతలు, బ్రహ్మ, విష్ణు, మహాదేవుల త్రిమూర్తులకు జన్మనిచ్చింది. ప్రపంచం కోసం తమ విధులను నిర్వర్తించడంలో వారి పాత్రలను అర్థం చేసుకోవడానికి ఆలోచించాలని ఆమె ముగ్గురు కు సలహా ఇచ్చింది. మహాశక్తి దేవి మాటల మేరకు ఈశ్వరుడు ఒక మహాసముద్రం ఒడ్డున కూర్చుని చాలా సంవత్సరాలు తపస్సు చేశాడు. సంతోషించిన దేవత సిద్ధిదత్రి రూపంలో వారి ముందు కనిపించింది. విష్ణు, బ్రహ్మ భార్యలను సరస్వతి, లక్ష్మి మరియు దేవత ఆది పరాశక్తి రూపాల్లో సతిగా పుట్టి పార్వతిగా పునర్జన్మ సృష్టించింది. ప్రపంచాల సృష్టికర్త పాత్రను, సృష్టిని మరియు దాని జీవులను సంరక్షించే పాత్రతో విష్ణువు, మరియు సమయం వచ్చినప్పుడు ప్రపంచాలను నాశనం చేసే పాత్రతో మహాదేవుడు సిద్ధధిత్రి దేవత బ్రహ్మను అప్పగించాడు. వారి అధికారాలు వారి భార్యల రూపంలో ఉన్నాయని ఆమె వారికి చెబుతుంది, వారు తమ పనులను నిర్వహించడానికి సహాయం చేస్తారు. దేవత వారికి, దైవిక అద్భుత శక్తులను కూడా అందిస్తుందని వారికి హామీ ఇచ్చింది, ఇది వారి విధులను నిర్వర్తించడంలో కూడా సహాయపడుతుంది.



ఈ విషయం చెప్పి, ఆమె వారికి ఎనిమిది అతీంద్రియ శక్తులను ఇచ్చింది, అందులో వారికి అనిమా, మహిమా, గారిమా, లఘిమా, ప్రాప్తి, ప్రకాంబ్య, ఇషిత్వా మరియు వశిత్వా అని పేరు పెట్టారు. అనిమా అంటే ఒకరి శరీరాన్ని చిన్న ముక్కగా తగ్గించడం, మహిమా అంటే ఒకరి శరీరాన్ని అనంతమైన పెద్ద పరిమాణానికి విస్తరించడం, గరిమా అంటే అనంతమైన బరువుగా మారడం, లఘిమా అంటే బరువులేనిది కావడం, ప్రాప్తి అంటే సర్వశక్తి కలిగి ఉండటం, ప్రకాంబ్య అంటే ఒక కోరికను సాధించడం, ఇషిత్వా అంటే సంపూర్ణమైనదాన్ని కలిగి ఉండటం ప్రభువు, మరియు వశిత్వా అంటే అందరినీ లొంగదీసుకునే శక్తి కలిగి ఉండటం. దేవత సిద్ధిదత్రి మహాదేవుడును మంజూరు చేసిన ఎనిమిది సిద్ధిలే కాకుండా, ఆమె వారికి తొమ్మిది సంపదలు మరియు పది ఇతర రకాల అతీంద్రియ శక్తులు లేదా సంభావ్యతలను మంజూరు చేసింది. ఈ రూపంలో దుర్గా అజ్ఞానాన్ని తొలగిస్తుంది మరియు ఆమె దానిని లేదా బ్రాహ్మణాన్ని గ్రహించే జ్ఞానాన్ని అందిస్తుంది. ఆమె చుట్టూ సిద్ధులు, గాంధర్వులు, యక్షులు, దేవతలు (దేవుళ్ళు) మరియు అసుర (రాక్షసులు) ఆమెను ఆరాధిస్తారు. ఆమె అందించే సిద్ధి ఆమె మాత్రమే ఉందని గ్రహించడం. ఆమె అన్ని విజయాలు మరియు పరిపూర్ణతలకుఆలంబం.

**:సిద్ధిదత్రి ఆలయం:** దుర్గా యొక్క తొమ్మిదవ మరియు చివరి రూపం సిద్ధిదత్రి జ్ఞానోదయాన్ని సూచిస్తుంది. భక్తులకు వారందరిలో గొప్ప జ్ఞాన శక్తిని బహుమతిగా ఇస్తుంది. వారణాసిలో సిద్ధిదత్రికి, ఛత్తీస్‌గఢ్ లోని దేవ్‌పహరికి అంకితం చేసిన దేవాలయాలను, అయితే మధ్యప్రదేశ్‌లోని సాగర్‌లోని ఆమె ఆలయం కూడా చాలా ప్రసిద్ధి చెందింది.

**సిద్ధిదాత్రి దేవత స్తుతి**
**యాదేవీ సర్వభూతేషు**
**సిద్ధి దాత్రి రూపేణ సంస్థితానమస్తస్మై**
**నమస్తస్మై నమస్తస్మై నమో నమః**



**డా. ఈడ్పుగంటి పద్మజారాణి**
**జ్యోతిష్యము & వాస్తు నిపుణురాలు**



## అమ్మవారి నైవేద్యం

సిద్ధిదాత్రికి పాయసం అత్యంత ప్రీతికరం. సిద్ధి దాత్రిని అత్యంత భక్తి శ్రద్ధలతో ఆరాధించడమే కాకుండా, తమకి ఎంతో ఇష్టమైన పదార్థమైన పాయసంను నైవేద్యంగా సమర్పించడం వలన సకల శుభాలను ప్రసాదిస్తుంది.

## "శ్రీ దుర్గ దేవి"గా కనకదుర్గ



శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం ఇంద్రకీలాద్రి విజయవాడ ఆంధ్ర ప్రదేశ్ దసరా శరన్నవరాత్రుల సందర్భంగా సెప్టెంబర్ 22 నుంచి అక్టోబర్ 2 వరకు దసరా మహోత్సవములలో అమ్మవారి దివ్య అలంకారములు కనకదుర్గమ్మ కి 11 రోజులు 11 అలంకారములు చేస్తారు. అందులో భాగంగా సెప్టెంబర్ 30 మంగళవారం ఆశ్వీజ శుద్ధ అష్టమి (దుర్గాష్టమి) "శ్రీ దుర్గ దేవి"గా 9వ రోజు అలంకారము చేస్తారు. అమ్మవారికి నైవేద్యము: గారెలు నిమ్మరసం కలిపిన అల్లం ముక్కలు

**అమ్మవారి చీర అలంకారం: ఎరుపు రంగు చీర**

## జన్మ చరితార్థం ...
# జోగులాంబ చరణారవిందం

తెలంగాణ రాష్ట్ర గద్వాల జిల్లా, అలంపూర్ మండలానికి చెందిన జోగులాంబ భారతదేశంలోని అష్టాదశ శక్తి పీఠాల్లో ఐదవది. జోగులాంబ, బ్రహ్మేశ్వరస్వామి వార్ల ఆలయాలు చారిత్రక ప్రసిద్ధి చెందినవి. అలాగే, ఈ క్షేత్రంలో నవ బ్రహ్మలు కొలువై ఉన్నారు, ఈ ఆలయ దర్శనం, భక్తులకు మరుపు రాని ఆధ్యాత్మిక అనుభూతిని మిగుల్చుతుంది. రాష్ట్రంలో చారిత్రకంగా శైవ క్షేత్రాల్లో అలంపూర్‌కు ప్రత్యేక స్థానం ఉంది. ఈ దేవాలయం దక్షిణ కాశీగా, ఆలయ ప్రాచీన నిర్మాణములు, విశాల ప్రాంగణాలు, అలనాటి శిల్పసౌదర్యం భక్తులను ఇట్టే కట్టిపడేస్తుంది. కన్నుతిప్పుకోనివ్వని అత్యద్భుతమైన గోపురాలు, వాటిపై ఉన్న శిల్ప కళ, స్తంభాలు నిర్మాణ శైలికి అప్పటి వారి ప్రతిభకి నిలువుటద్దాలు సజీవ సాక్షంగా ఉన్నాయి అంటే అతిశయోక్తికాదు.

**:భారతదేశ ఐదవ శక్తి పీఠం:** అష్టాదశ శక్తిపీఠాలుగా చెప్పే పీఠాలు, విష్ణుమూర్తి తన సుదర్శన చక్రంతో సతీదేవి శరీరాన్ని పద్దెనిమిది ఖండాలుగా విభజించాడట. ఆ పద్దెనిమిది భాగాలు వేర్వేరు ప్రాంతాల్లో పడ్డాయని, వాటిని ఆది శంకరాచార్యులు పద్దెనిమిది పీఠాలుగా గుర్తించి ప్రాణ ప్రతిష్ఠ చేశాడని చెబుతారు. ఇందులో ఆమె దంత భాగం అలంపూర్‌లో పడ్డట్లు దాంతో ఇక్కడ జోగులాంబ వెలసినట్లు పురాణాల కథనం

**"జోగులాంబ" అనే పదం "జోగినుల అమ్మ" నుండి ఉద్భవించింది, అంటే జోగినుల తల్లి. దీనికి వివిధ అర్థాలు ఉన్నాయి:** జోగిని లేదా జోగులాంబ – ఆమె అన్ని భూసంబంధమైన అనుబంధాలను విడిచిపెట్టిన స్త్రీ. యోగులాంబ లేదా యోగాంభ – ఆమె తన జీవితాన్ని దేవునికి అంకితం చేసిన మహిళా నర్తకి.భారతదేశంలోని శక్తి పీఠాలలో ఒకటిగా, అలంపూర్ జోగులాంబ ఆలయం మహబూబ్‌నగర్‌లోని ముఖ్యమైన ఆకర్షణలలో ఒకటి. ఈ చారిత్రక ప్రదేశం మూడు దేవాలయాలకు ప్రసిద్ధి చెందింది – నవబ్రహ్మ దేవాలయాలు, జోగులాంబ దేవాలయం మరియు సంగమేశ్వర దేవాలయం.



అలంపూర్‌లోని ప్రధాన దేవతలు జోగులాంబ మరియు బ్రహ్మేశ్వరుడు. ఇక్కడ జోగులంబ దేవత అమ్మవారు విశిష్ట రూపాన్ని కలిగి ఉంటారు. అమ్మవారి కేశాలు గాల్లో తేలుతూ అందులో బల్లులు, తేళ్లు, గబ్బిలాలు ఉంటాయి. అంతే కాకుండా తల పై కపాలం కూడా ఉంటుంది. శవాలపై తేలు, కప్ప మరియు తలపై బల్లితో కూర్చుని కనిపిస్తుంది. ఆమె నాలుకతో బయట విస్తరించి ఉన్న నగ్న అవతార్లో కనిపిస్తుంది, యోగాలో సిద్ధిని ఇచ్చే ఉగ్ర దేవత యొక్క అవతార్, అందుకే జోగులంబ అని పిలుస్తారు. ఈ పదం తెలుగులో యోగుల అమ్మ యొక్క మార్చబడిన రూపం, అంటే యోగుల తల్లి. ధైర్యవంతురాలైన ఈ దేవత అవతారం యోగాలో సిద్ధిని ప్రసాదిస్తుంది కాబట్టి దీనిని జోగుళాంబ అని పిలుస్తారు. ఈ ప్రధాన విగ్రహంతో పాటు, మీరు గణపతి, సప్తమాత్రికలు మరియు వీరభద్రను చూస్తారు. జోగుళాంబ ఆలయం తెలంగాణలోని అత్యంత ప్రసిద్ధ మత కేంద్రాలలో ఒకటి. దీనిని దక్షిణ కాశిగా పరిగణిస్తారు. జోగుళాంబ దేవతను "గృహ చండి" అని పిలుస్తారు, అంటే మన ఇళ్లను రక్షించేదేవి. వారణాసి లో విశ్వేశ్వరుని దర్శిస్తే ఎంతటి పుణ్యఫలం దక్కుతుందో అలంపూర్‌లోని "బాల బ్రహ్మేశ్వరున్ని" దర్శించినా అంతే మహా పుణ్యంఅని పురాణాలు వర్ణన. కాశీలో గంగలా, అలంపూర్ లో తుంగభద్రనది ప్రవహిస్తుండడం విశేషం. కాశీలో 64 స్నాన ఘట్టాలు ఉన్నట్టు, అలంపూర్‌లో 64 స్నాన ఘట్టాలున్నాయి. అష్టాదశ శక్తి పీఠాల్లో17 వ శక్తి పీఠం కాశీ విశాలాక్షి అమ్మవారు అక్కడ, అయిదవ శక్తి పీఠంగా జోగులాంబ అమ్మవారు ఇక్కడ వెలిశారు. ప్రసిద్ధ ఆలయం చాళుక్య కళ మరియు సంస్కృతికి సాక్ష్యంగా నిలుస్తుంది. తుంగభద్ర మరియు కృష్ణ ఆలంపూర్ సమీపంలో సంగమంలో కనిపిస్తారు, అందుకే దీనిని దక్షిణ కైలాసం అని కూడా పిలుస్తారు. నేటి అలంపూర్‌లో వేలాది సంవత్సరాలుగా బ్రహ్మ గొప్ప తపస్సు చేశాడని కూడా చెబుతారు, మరియు తన కోసం సృష్టి శక్తులను ప్రసాదించిన శివుడిని సంతోషపెట్టాడు. అందువల్ల, ఈ దేవతను బ్రహ్మేశ్వర అని కూడా పిలుస్తారు మరియు దేవత యోగిని లేదా జోగులంబ అని పిలుస్తారు, ఇది తల్లి పార్వతికి పర్యాయపదంగా ఉంది.ఇక్కడ ఏడవ శతాబ్దానికి చెందిన ప్రాచీన నవబ్రహ్మ ఆలయం ఉంది. ఇది శ్రీశైలానికి పశ్చిమ ద్వారంగా భావింపబడింది. తుంగభద్ర, కృష్ణా నదులు అలంపూర్ కు దగ్గరలో కలుస్తాయి. ఇక్కడి తొమ్మిది నవ బ్రహ్మ దేవాలయములు కూడా శివాలయాలే సమీపంలో కృష్ణ, తుంగభద్ర నదులు సంగమించడం వల్ల అలంపురాన్ని దక్షిణకాశీగా అభివర్ణిస్తూ ఉంటారు. 14 వ శతాబ్దంలో బహమనీ సుల్తాన్ ఈ ఆలయంపై దాడి చేసి ధ్వంసం చేశారు. జోగులాంబ, చండి, ముండి విగ్రహాలను బ్రహ్మేశ్వరస్వామి ఆలయంలో భద్రపర్చారు. కొద్ది సంవత్సరాల క్రితం 2005లో జోగులాంబ ఆలయాన్ని ప్రత్యేకంగా నిర్మించారు.

# నేటి నుండే మహిళల వరల్డ్ కప్



రేపటి నుంచి (సెప్టెంబర్ 30) మహిళల క్రికెట్ మహా సంగ్రామం ప్రారంభం కానుంది. ఈ మెగా టోర్నీకి భారత్ , శ్రీలంక సంయుక్తంగా ఆతిథ్యమిస్తున్నాయి. నవంబర్ 2 వరకు జరిగే ఈ క్రికెట్ పండుగలో మొత్తం 8 జట్లు (భారత్, ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్, దక్షిణాఫ్రికా, న్యూజిలాండ్, పాకిస్తాన్, బంగ్లాదేశ్, శ్రీలంక) పాల్గొంటున్నాయి. 5 వేదికలపై 34 రోజుల పాటు 31 మ్యాచ్లు జరుగనున్నాయి. మహిళల వన్డే వరల్డ్కప్లో ఇది 13వ ఎడిషన్.

**మ్యాచ్లు ఎక్కడ జరుగుతాయి..?**

భారత్లో: గౌహతి, ఇండోర్, విశాఖపట్నం, నవి ముంబై

శ్రీలంకలో: కొలంబో కొలంబోలో మొత్తం 10 మ్యాచ్లు జరుగుతాయి. పాకిస్తాన్ జట్టు ఆడే అన్ని మ్యాచ్లు ఇక్కడే షెడ్యూల్ అయ్యాయి. మ్యాచ్ టైమింగ్స్..ఒక్క మ్యాచ్ మినహా అన్ని మ్యాచ్లు భారతకాలమానం ప్రకారం మధ్యాహ్నం 3 గంటలకు ప్రారంభమవుతాయి. అక్టోబర్ 26న న్యూజిలాండ్ ఇంగ్లండ్ మ్యాచ్ మాత్రం ఉదయం 11 గంటలకు ప్రారంభమవుతుంది.

**జట్ల కెప్టెన్లు...**

భారత్- హర్మన్ప్రీత్ కౌర్ ,ఆస్ట్రేలియా- అలిస్సా హీలీ ,ఇంగ్లాండ్- నాట్ స్కివర్-బ్రంట్,న్యూజిలాండ్- సోఫీ డివైన్ పాకిస్తాన్- ఫాతిమా సనా,దక్షిణాఫ్రికా- లారా వోల్వార్ట్ బంగ్లాదేశ్- నిగార్ సుల్తానా జోటి ,శ్రీలంక- చమారి అటపత్తు

భారత మ్యాచ్లు..

సెప్టెంబర్ 30: భారత్ శ్రీలంక - గౌహతి
అక్టోబర్ 5: భారత్ పాకిస్తాన్ - కొలంబో
అక్టోబర్ 12: భారత్ ఆస్ట్రేలియా - విశాఖపట్నం
అక్టోబర్ 19: భారత్ ఇంగ్లాండ్ - ఇండోర్
అక్టోబర్ 23: భారత్ న్యూజిలాండ్ - నవి ముంబై
అక్టోబర్ 26: భారత్ బంగ్లాదేశ్ - నవి ముంబై
అక్టోబర్ 29, 30: సెమీఫైనల్స్
నవంబర్ 2: ఫైనల్

**భారత జట్టు..** హర్మన్ప్రీత్ కౌర్ (కెప్టెన్), స్మృతి మంధన (వైస్ కెప్టెన్), జెమిమా, రిచా ఘోష్, దీప్తి శర్మ, రేణుకా సింగ్, స్నేహ్ రాణా, హర్లీన్, అరుంధతి రెడ్డి, రాధా యాదవ్, ఉమా చేత్రి, అమన్జోత్, కాంతి గౌడ్, శ్రీ చరణి, ప్రతికా రావల్.

**రిజర్వ్ :** తేజల్ హసాబ్నిస్, ప్రేమా రావత్, ప్రియా మిశ్రా, మిన్ను మణి, సయాలి సత్ఘారేప్రసార వివరాలు మహిళల వన్డే వరల్డ్కప్ 2025ను భారత్లో స్టార్ స్పోర్ట్స్ నెట్వర్క్ .

# విండీస్‌కు మరో షాక్ -అల్జారీ జోసఫ్ అవుట్

అక్టోబర్ 2 నుంచి భారత్తో ప్రారంభంకాబోయే రెండు మ్యాచ్ల టెస్ట్ సిరీస్కు ముందు వెస్టిండీస్ జట్టుకు మరో బిగ్ షాక్ తగిలింది. ఇప్పటికే యువ స్పీడ్ గన్ షమార్ జోసఫ్ (గాయం) సేవలను కోల్పోయిన విండీస్.. తాజాగా వారి ప్రధాన పేసర్ అల్జారీ జోసప్ను కూడా మిస్ అయ్యింది. అల్జారీ వెన్నెముక సమస్య కారణంగా భారత్తో సిరీస్కు దూరమైనట్లు విండీస్ క్రికెట్ బోర్డు అధికారికంగా ప్రకటించింది. అల్జారీ స్థానాన్ని జెడియా బ్లేడ్స్తో భర్తీ చేస్తున్నట్లు వెల్లడించింది. తొలుత అల్జారీ స్థానంలో జేసన్ హోల్డర్తో భర్తీ చేయాలని విండీస్ బోర్డు భావించినప్పటికీ.. అతను నో చెప్పినట్లు తెలుస్తుంది. హోల్డర్ ముందుగానే ఓ మెడికల్ ప్రొసీజర్ను ప్లాన్ చేసుకున్నందున భారతతో సిరీస్ ఆడలేనని చెప్పినట్లు సమాచారం.అంతకుముందు షమార్ జోసఫ్ స్థానాన్ని విండీస్ బోర్డు 22 ఏళ్ల బార్బడోస్ ఆల్రౌండర్ జోహాన్ లేన్తో భర్తీ చేసింది.కాగా, ఆసియా కప్ తర్వాత కేవలం 3 రోజుల గ్యాప్లోనే భారత్, వెస్టిండీస్ మధ్య టెస్ట్ సిరీస్ ప్రారంభం కానుంది. అక్టోబర్ 2 నుంచి 6 వరకు అహ్మదాబాద్లోని నరేంద్ర మోదీ స్టేడియం వేదికగా తొలి టెస్ట్ జరగనుంది. అనంతరం అక్టోబర్ 10 నుంచి 14 వరకు న్యూఢిల్లీలో రెండో టెస్ట్ జరుగుతుంది.ఈ సిరీస్ స్టార్ స్పోర్ట్స్ నెట్వర్క్లో ప్రత్యక్ష ప్రసారం అవుతుంది. జియో హాట్స్టార్ యాప్లో లైవ్ స్ట్రీమింగ్ అవుతుంది.భారత జట్టు: శుభ్మన్ గిల్ (కెప్టెన్), యశస్వి జైస్వాల్, కేఎల్ రాహుల్, సాయి సుదర్శన్, దేవదత్ పడిక్కల్, ధ్రువ్ జురెల్ (వికెట్కీపర్), రవీంద్ర జడేజా (వైస్ కెప్టెన్), వాషింగ్టన్ సుందర్, జస్ప్రీత్ బుమ్రా, అక్షర్ పటేల్, నితీష్ కుమార్ రెడ్డి, ఎన్. జగదీశన్ (వికెట్కీపర్), మహ్మద్ సిరాజ్, ప్రసిద్ధ్ కృష్ణ, కుల్దీప్ యాదవ్ వెస్టిండీస్: రోస్టన్ ఛేజ్ (కెప్టెన్), కెవ్లాన్ ఆండర్సన్, తేజ్నరైన్ చంద్రపాల్, జాన్ క్యాంప్బెల్,



జోహన్ లేన్, అలిక్ అథానాజ్, బ్రాండన్ కింగ్, జస్టిన్ గ్రీవ్స్, షాయ్ హెూప్, టెవిన్ ఇమ్లాచ్, జోమెల్ వారికన్, ఆండర్సన్ ఫిలిప్, జెడియా బ్లేడ్స్, జేడన్ సీల్స్, ఖారీ పియెర్

# హర్మన్ స్మృతి ఫామ్‌పై భారత్ ఆశలు



సారథిగా, బ్యాటర్గా హర్మన్ప్రీత్ కౌర్ భారత జట్టుకు ఎంతో ముఖ్యమైన ప్లేయర్. భారత్ చివరగా 2017లో ప్రపంచకప్ ఫైనల్ చేరడంలో ఆమెదే కీలక పాత్ర. అప్పుడు హర్మన్ సెమీఫైనల్లో 171 పరుగుల విధ్వంసక ఇన్నింగ్స్తో భారత్ను గెలిపించింది. ఫైనల్లో ఓటమి ఇప్పటికీ ఆమెను బాధిస్తూ ఉంటుందనడంలో సందేహం లేదు. ఆ ఒక్క టోర్నీలోనే కాదు.. మొత్తంగా ప్రపంచకప్లలో హర్మన్ప్రీత్ రికార్డు అద్భుతం. అయిదోసారి ప్రపంచకప్ ఆడుతున్న ఆమె ఇప్పటివరకు ఆ టోర్నీలో 26 మ్యాచ్లు, 22 ఇన్నింగ్స్లో 51.52 సగటుతో 876 పరుగులు సాధించింది. ఇందులో మూడు సెంచరీలు, నాలుగు అర్ధసెంచరీలు ఉన్నాయి. ప్రపంచ కప్పుల్లో అత్యధిక శతకాలు సాధించిన భారత మహిళగా రికార్డు హర్మన్ పేరిటే ఉంది. మహిళల వన్డేలు, టీ20లు రెంటిలోనూ మూడు వేల పరుగులకుపైగా చేసిన ఏకైక భారత బ్యాటర్ ఆమె. మిడిల్ ఆర్డర్లో ఇన్నింగ్స్కు వెన్నెముకలా నిలిచే హర్మన్ రాణించడం భారత జట్టుకు ఎంతో అవసరం. ఇంగ్లాండ్లో ఓ సెంచరీ కొట్టిన ఆమె, ఇటీవల ఆస్ట్రేలియాతో సిరీస్లో గొప్పగా రాణించలేదు. అయినా ప్రపంచకప్పుల్లో గొప్ప రికార్డున్న హర్మన్..సొంతగడ్డపైనా అదే జోరు కొనసాగిస్తుందని భారత జట్టు ఆశిస్తోంది.

భీకర ఫామ్లో : ఈ ప్రపంచకప్లో భారత జట్టుపై మంచి అంచనాలు ఉన్నాయంటే ప్రధాన కారణం సూపర్ స్టార్ బ్యాటరే స్మృతి మంధాననే. ఈ నంబర్వన్ బ్యాటర్ విధ్వంసక ఫామ్లో ఉంది. ఈ ఏడాది ఇప్పటివరకు ఆడిన 14 వన్డేల్లో భారత్ 10 నెగ్గడంలో ఆమె ప్రధాన పాత్ర పోషించింది. ధనాధన్ ఇన్నింగ్స్తో అదిరే ఆరంభాలనిస్తోన్న ఆమె.. 2025లో 66.28 సగటుతో 928 పరుగులు చేసింది. ఇందులో నాలుగు శతకాలు ఉన్నాయి. ఈ ఏడాది వన్డేల్లో అత్యధిక పరుగులు చేసిన బ్యాటర్ మంధాననే. తాజాగా ఆస్ట్రేలియాతో జరిగిన సిరీస్తో స్మృతి విధ్వంసం పతాక స్థాయికి చేరింది. మూడు మ్యాచ్లో పరుగుల వరద పారించిన ఆమె.. వంద సగటుతో 300 పరుగులు చేసింది. 58, 117, 125 స్కోర్లతో ప్రపంచకప్పై అభిమానుల అంచనాలను పెంచేసింది. మూడో వన్డేలో అయితే ఆమె 50 బంతుల్లోనే శతకం బాదింది. గత ప్రపంచకప్ (2022)లో స్మృతి గొప్పగా రాణించింది. ఏడు మ్యాచ్లో 46.71 సగటుతో 327 పరుగులు చేసింది. భారత్ తరఫున ఆమే టాప్ స్కోరర్. ఆ టోర్నీ తర్వాత స్మృతి 58.33 సగటు, 99.15 స్ట్రైక్రేట్తో 2100 పరుగులు చేసింది. ఆ కాలంలో వేరే ఏ బ్యాటర్ కూడా 1800కి మించి పరుగులు చేయలేదు. షాట్ల ఎంపికలో స్పష్టత ఆమెకు ఎంతో ఉపకరిస్తోంది. స్మృతి ఇదే ఫామ్ను కొనసాగిస్తే విశ్వసమరంలో భారత్కు తిరుగుండదు.

# నిషేధంపై మలేషియా అప్పీల్

మలేషియా ఫుట్బాల్ అధికారులు సోమవారం ఆసియా కప్ క్వాలిఫైయర్కు సంబంధించిన పత్రాల సమర్పణ ప్రక్రియలో “సాంకేతిక లోపం” కారణమని ఆరోపించారు, దీని ఫలితంగా దేశంలోని ఏడుగురు జాతీయ ఆటగాళ్లను సస్పెండ్ చేసింది. ఫుట్బాల్ పిచ్చి దేశంలో క్రీడను దిగ్భ్రాంతికి గురిచేసిన తీర్పును శుక్రవారం ఎదుర్కోవాలని మలేషియా ఫుట్బాల్ అసోసియేషన్ ప్రతిజ్ఞ చేసింది, “వారసత్వం” లేదా సహజసిద్ధమైన ఆటగాళ్ళు అని పిలవబడే వారు చట్టబద్ధమైన పౌరులు అని అన్నారు. స్పెయిన్ లా లిగాలో ఆడిన మొట్టమొదటి సహజ మలేషియన్ అయిన సెంటర్-బ్యాక్ ఫకుండో గార్సెస్ (26)తో సహా ఆ గ్రూప్పై ఏడాది పాటు నిషేధం విధించింది. “డాక్టరేటెడ్ డాక్యుమెంటేషన్ ఉపయోగించి ఆటగాళ్లను రంగంలోకి దించిందని, గాబ్రియేల్ ఫెలిపే అరోచా, రోడ్రిగో జూలియన్ హెూల్గాడో, ఇమనోల్ జేవియర్ మచుకా, జోవో విటర్ బ్రాండావో ఫిగ్యురెడో, జాన్ ఇరాజాబల్ ఇరౌర్గుయ్ మరియు హెక్టర్ అలెజాండ్రో హెవెల్ సెరానోలకు కూడా 2,000 స్విస్ ఫ్రాంక్ల జరిమానా విధించింది” అని ఆరోపించింది.”అడ్మినిస్ట్రేటివ్ సిబ్బంది నిర్వహించినప్రపంచ ఫుట్బాల్ సంస్థ నిర్ణయాన్ని ప్రశ్నించారు.”సరైన ప్రక్రియను అనుసరించింది మరియు మరియు మలేషియా ప్రభుత్వంతో సహకరించింది” అని శక్తివంతమైన జోహెూర్ దారుల్ తాజిమ్ ఫుట్బాల్ క్లబ్ (%జేఖు%) యజమాని తుంకు ఇస్మాయిల్ సుల్తాన్ ఇబ్రహీం అన్నారు.” దీనిని ఆమోదించింది, కాబట్టి ఇప్పుడు నిర్ణయం ఎందుకు మారింది? “అకస్మాత్తుగా అలాంటి నిర్ణయం తీసుకోవడానికి దారితీసినది ఏమిటి?” అని ఆయన ఆదివారం స్థానిక మీడియాతో అన్నారు.మలేషియా కమ్యూనికేషన్ల మంత్రి ఫహ్మి ఫడ్జిల్ సోమవారం “ప్రభుత్వానికి సంబంధించినంతవరకు, పత్రాలు సరిగ్గా ఉన్నాయి మరియు ఎటువంటి సమస్య లేదు” అని అన్నారు.”హరిమౌ మలయా పునరుజ్జీవనం పట్ల అసూయపడే లేదా ఆందోళన చెందుతున్న కొన్ని పార్టీలు ఈ విషయాన్ని లేవనెత్తాయి,” అని ఫహ్మి న్యూ స్ట్రెయిట్స్ టైమ్స్ వార్తాపత్రికతో అన్నారు.జూన్లో ఆసియా కప్ క్వాలిఫైయర్లో వియత్నాంపై మలేషియా 4-0 తేడాతో విజయం సాధించిన తర్వాత ఈ వివాదం చెలరేగింది.మలేషియా ప్రస్తుతం రెండు మ్యాచ్లలో ఆరు పాయింట్లతో వారి 2027 ఆసియా కప్ క్వాలిఫైయింగ్ గ్రూప్లో అగ్రస్థానంలో ఉంది, ఇంకా ఆంక్షలు విధించబడవు. “ప్రస్తుత చట్టపరమైన ప్రక్రియకు అనుగుణంగా అప్పీల్ దాఖలు చేయడానికి ముందు డాక్యుమెంట్ సమర్పణ ప్రక్రియలో సాంకేతిక లోపాన్ని మేము గుర్తించామని తెలియజేస్తోంది” అని కి పంపిన ఒక ప్రకటన తెలిపింది.అసోసియేషన్ వివరాలు ఇవ్వడానికి నిరాకరించింది. సెక్రటరీ జనరల్ నూర్ అజ్మాన్ రెహమాన్ ప్రకటనలో “ఈ విషయాన్ని చాలా తీవ్రంగా పరిగణిస్తుంది” అని అన్నారు.”అయితే, ఇందులో పాల్గొన్న వారసత్వ ఆటగాళ్లు చట్టబద్ధమైన మలేషియా పౌరులు అని నొక్కి చెప్పాలనుకుంటోంది” అని ఆయన అన్నారు.ఒక తీర్పులో మలేషియాలో ఆగ్రహాన్ని రేకెత్తించిన , పై 350,000 స్విస్ ఫ్రాంక్ల (%వి%440,000) జరిమానా విధించింది.చాలా మంది మలేషియన్లు ప్రపంచ ఫుట్బాల్ సంస్థ నిర్ణయాన్ని



ప్రశ్నించారు.”సరైన ప్రక్రియను అనుసరించింది మరియు మరియు మలేషియా ప్రభుత్వంతో సహకరించింది” అని శక్తివంతమైన జోహెూర్ దారుల్ తాజిమ్ ఫుట్బాల్ క్లబ్ (%జేఖు%) యజమాని తుంకు ఇస్మాయిల్ సుల్తాన్ ఇబ్రహీం అన్నారు.” దీనిని ఆమోదించింది, కాబట్టి ఇప్పుడు నిర్ణయం ఎందుకు మారింది? “అకస్మాత్తుగా అలాంటి నిర్ణయం తీసుకోవడానికి దారితీసినది ఏమిటి?” అని ఆయన ఆదివారం స్థానిక మీడియాతో అన్నారు.మలేషియా కమ్యూనికేషన్ల మంత్రి ఫహ్మి ఫడ్జిల్ సోమవారం “ప్రభుత్వానికి సంబంధించినంతవరకు, పత్రాలు సరిగ్గా ఉన్నాయి మరియు ఎటువంటి సమస్య లేదు” అని అన్నారు.”హరిమౌ మలయా పునరుజ్జీవనం పట్ల అసూయపడే లేదా ఆందోళన చెందుతున్న కొన్ని పార్టీలు ఈ విషయాన్ని లేవనెత్తాయి,” అని ఫహ్మి న్యూ స్ట్రెయిట్స్ టైమ్స్ వార్తాపత్రికతో అన్నారు.జూన్లో ఆసియా కప్ క్వాలిఫైయర్లో వియత్నాంపై మలేషియా 4-0 తేడాతో విజయం సాధించిన తర్వాత ఈ వివాదం చెలరేగింది.మలేషియా ప్రస్తుతం రెండు మ్యాచ్లలో ఆరు పాయింట్లతో వారి 2027 ఆసియా కప్ క్వాలిఫైయింగ్ గ్రూప్లో అగ్రస్థానంలో ఉంది, ఇంకా ఆంక్షలు విధించబడవు. “ప్రస్తుత చట్టపరమైన ప్రక్రియకు అనుగుణంగా అప్పీల్ దాఖలు చేయడానికి ముందు నుండి పూర్తి తీర్పు కోసం వేచి ఉంది” అని అది తెలిపింది.

# అల్కరాజ్ టోక్యో సెమీస్‌లో విజయం



ఆదివారం జపాన్ ఓపెన్లో అమెరికన్ బ్రాండన్ నకాషిమాను 6-2, 6-4 తేడాతో ఓడించి సెమీఫైనల్స్కు చేరుకున్న కార్లోస్ అల్కరాజ్ తన చీలమండ గాయంతో మళ్ళీ ఇబ్బంది పడలేదు. టోక్యోలో జరిగిన తన ప్రారంభ మ్యాచ్లో ప్రపంచ నంబర్ వన్ ఆటగాడు తనను తాను గాయపరచుకున్నాడు మరియు తన తదుపరి విహారయాత్ర తర్వాత గాయం తనను ఆందోళనకు గురిచేసిందని మరియు కోర్టులో తన మనస్సులో ఉందని ఒప్పుకున్నాడు. స్పెయిన్ ఆటగాడు మళ్ళీ తన ఎడమ సాక్ పైభాగంలో స్ట్రాపింగ్ను ప్రదర్శిస్తూ ఆడాడు కానీ అది మరొక సౌకర్యవంతమైన విజయంలో అతనికి ఇబ్బంది కలిగించినట్లు కనిపించలేదు. అల్కరాజ్ ఒక గంట 20 నిమిషాల్లో గెలిచాడు మరియు సోమవారం జరిగే సెమీఫైనల్స్లో నార్వేకు చెందిన ప్రపంచ నంబర్ 12 కాస్పర్ రూడ్ను ఎదుర్కొంటాడు.”నేను ఈ రోజు నమ్మశక్యం కాని విధంగా ఆడాను, నేను అబద్ధం చెప్పను” అని అల్కరాజ్ అన్నాడు.”నేను కోర్టులో ప్రతిదీ చేయగలనని నాకు అనిపించింది, ప్రతి షాట్ ఆడుతున్నాను.”బెల్జియంకు చెందిన జిజౌ బెర్గ్స్పై మునుపటి రాత్రి విజయంలో అల్కరాజ్ తన సర్వీస్ను మూడుసార్లు బ్రేక్ చేశాడు.అతను నకాషిమాకు ఎలాంటి సహాయం అందించలేదు మరియు టోక్యో ప్రేక్షకుల ముందు ఒక సెట్ ఆధిక్యంలోకి వెళ్ళాడు.ప్రపంచ 33వ ర్యాంక్లో ఉన్న నకాషిమా రెండవ సెట్లో పట్టు సాధించడానికి ప్రయత్నించాడు, కానీ అల్కారాజ్ ఐదవ గేమ్లో అతన్ని బ్రేక్ చేశాడు మరియు వెనక్కి తిరిగి చూడలేదు.స్పెయిన్ ఆటగాడు మూడు మ్యాచ్ పాయింట్లను తిరస్కరించాడు కానీ ఒక ఆట తర్వాత ఎటువంటి తప్పు చేయలేదు, బేస్లైన్ను తాకిన దుర్మార్గపు ఫోర్హ్యాండ్తో ఒప్పందాన్ని ముగించాడు.అల్కారాజ్ సెమీ-ఫైనల్ ప్రత్యర్థి రూడ్ 6-3, 6-2తో ఆస్ట్రేలియన్ క్వాలిఫైయర్ అలెగ్జాండర్ వుకిక్ను ఓడించాడు.ప్రపంచ ఐదవ ర్యాంక్లో ఉన్న టేలర్ ఫ్రిట్జ్ మరో సెమీ-ఫైనల్లో తోటి అమెరికన్ జెన్సన్ బ్రూక్స్బితో తలపడతాడు.రెండవ ర్యాంక్లో ఉన్న ఫ్రిట్జ్, మరో అమెరికన్ సెబాస్టియన్ కోర్డాపై కఠినమైన క్వార్టర్ ఫైనల్ను అధిగమించి 6-3, 6-7 (5/7), 6-3 తేడాతో గెలిచాడు.బ్రూక్స్బి మూడవ ర్యాంక్లో ఉన్న డెన్మార్క్కు చెందిన హోల్గర్ రూన్ను 6-3, 6-3తో ఓడించాడు.ఈ నెలలో లావర్ కప్లో అల్కరాజ్ను ఓడించిన ఫ్రిట్జ్, టోక్యోలో తన చివరి ఉదయం మ్యాచ్ కోసం 27 ఉష్ణోగ్రతలు ఉన్న వాతావరణంతో తాను ఇబ్బంది పడ్డానని చెప్పాడు.”నేను అంత వేడిగా మరియు తేమగా ఉంటుందని ఊహించలేదు” అని అతను చెప్పాడు.

# జూనియర్ ప్రపంచకప్‌లో అనుష్కకు డబుల్ గోల్డ్



న్యూఢిల్లీ: అంతర్జాతీయ షూటింగ్ క్రీడా సమాఖ్య (ఐఎస్ఎస్ఎఫ్) జూనియర్ ప్రపంచకప్ టోర్నమెంట్లో భారత షూటర్ అనుష్క ఠాకూర్ గురి అదిరింది. జూనియర్ మహిళల 50 మీటర్ల ప్రోన్ ఈవెంట్లో స్వర్ణ పతకం నెగ్గిన అనుష్క... తాజాగా 50 మీటర్ల రైఫిల్ త్రీ పొజిషన్ ఈవెంట్లోనూ మెరిసి పసిడి పతకాన్ని దక్కించుకుంది. ఆదివారం జరిగిన 50 మీటర్ల రైఫిల్ త్రీ పొజిషన్ ఫైనల్లో అనుష్క 461 పాయింట్లు స్కోరు చేసి అగ్రస్థానంలో నిలిచింది. భారత్కే చెందిన మహిత్ సంధూ 422.7 పాయింట్లతో ఐదో స్థానంలో, ప్రాచి గైక్వాడ్ 399.3 పాయింట్లతో ఏడో స్థానంలో నిలిచారు. జూనియర్ పురుషుల 50 మీటర్ల రైఫిల్ త్రీ పొజిషన్ ఈవెంట్లో భారత షూటర్ అడ్రియన్ కర్మాకర్ రజత పతకాన్ని సంపాదించాడు. అడ్రియన్ 454.8 పాయింట్లు స్కోరు చేసి రెండో స్థానంలో నిలిచాడు. మరో నాలుగు రోజులపాటు జరిగే ఈ టోర్నీలో ప్రస్తుతం భారత్ పతకాల పట్టికలో నంబర్వన్ ర్యాంక్లో కొనసాగుతోంది. భారత్ ఖాతాలో 4 స్వర్ణాలు, 6 రజతాలు, 4 కాంస్యాలతో కలిపి మొత్తం 13 పతకాలు ఉన్నాయి.

# టేబుల్ టెన్నిస్‌లో మానవ్ గెలుపు బోణీ



బీజింగ్: వరల్డ్ టేబుల్ టెన్నిస్ (డబ్ల్యూటీటీ) చైనా స్మాష్ టోర్నమెంట్లో భారత నంబర్వన్, తెలంగాణ క్రీడాకారిణి ఆకుల శ్రీజ శుభారంభం చేసింది. ఆదివారం జరిగిన మహిళల సింగిల్స్ తొలి రౌండ్లో ప్రపంచ 42వ ర్యాంకర్ శ్రీజ 11%-6, 11-9, 11-7తో ప్రపంచ 103వ ర్యాంకర్ యాంగ్ యియున్ (చైనా)పై విజయం సాధించి రెండో రౌండ్లోకి దూసుకెళ్లింది. 25 నిమిషాలపాటు జరిగిన ఈ మ్యాచ్లో శ్రీజ తన సర్వీస్లో 15 పాయింట్లు, ప్రత్యర్థి సర్వీస్లో 18 పాయింట్లు సాధించింది. మరోవైపు యాంగ్ తన సర్వీస్లో 11 పాయింట్లు, ప్రత్యర్థి సర్వీస్లో 11 పాయింట్లు దక్కించుకుంది. శ్రీజ కాకుండా భారత్ నుంచి మెయిన్ ‘డ్రా’లో మనిక బత్రా మాత్రమే బరిలో ఉంది. భారత్కే చెందిన అహిక ముఖర్జీ, స్వస్తిక ఘోష్, దియా చిటాలె, యశస్విని ఘోర్పడే క్వాలిఫయింగ్ రౌండ్ను దాటి మెయిన్ ‘డ్రా’కు అర్హత పొందలేకపోయారు.మానవ్ బోణీ : పురుషుల సింగిల్స్ విభాగంలో భారత నంబర్వన్, ప్రపంచ 42వ ర్యాంకర్ మానవ్ ఠక్కర్ గెలుపు బోణీ కొట్టాడు. తొలి రౌండ్లో మానవ్ 11-5, 11-6, 11-%9తో ప్రపంచ 44వ ర్యాంకర్ ఫిన్ లు (ఆస్ట్రేలియా)పై గెలుపొందాడు. 20 నిమిషాల్లోనే ముగిసిన ఈ మ్యాచ్లో మానవ్ తన సర్వీస్లో 18 పాయింట్లు, ప్రత్యర్థి సర్వీస్లో 15 పాయింట్లు సంపాదించాడు. భారత్కే చెందిన అంకుశ్ భట్టాచార్య తొలి రౌండ్లోనే వెనుదిరిగాడు. క్వాలిఫయర్గా మెయిన్ ‘డ్రా’లో అడుగు పెట్టిన అంకుర్ 11-3, 9-11, 10-12, 11-6, 8-11తో నికోలస్ లుమ్ (ఆస్ట్రేలియా) చేతిలో పోరాడి ఓడిపోయాడు.

# "రాజా సాబ్" ట్రైలర్ రిలీజ్, సంక్రాంతికి వరల్డ్ వైడ్ గా థియేట్రికల్ రిలీజ్

రెబల్ స్టార్ ప్రభాస్, టాలెంటెడ్ డైరెక్టర్ మారుతి, ప్రెస్టీజియస్ ప్రొడక్షన్ హౌస్ పీపుల్ మీడియా ఫ్యాక్టరీ కాంబినేషన్ లో రూపొందుతున్న క్రేజీ మూవీ "రాజా సాబ్" ట్రైలర్ వచ్చేసింది. ఈ ట్రైలర్ కోసం రెబల్ ఫ్యాన్స్, మూవీ లవర్స్ ఎంతగానో ఎదురుచూస్తున్నారు. వారి వెయిటింగ్ కు తెరదించుతూ అన్ని కమర్షియల్ ఎలిమెంట్స్ తో "రాజా సాబ్" ట్రైలర్ పండుగ ఫీస్ట్ ను అందిస్తూ రిలీజైంది. ఫన్, ఫియర్ తో పాటు వింటేజ్ ప్రభాస్ ను అల్ట్రా స్టైలిష్ గా చూపించిన ట్రైలర్ ఆకట్టుకుంటోంది. ప్రభాస్ ను ఒక హిప్నాటిస్ట్ ఓ భారీ హవేలీలోకి తీసుకెళ్తడంతో ట్రైలర్ ప్రారంభమవుతుంది. అక్కడ అనూహ్య ఘటనలు చోటు చేసుకుంటాయి. దానికి కారణం తాత (సంజయ్ దత్). సైకలాజికల్ గా అన్ని విద్యలు తెలిసి, ప్రేతాత్మలను నియంత్రిస్తూ బ్రెయిన్ తో గేమ్ ఆడుకునే ఆ తాత శక్తిని ఎదుర్కోవడం అసాధ్యం. 'అభీ దేఖ్ లీజియో...' అంటూ ఆ దుష్టశక్తిని ఎదుర్కొనేందుకు రాజా సాబ్ గా హవేలీలోకి అడుగుపెడతాడు ప్రభాస్. రాజా సాబ్ లుక్ లో ప్రభాస్ మేకోవర్, స్క్రీన్ ప్రెజెన్స్, బాడీ లాంగ్వేజ్ వన్స్ మోర్ అనేలా ఉంది. హవేలీలో జరిగిన ప్రతి ఘటన ప్రేక్షకుల్ని మెస్మరైజ్ చేసేలా పిక్చరైజ్ చేశారు దర్శకుడు మారుతి. మొసలితో ప్రభాస్ చేసిన ఫైట్, దుష్టశక్తులతో పోరాడే తీరు ట్రైలర్ లో హైలైట్ గా నిలుస్తోంది. ఈ హారర్ ఎలిమెంట్స్ తో పాటు బ్యూటిఫుల్ హీరోయిన్స్ తో ప్రభాస్ చేసిన ఫన్, రొమాంటిక్ సీన్స్ మరో ఆకర్షణగా మారాయి. "రాజా సాబ్" ట్రైలర్ లోని హై టెక్నికల్ వ్యాల్యూస్, సీజీ వర్క్స్ ఈ సినిమాను పీపుల్ మీడియా ఫ్యాక్టరీ ఎంత అన్ కాంప్రమైజ్డ్ గా నిర్మించిందో చూపిస్తున్నాయి. టాలెంటెడ్ డైరెక్టర్ మారుతి తను ప్రామిస్ చేసినట్లే రొమాంటిక్ హారర్ కామెడీ జానర్ లో వింటేజ్ ప్రభాస్ తో ఒక ఫుల్ మీల్స్ లాంటి మూవీని హెూల్ సమ్ ఫ్యామిలీ ఎంటర్ టైనర్ గా రూపొందించినట్లు ట్రైలర్ ప్రూవ్ చేస్తోంది. వచ్చే సంక్రాంతి పండక్కి జనవరి 9న "రాజా సాబ్" వరల్డ్ వైడ్ థియేట్రికల్ రిలీజ్ కు రాబోతోంది. ఈ చిత్రంతో బాక్సాఫీస్ రికార్డుల్లో రెబల్ స్టార్ ప్రభాస్ కొత్త రికార్డులు సృష్టించబోతున్నారు.



# 'పెద్ది' నుంచి బ్రాండ్ న్యూ మాస్ పోస్టర్



మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ సినీప్రస్థానంలో 18 ఏళ్ల విజయవంతమైన ప్రయాణాన్ని పూర్తి చేసుకున్న ప్రత్యేక సందర్భంలో తన కెరీర్‌లో ప్రతిష్టాత్మక పాత్రల్లో ఒకటిగా నిలిచే "పెద్ది"తో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. ఉప్పెన ఫేమ్ బుచ్చి బాబు సానా దర్శకత్వం వహించిన ఈ చిత్రం రగ్గడ్ రూరల్ బ్యాక్ డ్రాప్ లో అద్భుతమైన కథతో వుండబోతోంది. మైత్రి మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ సమర్పణలో వృద్ధి సినిమాస్ బ్యానర్ పై వెంకట సతీష్ కిలారు ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. %×వ్% ఎంటర్‌టైన్‌మెంట్ ఈ చిత్రానికి కో-ప్రెజెంటర్‌గా, కో-ప్రొడ్యూసర్‌గా చేరింది. చిరుత సినిమాతో తన బ్లాక్‌బస్టర్ అరంగేట్రం చేసిన చరణ్ పరిశ్రమలో 18 ఏళ్ళు పూర్తి చేసుకున్న సందర్భంగా పెద్ది సినిమా నుంచి స్పెషల్ పోస్టర్ ని రిలీజ్ చేశారు. ఈ పోస్టర్ చరణ్ ని అద్భుతమైన మాస్, ఇంటెన్స్ లుక్‌లో ప్రజెంట్ చేస్తోంది. రైల్వే ట్రాక్‌పై ఒంటరిగా నిలబడి, భుజంపై బ్యాక్‌ప్యాక్ వేసుకుని, వేళ్ల మధ్య బీడీతో చరణ్ మాస్ వైబ్ అదిరిపోయింది. ఈ పోస్టర్ ఓ లేయర్ మాత్రమే. సినిమాలో చరణ్ డిఫరెంట్ లుక్స్‌లో కనిపించబోతున్నారు. ప్రతి లుక్ వెనుక ఎమోషన్ పీక్ లో ఉండబోతోంది. పాత్ర కోసం ఆయన చేసిన ఫిజికల్ ట్రాన్స్‌ఫర్మేషన్, ఇంటెన్స్ ప్రిపరేషన్, ఇమర్షివ్ ట్రైనింగ్ ఆయన డెడికేషన్‌కి నిదర్శనం. ఆస్కార్ అవార్డు విజేత ఎ.ఆర్. రెహమాన్ ఈ చిత్రానికి సంగీతం అందిస్తున్నారు. ఫస్ట్ సింగిల్ త్వరలో విడుదల అవుతుంది. ప్రస్తుతం, ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది, రామ్ చరణ్, ఇతర ప్రధాన తారాగణం షూటింగ్‌లో పాల్గొంటున్నారు. జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తుండగా, శివ రాజ్ కుమార్, జగపతిబాబు, దివ్యేందు శర్మ కీలక పాత్రల్లో కనిపిస్తారు. ఈ చిత్రంలో టాప్ టెక్నిషియన్స్ పని చేస్తున్నారు. ఆర్ రత్నవేలు సినిమాటోగ్రఫీని నిర్వహిస్తున్నారు. జాతీయ అవార్డు గ్రహీత నవీన్ నూలి ఎడిటర్. పెద్ది మార్చి 27, 2026న రామ్ చరణ్ పుట్టినరోజు సందర్భంగా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కానుంది.

# కాంతార: చాప్టర్ 1ని తప్పకుండా థియేటర్స్‌లో చూసి ఆశీర్వదించాలి



కాంతారతో పాన్ ఇండియా బ్లాక్‌బస్టర్ అందుకున్న రిషబ్ శెట్టి మోస్ట్ ఎవైటెడ్ ప్రీక్వెల్ కాం తార: చాప్టర్1తో రాబోతున్నారు. ఈ చిత్రాన్ని ఆయన స్వయంగా దర్శకత్వం వహించి, నటించారు. ఇటీవల విడుదలైన థియేట్రికల్ ట్రైలర్ అన్ని భాషలలో హ్యూజ్ బజ్ క్రియేట్ అంచనా లను భారీగా పెంచింది. ప్రఖ్యాత పాన్-ఇండియా నిర్మాణ సంస్థ హెూంబలే ఫిల్మ్స్ నిర్మించిన ఈ చిత్రం అక్టోబర్ 2న దసరాకు విడుదల కానుంది. ఈ సందర్భంగా మేకర్స్ ప్రీరిలీజ్ ఈవెంట్ నిర్వ హించారు. యంగ్ టైగర్ ఎన్టీఆర్ ముఖ్య అతిథిగా హాజరైన ఈ వేడుక చాలా గ్రాండ్ గా జరిగింది. యంగ్ టైగర్ ఎన్టీఆర్ మాట్లాడుతూ... ఇక్కడికి విచ్చేసిన పాత్రికేయ మిత్రులకు, శ్రేయోభిలాషులకు, కాంతార చిత్ర బృందానికి, ముఖ్యంగా ఇక్కడికి విచ్చేసిన నా అభిమాన సోదరులందరికీ నమస్కా రాలు. మా అమ్మమ్మ నాకు చిన్నప్పుడు నుంచే కొన్ని కథలు చెప్పడం మొదలు పెట్టింది. అప్పుడు నిజంగా జరుగుతుందా ఈ కథ నిజమేనా కాదా ? ఇలా ఎన్నో డౌట్లు. కానీ అవి బాగా నచ్చేవి. ఆవిడ చెప్పినప్పుడల్లా చాలా ఇంట్రెస్ట్ వచ్చేది. ఆ పింజుల్లి, గుడి ఘాట్ చిన్నప్పుడు నుంచి నాటుకు పోయింది. కానీ ఏనాడు అనుకోలేదు. చిన్నప్పుడు నేను విన్న ఆ కథల గురించి ఒక దర్శకుడు సినిమా తీస్తాడని. అతను మరెవరో కాదు నా బ్రదర్ రిషబ్ శెట్టి. నేను చిన్నప్పుడు విన్న కథ తెరపై చూసినప్పుడు నాకు మాటలు రాలేదు. కథ తెలిసిన నేనే అంత ఆశ్చర్య పోతే ఆ కథ తెలియని వాళ్ళు చూసి ఏమయ్యారో అదే కాంతార రిజల్ట్. చాలా అరుదైన దర్శకుడు రిషబ్. 24 క్రాఫ్ట్ లో అన్ని క్రాఫ్ట్స్ ని ఆయన డామినేట్ చేయగలరు. రిషబ్ గారే లేకపోతే నిజంగా ఈ సినిమాని ఈ లెవెల్ లో తీయగలిగేవారా అనిపిస్తుంది. ఉడిపి కృష్ణుడు గుడికి తీసుకెళ్లాలని మా అమ్మ కోరిక. రిషబ్ లేకపోతే ఆ దర్శనం అలా అయ్యేది కాదు. ఆ భాగ్యం కలిగేది కాదు. పనులన్నీ మానుకొని కుటుంబ సభ్యులు లాగా మాతో వచ్చారు. సొంత కుటుంబ సభ్యులు లాగా చూసుకున్నారు. అక్కడికి వెళ్ళినప్పుడు కాంతార చాప్టర్ వన్ కోసం ఆయన ఎంత కష్టపడుతున్నారో చూసే అవకాశం దొరికింది. ఈ సినిమా తీయడం అంత ఈజీ కాదు. ఒక గుడికి తీసుకెళ్లారు. నిజానికి ఆ గుడికి వెళ్ళడానికి మార్గమే లేదు. అలాంటి మార్గాన్ని క్రియేట్ చేసుకున్నారు. కాంతార రిషబ్ శెట్టి గారి డ్రీమ్. ఈ డ్రీమ్ ని ఫుల్ ఫిల్ చేయడానికి హెూంబలే ఫిల్మ్స్ సపోర్ట్ చేశారు. ఇండియన్ ఫిలిమ్స్ లో ఒక గొప్ప బ్లాక్ బాస్టర్ చిత్రంగా ఈ చిత్రం ప్రస్ఫుటంగా కనబడాలని మనస్ఫూర్తిగా దేవుణ్ని కోరుకుంటున్నాను. ఇక్కడికి వచ్చిన రిషబ్ గారిని కాంతారా టీం ని ఆశీర్వదించినందుకు మీ అందరికీ మనస్ఫూర్తిగా నా ధన్యవాదాలు. ఈ స్టేజ్ మీద మై డియర్ ఫ్రెండ్ ప్రశాంత్ కూడా ఉంటే బాగుండేది. ఈ సినిమా బిగ్ బిగ్ బ్లాక్ బస్టర్ అవుతుంది. అక్టోబర్ 2న తప్పకుండా థియేటర్ కి వెళ్లి చూడండి. దయచేసి థియేటర్స్ లో ఎంజాయ్ చేయండి. మా రిషబ్ గారికి ఆయన పడిన కష్టానికి మీరందరూ ఆశీర్వాదం అందించండి. రిషబ్ శెట్టి మాట్లాడుతూ.. అందరికి నమస్కారం. మీ అందరి ప్రేమకు సపోర్టుకి ధన్యవాదాలు. ఈ వేడుక వచ్చిన అందరికీ థాంక్యూ సో మచ్. ఎన్టీఆర్ గారు నాకు ఫ్రెండు, బ్రదర్. ఆయనతో మాట్లాడుతున్నప్పుడు నాకు ఒక బ్రదర్ తో ఉన్న ఫీలింగ్ కలుగుతుంది. ఈ వేడుక హైదరాబాదులో జరుపుకోవడం, ఈ వేడుకకు ఎన్టీఆర్ గారు రావడం చాలా ఆనందంగా ఉంది. తెలుగు ఆడియన్స్ కి హృదయపూర్వక నమస్కారాలు. ఈ వేడుకకి వచ్చిన ఎన్టీఆర్ గారికి థాంక్యూ సో మచ్. ఈ సినిమాకి మీరందరూ సపోర్ట్ చేసి మంచి విజయాన్ని అందించాలని కోరుకుంటున్నాను. తప్పకుండా అక్టోబర్ 2న ఈ సినిమాని అందరూ థియేటర్స్ లో చూసి ఆశీర్వదించాలని కోరుకుంటున్నాను.

# అక్టోబర్ 1న 'జటాధర' సాంగ్



నవ దళపతి సుధీర్ బాబు, బాలీవుడ్ పవర్‌హౌస్ సోనాక్షి సిన్హా ప్రధాన పాత్రలలో నటిస్తున్న మోస్ట్ ఎవైటెడ్ సూపర్ నేచురల్ మైథలాజికల్ థ్రిల్లర్ జటాధర. అద్భుతమైన సినిమాటిక్ అందించే ఈ పాన్-ఇండియా ద్విభాషా చిత్రానికి వెంకట్ కళ్యాణ్, అభిషేక్ జైస్వాల్ దర్శకత్వం వహించారు. హై-ఆక్టేన్ విజువల్స్, పౌరాణిక ఇతివృత్తాలతో ఈ చిత్రం గ్రేట్ సినిమాటిక్ ఎక్స్ పీరియన్స్ అందించబోతుంది. ఇటివల రిలీజ్ అయిన టీజర్ నేషనల్ వైడ్‌గా వైరల్ అయ్యింది. ఫస్ట్ ట్రాక్ 'సోల్ ఆఫ్ జటాధార' కి అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. విజయదశమి కానుకగా ఈ సినిమా నుంచి అక్టోబర్ 1న ధన పిశాచి సాంగ్ రిలీజ్ చేస్తున్నారు. ఈ సందర్భంగా రిలీజ్ చేసిన సాంగ్ అనౌన్స్మెంట్ పోస్టర్ అదిరిపోయింది. జటాధరలో సుధీర్ బాబు, సోనాక్షి సిన్హా, దివ్య ఖోస్లా, శిల్పా శిరోధ్కర్, ఇంద్రకృష్ణ, రవి ప్రకాష్, నవీన్ నేని, రోహిత్ పాఠక్, ఝాన్సీ, రాజీవ్ కనకాల, సుభలేఖ సుధాకర్‌తో పాటు ప్రముఖ నటులు కనిపించను న్నారు. మంచికి చెడుకి, వెలుగుకి చీకటికి, మానవ సంకల్పానికి విధికి మధ్య జరిగే అద్భుతమైన పోరా టాన్ని ఈ చిత్రం చూపించబోతోంది. జీ స్టూడియోస్, ప్రేరణ అరోరా సమర్పిస్తున్న ఈ చిత్రాన్ని ఉమేష్ కుమార్ బన్సల్, శివిన్ నారంగ్, అరు?ణ అగర్వాల్, ప్రేరణ అరోరా, శిల్పా సింగ్‌హాల్, నిఖిల్ నందా నిర్మించారు. అక్షయ్ కేజ్రీవాల్, కుస్సుమ్ అరోరా సహ నిర్మాతలుగా వ్యవహరించారు. దివ్యా విజయ్ క్రియేటివ్ ప్రొడ్యూసర్‌గా, భావిని గోస్వామి సూపర్వైజింగ్ ప్రొడ్యూసర్‌గా ఉన్నారు. సినిమాకి పవర్ ఫుల్ సౌండ్ స్కేప్‌ను జీ మ్యూజిక్ కో అందిస్తోంది. జటాధర నవంబర్ 7న హిందీ, తెలుగు భాషల్లో విడుదల కానుంది.

# ఆకట్టుకుంటోన్న 'శశివదనే' ట్రైలర్



రక్షిత్ అట్లూరి, కోమలి ప్రసాద్ జంటగా నటించిన చిత్రం 'శశివదనే'. గౌరీ నాయుడు సమర్పణలో ఏజీ ఫిల్మ్స్ కంపెనీ, ఎస్.వి.ఎస్ స్టూడియోస్ బ్యానర్స్‌పై అహితేజ బెల్లంకొండ, అభిలాష్ రెడ్డి గోడల సినిమాను నిర్మించారు. సాయి మోహన్ ఉబ్బన దర్శకత్వం వహించారు. అక్టోబర్ 10న రిలీజ్ కానున్న ఈ మూవీ ట్రైలర్‌ను మేకర్స్ సోమవారం విడుదల చేశారు. ట్రైలర్‌ను గమనిస్తే.. 'గల గల పారే గోదావరి గట్టుతో కళ కళలాడే అందమైన పల్లెటూరులో ఓ అమ్మాయిని చూడగానే తొలి చూపులోనే అబ్బాయికి ప్రేమ పడుతుంది. ప్రేమ ఆ చూపుతో మొదలైంది.. కాలం బొమ్మలా ఆగిపోయింది. ఆమెతో పాటే నా మనసు కూడా మాయమైంది' అనే డైలాగ్ హీరోయిన్‌పై హీరోకి లవ్ డెప్త్ ఏంటో చెబుతోంది. 'లంకలోని సీత కోసం రాముడు సముద్రాలు దాటినట్లు.. నీ సైకిల్ పాప కోసం నువ్వు ఈ గోదారి దాటుతున్నావన్నమాట' ఈ డైలాగ్ చూస్తే తన మనసుకి నచ్చిన ప్రేయసి కోసం హీరో గోదారి దాటి వెళ్లి అన్వేషిస్తాడని. దానికి తగినట్లుగానే సన్నివేశాలను చూపించారు. చివరకు హీరోయిన్ కనపడగానే హీరో పడే భావోద్వేగ సన్నివేశాలు ఆకట్టుకుంటున్నాయి. 'ఆడపిల్లలు మన జీవితంలోకి కోరికలతోను, ఆశలతోను రారురా..జీవితంలో తోడుగా ఉంటామని భరోసాతో వస్తారు... మనతో చేయ్యట్టుకుని ఏడడుగులు నడుస్తారు' 'నాకు ఊహ తెలియని వయసు నుంచి నా అనుకున్న బంధం నాన్న.. ఉహ తెలిసిన తర్వాత నా అనుకున్న బంధం మీరు' అంటూ హీరోయిన్‌కి హీరో తన ప్రేమను చెబితే, 'ఇంత ప్రేమ నా నుంచి ఎప్పటికీ దూరం కాదుగా రాఘవ' అంటూ హీరోయిన్ ప్రేమగా హీరోని రిక్వెస్ట్ చేసే సన్నివేశం ఇద్దరి మధ్య ఉన్న ప్రేమ గాఢతను తెలియజేస్తోంది. 'ప్రేమించాలని డిసైడ్ అయితే ఎన్నొచ్చిన యుద్ధం చేయాల్సిందే' అని హీరోకి తండ్రి చెప్పటం చూస్తే ప్రేమలో హీరోకి ఎదురైన సమస్య గురించి తెలుస్తుంది. అక్కడి నుంచి మనకు విలన్ పాత్ర ఎలా ఉండబోతుంది.. తన వల్ల హీరో పడ్డ ఇబ్బందులను ట్రైలర్‌లో చూపించే ప్రయత్నం చేశారు. 'జాగ్రత్తగా వెళ్లి.. జాగ్రత్తగా తిరిగి రా' అంటూ హీరోకి హీరోయిన్ జాగ్రత్త చెప్పటం, 'ప్రేమతో వెళ్తున్నా.. వచ్చాక ప్రపంచాన్నే గెలుద్దాం' అని హీరో చెప్పటం.. దానికి హీరో నుంచి హీరోయిన్ ప్రామిస్ తీసుకోవటంతో ట్రైలర్ ముగిసింది.

గోదావరి నేపథ్యంలో సాగే ఈ ప్రేమకథలోని సన్నివేశాలు ట్రైలర్‌లోనే హృదయాలను హత్తుకుంటుంటే సినిమాలో ఎమోషన్స్ ఎలా ఉండబోతున్నాయనే క్యూరియాసిటీ అయితే కలుగుతోంది.

# "హైలెస్సో" లాంచ్ ముహూర్తం షాట్‌కు వినాయక్ క్లాప్

సుడిగాలి సుధీర్ గా అందరికీ సుపరిచితుడైన సుధీర్ ఆనంద్ బుల్లితెర, వెండి తెర రెండింటిలోనూ తనదైన ముద్ర వేస్తున్నారు. అతని కొత్త చిత్రం ఈరోజు అఫీషియల్ గా అనౌన్స్ చేశారు. ప్రసన్న కుమార్ కోట దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంను వజ్ర వారాహి సినిమాస్ బ్యానర్‌పై శివ చెర్రీ, రవికిరణ్ నిర్మిస్తున్నారు. ఇది వారి బ్యానర్‌కు ప్రొడక్షన్ నంబర్ 1, సుధీర్ ఆనంద్‌కు హీరోగా ఐదవ చిత్రం. గ్రామీణ నేపథ్యంతో రూపొందుతున్న ఈ చిత్రంలో కోర్ట్ సినిమాలో తన ఇంటెన్స్ నటనతో ఆకట్టుకున్న శివాజీ విల న్‌గా కనిపించబోతున్నారు. ఈ చిత్రానికి హైలెస్సో అనే ఆకట్టుకునే టైటిల్ పెట్టారు. ఇది పల్లె వాతా వరణంలో తరచూ వినిపించే మాట నుంచి తీసుకోవడం విశేషం. టైటిల్ లోగోను ఓడ ఆకారంలో డిజైన్ చేసి '%హ%' అక్షరాన్ని మహిళా కాలు ఆకారంలో చూపించారు. చేతిలో ఆయుధం పట్టిన ఓ మిస్టీరియస్ ఫిగర్ ఆకట్టుకుంది. టైటిల్ పోస్టర్‌కు మైథలాజికల్, రూరల్ టచ్ ఇచ్చారు. బంగారు పాదసరాలు, మేత్తెలతో అలంకరించిన కాలు, పెద్ద పచ్చ ఆకు మీద అడుగు వేస్తూ కనిపిస్తుంది. ఆ ఆకుపై వేపుడు కోడి, మేక తలలు, అన్నం, పూలు, సింధూరంతో కూడిన బ్యాక్ డ్రాప్ ఉంటుంది. దాని పక్కన రక్తం తడిసిన ఖడ్గం ఉండటం, దేవతా శక్తి, త్యాగం, ఘర్షణలకు సంకేతంగా నిలుస్తుంది. ఈ పోస్టర్‌నే చూసి కథ ఎంత ఇంటె న్స్‌గా ఉండబోతోందో అర్థమవుతుంది. ఈ చిత్రం లాంచ్ వేడుక ఘనంగా జరిగింది. హీరో నిఖిల్ టైటిల్‌ను లాంచ్ చేశారు. బన్నీవాసు స్క్రిప్ట్‌ను అందజేశారు. దర్శకులు వశిష్ట, చందూ మొండేటి, మెహర్ రమేశ్ కెమెరాను ఆన్ చేయగా, ముహూర్తపు షాట్‌కు వి.వి. వినాయక్ క్లాప్ కొట్టారు. దర్శకుడు ప్రసన్న కుమార్ స్వయంగా యాక్షన్ చెప్పారు. ఈ సినిమాలో నటాషా సింగ్, నక్ష శరణ్ హీరోయిన్లుగా నటించగా, ప్రముఖ కన్నడ నటి అక్షర గౌడ కీలక పాత్రలో కనిపించనున్నారు. మొట్ట రాజేంద్రన్, గెటప్ శ్రీను, బెవర దుహిత శరణ్య ముఖ్యమైన పాత్రలు పోషిస్తున్నారు. యంగ్ అండ్ టాలెంటెడ్ టెక్నికల్ టీమ్ పనిచేస్తోంది. అనుదీప్ దేవ్ సంగీతం అందించగా, సుజాత సిద్ధార్థ్ సినిమాటోగ్రఫీ నిర్వహిస్తున్నారు. ఎడిటర్‌గా చోటా కె ప్రసాద్, ప్రొడక్షన్ డిజైనర్ బ్రహ్మ కడలి, చింతా శ్రీనివాస్ రైటర్. హైలెస్సో తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం భాషల్లో థియేటర్లలో విడుదల కానుంది.




# 'థామా' తప్పకుండా ఆడియన్స్ ను అలరిస్తుంది

ఆయుష్మాన్ ఖురానా, రష్మిక హీరో హీరోయిన్స్‌గా తెరకెక్కిన సినిమా 'థామా'. హారర్ కామెడీగా రూపొందిన ఈ సినిమాకి ఆదిత్యా సర్పోత్దార్ దర్శకత్వం వహించారు. పరేష్ రావల్, నవాజుద్దీన్ సిద్ధిఖీ కీలక పాత్రలు పోషించారు. మాడాక్ ఫిల్మ్స్ సమర్పణలో దినేష్ విజన్, అమర్ కౌశిక్ నిర్మించారు. ఈ మూవీ అక్టోబరు 21న విడుదల కానుం ది. ఈ సందర్భంగా మేకర్స్ హైదరాబాద్ లో ప్రెస్ మీట్ నిర్వహించారు.



హీరో ఆయుష్మాన్ ఖురానా మాట్లాడుతూ... మాడాక్ ఫిల్మ్స్ యూనివర్స్ లో భాగమవడం చాలా ఆనందంగా ఉంది. మాడాక్ ఫిల్మ్స్ హారర్ కామెడీ యూనివర్సిటీలో వస్తున్న నెక్స్ట్ చాప్టర్ థామా. బేతాళ్‌కి హెడ్ థామా. రష్మికగారితో ఫస్ట్ టైం కలిసి నటించడం చాలా ఆనందంగా ఉంది. రష్మిక బ్రిలియంట్ పెర్ఫార్మర్. ఫస్ట్ టైం హైదరాబాద్ ఫిలిం ప్రమోషన్ కోసం వచ్చాను. అద్భుత మైన రెస్పాన్స్ వచ్చింది. ఇక్కడకి రావడం చాలా ఆనందంగా అనిపించింది. ఈ సినిమాని తమిళనాడు, ఊటీలో కూడా షూట్ చేసాము. ఇది ఫుల్ పాన్ ఇండియా ఫిలిం. నేను ప్రతి సినిమాకి ఒక కొత్త కాన్సెప్ట్ ఉండేలాచూస్తుంటాను. ఈ సినిమా కాన్సెప్ట్ కూడా ఆడియన్స్‌ని అలరిస్తుంది. ఫస్ట్ టైం ఇంత యాక్షన్ చేశాను.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044